ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ f : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

6-3-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 35 పేజీలు: 10+4 వెల: 6.50



జర్నలిస్టులంతా ఎప్పటికీ ప్రతిపక్షమే: సిఎం రేవంత్ 6లో

ప్రొ.సాయిబాబా నిర్దోషి: ముంబయి హైకోర్టు తీర్పు 7లో







# తెలంగాణను రెండింతలు అభివృద్ధి చేస్తా



మంగళవారం పటాన్‌చెరులో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, గవర్నర్ తమిళిసై, మంత్రి కోమటిరెడ్డి

## సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో రూ. 6,800 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ప్రధాని మోడీ

### ఆరు కొత్త స్టేషన్ భవనాలు, సనత్‌నగర్-మౌలాలి విద్యుదీకృత రైలు మార్గం ప్రారంభం

**పటాన్‌చెరు, మార్చి5 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిని రెండింతలు చేసి చూపిస్తామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. మంగళవారం తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో 6,800కోట్ల రూపాయలకు పైగా విలువ కలిగిన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన జరపడంతో పాటు దేశ ప్రజలకు అంకిత చేసిన మూడు >>2

# యువతను ఎదగనివ్వని కుటుంబ పార్టీలు

### వారికి కుటుంబం ఫస్ట్, నాకు దేశం ఫస్ట్: ప్రధాని



**పటాన్‌చెరు,మార్చి 5,ప్రభాతవార్త:** దేశానికి రాష్ట్రాలకు కుటుంబ పార్టీలు, వారసత్వ రాజకీయాలు నష్టం చేస్తున్నాయని, కుటుంబ పార్టీల వేలకోట్ల అవినీతి బయట >>2

# ప్రతిపక్ష నేత లేనట్లే



## ఉంటే అసెంబ్లీకి వచ్చేవారు కదా!

### ప్రధానిని పెద్దన్న అనడంలో తప్పేముంది!

### 7న కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా

### మా సర్కార్ పనితీరు చూసి ప్రజలు ఓటెయ్యాలి

### సచివాలయంలో మీడియాతో సిఎం రేవంత్ చిట్‌చాట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5:** తెలంగాణలో ప్రతిపక్ష నేతనే లేదు, ఉంటే అసెంబ్లీకి వచ్చేవారు కదా, అసెంబ్లీకి రాని నేత ప్రతిపక్ష నేత ఎలా అవుతారు? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రధాని అంటే దేశానికి పెద్దన్న అనేది వాస్తవమే కదా అని ఆయన పేర్కొన్నారు. మోడీని పెద్దన్నగా పేర్కొనడం తప్పేముందీ అని ప్రశ్నించారు. మంగళవారం సాయంత్రం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేశారు. తనది అంతా బహిరంగమేనని పేర్కొన్నారు. కొడుకును సిఎం చేస్తున్నా, ఆశీర్వాదం కావాలంటూ కెసిఆర్‌లా తాను ప్రధానికి చెవిలో చెప్పలేదని ఎద్దేవా చేశారు. మన రాష్ట్రానికి కావాల్సింది ఏదో నేను మైక్‌లోనే చెప్పా అని పేర్కొన్నారు. రాష్ట్రాల సిఎంలు ప్రధాన మంత్రిని బిగ్ బ్రదర్‌లానే చూడాలని, ఫెడరల్ వ్యవస్థ మేరకు కేంద్ర-రాష్ట్ర సంబంధాలు బాగా ఉండాలని, కేంద్ర సహకారం రాష్ట్రాలకు తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి సోదరుడు మహబూబ్‌నగర్ నుంచి బరిలోకి దిగుతున్నట్లుగా ప్రచారం సాగింది. దీనిపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, తమ కుటుంబం నుంచి ఎవరూ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిఆర్‌ఎస్‌లా తమది కుటుంబ పార్టీ కాదని పేర్కొన్నారు. తన తమ్ముడి పోటీ చేయడం లేదని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పదేళ్లలో కెసిఆర్ వందేళ్ల విధ్వంసం చేశారన్నారు. కెసిఆర్ చేసిన విధ్వంసాన్ని వంద రోజుల్లో సరిదిద్దే పనిలో ఉన్నామని పేర్కొన్నారు. వంద రోజుల మా పనితనంపై వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తీర్పును ఇవ్వాలని చెప్పుకొచ్చారు. మా పాలన మీద మాకువిశ్వాసం ఉందని పారదర్శక పాలన అందిస్తున్నామని తెలిపారు. కెసిఆర్‌కు ప్రజలు పొలిటికల్ పనిష్మెంట్ ప్రజలు ఇచ్చారని, లీగల్‌గా చర్యల కోసం ప్రాసెస్ ఉంటుందన్నారు. విచారణ లేకుండా ఎవరికి ఉరిశిక్ష వేయలేం కదా, కసబ్‌కు కూడావిచారణ తర్వాతే ఉరిశిక్ష వేశారన్నారు.మేడిగడ్డ రిపేర్లపై కెసిఆర్,హరీశ్‌రావుల వాదనకు కంటెంట్ లేదని సిఎం వ్యాఖ్యానించారు. తాము చేసిన దొంగతనం కప్పిపుచ్చుకునేందుకే రిపేర్లు చేయాలని తమ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ తెలిపారు. దొంగతనం చేసిన వాళ్లే సపరేట్‌గా మేడిగడ్డకు వెళ్లారు... మాతో కలిసి మేడిగడ్డకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రోజుకు రెండున్నర కోట్ల ఆదాయం పెరిగినట్లు తెలిపారు. గతప్రభుత్వంలో కోటీన్నరఆదాయం మాత్రమే ఉండేదని, >>2

# వరంగల్‌లో బిఆర్‌ఎస్‌కు బీటలు

### కాంగ్రెస్ గూటికి చేరిన సిట్టింగ్ కార్పొరేటర్లు

**ప్రభాతవార్త, వరంగల్:** వరంగల్‌లో బీఆర్‌ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. మంగళవారం బీఆర్‌ఎస్ గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ మాజీ అధ్యక్షులు మంత్రి కొండా సురేఖ దంపతుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఫొటోలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీంతో 3రోజులుగా పార్టీ మారుతున్నారని ఊహాగహణాలకు తెరపడింది. మరికొద్ది రోజుల్లో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారిపోతున్నాయి. ఈ క్రమంలో వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ అధ్యక్షులు కొండా మురళి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరువరంగల్ మునిసిపల్‌లో బీఆర్‌ఎస్‌ను ఖాళీచేయించి పీఠం'హస్త'గతం చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు.

# ఎండలు మండుతున్నాయ్..

### 40 డిగ్రీలకు పెరిగిన ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** తెలంగాణలో మార్చి నెల ప్రారంభంలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపడం మొదలు పెట్టాడు. వేసవి కాలం ప్రారంభం అయ్యిందో లేదో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో 4 నుండి 5 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగాయి. ఇప్పటికే రాష్ట్రంలోని అత్యధిక జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకున్నాయి. ఇదే సమయంలో రాత్రి సమయాల్లో సైతం ఉష్ణోగ్రతల్లో పెరుగుదల చోటు చేసుకుంది. మరోపక్క ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి తదితర జిల్లాల్లో వడగాలులు కూడా ప్రారంభమయ్యాయి. సాధారణంగా ఏప్రిల్ రెండో వారం, మే నెలలో ఇంతలా ఎండల తీవ్రత ఉంటుంది. కానీ ఈ ఏడాది ముందుగానే ఎండలు మండిపోతున్నాయి. ఇక ఇండస్ట్రియల్ ఏరియాల్లో ఎండ మరీ ఎక్కువ ప్రభావం చూపుతోంది.



# గొర్రెలు, చేపల పంపిణీపై సమగ్ర విచారణ

### విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు బాధ్యతలు

### ప్రాథమిక నివేదిక ఆధారంగా ఎసిబికి ఇవ్వాలని ఆదేశాలు

### ఏప్రిల్ నుంచి పాడి రైతులకు ప్రోత్సాహకం చెల్లింపు

### వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ నియామకాలకు వెయిటేజీ: సిఎం రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5:** గొర్రెలు,చేపల పంపిణీ పథకాల్లో జరిగిన లావాదేవీలపై సమగ్రంగా విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకాలు ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు లబ్దిదారులు ఎంపిక మొదలు గొర్రెలు కొనుగోలు, పంపిణీ జరిగిన తీరుపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని చెప్పారు. విజిలెన్స్ ఇచ్చే ప్రాథమిక నివేదికలో ఎమైనా అవినీతి,అవకతవకలను గుర్తిస్తేవెంటనే ఈ వివరాలను ఏసీబికి అప్పగించాలని సిఎం అధికారులకు సూచించారు. మంగళవారం సచివాలయంలో పశుసంవర్ధక శాఖ,పాడి అభివృద్ధి, మత్స్యశాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అవకతవకలు,ఇటీవల ఈ పథకంలో జరిగిన భారీ అవినీతిని కాగ్ తమ నివేదికలో వేలెత్తి చూపిన విషయాన్ని ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఇటీవల గొర్రెల పంపిణీకి సంబంధించిన నిధులను బినామీ పేర్లతో కొందరు ఉద్యోగులు సొంత ఖాతాలకు మళ్లించుకున్న కేసులో ఏసీబీ దర్యాప్తు గుర్తు చేస్తూ... అందులో శాఖాపరంగా వివరాలేమీ సేకరించలేదా...అన ఆరా తీశారు. 2017లో ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకంలో మొదటి విడతకు రూ.3955 కోట్ల రుణం ఇచ్చిన నేసనల్ కో ఆపరేటీవ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ రెండో విడతకు ఎందుకు రుణం ఇవ్వటం నిలిపి వేసిందని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. అప్పటికే ఈ పథకంపై కాగ్ వివిధ అభ్యంతరాలు లేవనెత్తడం. అవకతవకలను గుర్తించిందని, తదితర కారణాలతో నేషనల్ కోఆపరేటీవ్ డెవెల్‌ప్మెంట్ కార్పొరేషన్ రుణం ఇవ్వలేదని అధికారులు సమాధానం ఇచ్చారు.

ఇప్పటికే తమ వాటా కింద 25శాతం డీడీలు చెల్లించిన అందజేసిన లబ్దిదారులకు ఎందుకు గొర్రెలను పంపిణీ చేయలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. రెండో విడతలో 85488 మంది ఇప్పటికే తమ వాటా కింద 25% డబ్బు చెల్లించారని, దాదాపు రూ.430 కోట్లు జిల్లా కలెక్టర్ల ఖాతాల్లోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. మరో 2,20,792 మంది లబ్దిదారులు ఇంకా డబ్బులు కట్టలేదని చెప్పారు. >>2



మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో కెసిఆర్, ప్రవీణ్ కుమార్, హరీష్ తదితరులు

# చేతులు కలిపిన బిఎస్పీ, బిఆర్‌ఎస్

### లోక్‌సభకు కలిసి పోటీ చేస్తాం: కెసిఆర్, ప్రవీణ్‌కుమార్ ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5:** బిఆర్‌ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎవరూ ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న క్రమంలో బిఆర్‌ఎస్ సిట్టింగ్ ఎంపీలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుండటంతో.. ఈ ఎన్నికల్లో ఎలాగైనా ఎంపీ స్థానాలు గెలిచి సత్తా చాటాలని కెసిఆర్ పక్కా ప్లాన్‌తో రంగంలోకి దిగుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే బిఎస్పీతో కెసిఆర్ పొత్తు పెట్టుకున్నారు. ఈ పొత్తుపై చర్చించేందుకు మంగళవారంనాడు బంజారాహిల్స్‌లోని నందినగర్‌లోని తననివాసంలో బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కెసిఆర్ సమావేశమయ్యారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించినట్లు బిఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు, బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఎన్నికల్లో పొత్తుల అంశంపై కెసిఆర్ నివాసంలో ఆయనతో ప్రవీణ్‌కుమార్ చర్చించిన అనంతరం ఇద్దరు నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. బిఎస్పీతో గౌరవప్రదమైన పొత్తుఉంటుందని.. విధి విధానాలు త్వరలో వెల్లడిస్తామని >>2

## మోడీజీ! మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళనకు సహకరించండి

### ప్రధానికి 11 అంశాల వినతి పత్రం అందజేసిన సిఎం రేవంత్

3లో



మంగళవారం ఖమ్మంలో అధికారులతో సమీక్ష చేస్తున్న మంత్రి తుమ్మల

# నీటి ఎద్దడి రానివ్వకండి

### జలాశయాల్లో నీటిని నిల్వచేయాలి

### 4 నెలలకు సరిపడిన తాగునీరు అందుబాటులో ఉండాలి

### అధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి తుమ్మల

**ఖమ్మం మార్చి 5, ప్రభాతవార్త:** ఖమ్మం ఉమ్మడి జిల్లాలో నీటిఎద్దడి అనే మాట రాకూడదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,జౌళి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జలాశయాల్లో నాలుగు నెలలకు సరిపడిన నీటిని నిల్వ చేయాలని, ఈ వేసవి కాలంలో ప్రజలకు ఎటువంటి తాగునీటి సమస్య లేకుండా పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పిగౌతమ్‌తో కలిసి జిల్లాలో నీటి ఎద్దడి నివారణకు చేపట్టవలసిన ముందస్తు చర్యలపై రెవిన్యూ,ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్,మిషన్ భగీరథ, పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం >>2

# ఎస్ఐబిలో రాజకీయ నేతల ఫోన్ ట్యాపింగ్ కలకలం



### సిరిసిల్ల డిసిఆర్‌బి డిఎస్‌పి ప్రణీత్ కుమార్ అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో పోలీసు శాఖలో ప్రకంపనలు

### ప్రాథమిక విచారణ అనంతరం అతడిపై చర్యలు: సిఎం రేవంత్ వెల్లడి

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** నక్సలైట్ల కార్యకలాపాలపై నిఘా వుంచేందుకు ఏర్పాటైన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి)లో పనిచేసిన డిఎస్‌పి స్థాయి అ ధికారి ప్రతిపక్ష రాజకీయ నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేసిన అభియోగాలపై సస్పెండ్ కావడం ఎస్ఐబిలో కలకలం రేపగా ఈ వ్యవహారం రాష్ట్ర పోలీసు శాఖలో ప్రకంప నలు రేపుతోంది. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో తమ ఫోన్‌లను ట్యాపింగ్ చేస్తున్నారని అప్పట్లో కాంగ్రెస్ సహా పలు పార్టీల నాయకులు ఆరోపించిన నేపథ్యంలో అప్ప ట్లో ఎస్ఐబిలో పనిచేసిన డిఎస్‌పి స్థాయి అధికారిని నేతల ఫోన్ ట్యాపింగ్ కేసులో సస్పెండ్ చేయడం సంచలనం రేపింది. మరోవైపు ప్రణీత్ కుమార్ అక్రమాల వెనుక మరికొందరి పాత్ర వున్నట్లు ఉన్నతాధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై విచారణ చేయసాగారు. దీంతో పాటు అప్పట్లో ఎస్ఐబిలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై పూ ర్తిస్థాయిలో విచారణ చేసేందుకు సర్కారు నిర్ణయించినట్లు సమాచారం. కాగా ఇదే విషయమై సిఎం రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ ప్రాథమిక విచారణ అనంతరమే డిఎస్‌పి ప్రణీత్ కుమార్‌పై సస్పెన్షన్ వేటు వేయడం జరిగిందని తెలిపారు. పోలీసు శాఖలో నిఘా విభాగం పరిధిలో వుండే ఎస్ఐబి కేవలం నక్సలైట్ల కార్యకలాపాల పర్యవేక్షణ, సమాచార సేకరణ, తదుపరి కార్యాచరణ వరకే పరిమితం. మొ దట్లో నిఘా విభాగం మాత్రమే వుండగా 1990 దశకంలో నక్సలిజం సమస్య ఎక్కువగా వున్న సమయంలో ఎస్ఐబిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి నక్సలైట్ల అణచివేతలో అనుభవం వున్న అధికారులను ఇందులో నియమించడం >>2

## తెలంగాణను రెండింతలు
# అభివృద్ధి చేస్తా

>> జాతీయ రాజమార్గ ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించడంతో పాటు శంకుస్థాపన చేశారు. ఆరు కొత్త స్టేషన్ భవనాలతో పాటు డబ్లింగ్, విద్యుద్దీకరణ పూర్తి అయిన సనత్‌నగర్-మౌలాలీ రైలు మార్గాన్ని ప్రారంభించారు. మౌలాలీ, సనత్‌నగర్ మీదుగా ఘట్‌కేసర్ నుండి లింగంపల్లికి రాకపోకలు జరిపే ఎంఎంటీఎస్ రైలు సర్వీసు ప్రారంభం, ఇండియన్ ఆయిల్‌కు చెందిన పారాదీప్-హైదరాబాద్ ప్రొడక్ట్ పైప్ లైన్‌ను ప్రారంభించారు. హైదరాబాద్‌లో సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (సీఆర్‌ఓ) కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ రాష్ట్రాల అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి అనే మంత్రాన్ని నేను నమ్ముతున్నానని అన్నారు. వికసిత్ తెలంగాణ ద్వారా వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో ఈ రోజున చేపట్టిన ప్రాజెక్టులు సహాయకారిగా ఉంటాయని తెలిపారు. హైదరాబా-ద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో ప్రారంభమైన సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ సెంటర్ ఆ తరహా ఆధునిక ప్రమాణాలతో కూడినటువంటి మొట్టమొదటి సెంటర్‌గా ఉందని చెప్పారు. ఈ ప్రాజెక్టులు రహదారులు, రైల్వే, పెట్రోలియం, విమానయానం, సహజ వాయువుల వంటి ముఖ్య రంగాల్లో విస్తరించి ఉన్నాయని, జహీరాబాద్ సభకు విచ్చేసినటువంటి సందర్భంలో ఈ రోజు వరుసగా రెండో రోజు అని తెలియజేశారు. సోమవారం ఆదిలాబాద్‌లో శక్తి, శిలాప్షస్తి, మౌలిక సదుపాయాల రంగాలకు చెందిన 56,000 కోట్ల రూపాయల విలువ కలిగిన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు వాటిని దేశ ప్రజలకు అంకితం ఇచ్చిన సంగతిని ఆయన గుర్తు చేశారు. ఈ రోజున దాదాపుగా 7,000 కోట్ల రూపాయల పైచిలుకు విలువ కలిగిన అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించడం జరుగుతుందని, హైవేలు, రైల్వేలు, పెట్రోలియం రంగాల్లో ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరుపడమైనది ఆయన ప్రస్తావించారు. రాష్ట్రాల అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధన అనే మంత్రి పట్ల నాకు నమ్మకం ఉందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ప్రభుత్వం పని చేస్తున్న విధానాన్ని ఆయన ప్రముఖంగా ప్రకటించారు. అదే స్ఫూర్తితో తెలంగాణకు సేవ చేయాలని కేంద్ర ప్రభుత్వం పాటుపడుతుందని ఆయన స్పష్టం చేస్తూ ఈ రోజుల చేపట్టినటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు గాను పౌరులకు అభినందనలు తెలిపారు. సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ తాలూకూ కేంద్రాన్ని హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో ప్రారంభించడం జరిగిందని ప్రధాని చెపుతూ ఈ కేంద్రం తెలంగాణకు విమానయాన రంగంలో ఒక పెద్ద బహుమతి అని వర్ణించారు. ఈ కేంద్రం తరహా కేంద్రాల్లో మొట్టమొదటిగా ఉందని, మరి ఇది ఈ రంగంలో తెలంగాణకు కొత్త గుర్తింపు ప్రసాదిస్తుందని, ఇది దేశంలో విమానయాన రంగానికి సంబంధించిన స్టార్టప్స్‌కు పరిశోధన అభివృద్ధి సౌకర్యాలతో కూడినటువంటి ఒక వేదికను ప్రసాదిస్తుందన్నారు. వికసిత్ భారత్ సంకల్పాన్ని సాధించడంలో ఆధునిక మౌలిక సదుపాయల కల్పనకు ఉన్న ప్రాముఖ్యాన్ని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఈ రంగానికి 11 లక్షల కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కేటాయింపు తాలుకు గరిష్ట ప్రయోజనాలను తెలంగాణకు అందించే ప్రయాసలో భాగంగా ఎన్‌హెచ్-161లో కంది నుండి రాంసాన్‌పల్లి సెక్షన్ ఎన్‌హెచ్-167లోని మిరియాలగూడ నుండి కోదాడ సెక్షన్‌లు ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్ మధ్య రవాణా సదుపాయాలను మెరుగుపరుస్తాయని తెలియజేశారు. దక్షిణ భారతదేశానికి ప్రవేశ ద్వారంగా తెలంగాణ రాష్ట్ర పేరు తెచ్చుకుందన్నారు. రైలు మార్గాల విద్యుద్దీకరణ, డబ్లింగ్ పనులు శరవేగంగా చోటు చేసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తిమిళిసై సౌందర రాజన్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపి డాక్టర్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం పటాన్‌చెరులో ప్రధాని మోడీకి కృష్ణుని ప్రతిమను అందజేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

## గొర్రెలు, చేపల పంపిణిపై సమగ్ర విచారణ

>> ఈ పథకం అమలు జరిగిన తీరుపై రకరకాల అనుమానాలున్నాయని, దీంతో పాటు చేపల పెంపకానికి సంబంధించి ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణకు ఆదేశాలు జారీ చేశారు. పాడి రైతులకు ప్రభుత్వం ఇచ్చే ఒక్కో లీటర్‌పై ఇచ్చే రూ.4 ప్రోత్సాహకం మూడేండ్లుగా ఇవ్వటం లేదని అధికారులు సిఎం దృష్టికి తీసుకువచ్చారు. దాదాపు రూ.203 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని చెప్పారు. స్పందించిన ముఖ్యమంత్రి ఏప్రిల్ నుంచి పాడి రైతులకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాన్ని క్రమం తప్పకుండా విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా గ్రీన్ చానల్ ద్వారా చెల్లింపులు జరిగేలా చూడాలని చెప్పారు. ప్రతి మండలంలో వెటర్నరీ హాస్పిటల్ తప్పకుండా ఉండాలని, 91 కొత్త మండలాల్లోనూ అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మొబైల్ వెటర్నరీ క్లీనిక్ సేవలను కొనసాగించాలని. అందుకు అవసరమైన టెండర్లను వెంటనే పిలవాలని చెప్పారు. వివిధ పథకాల్లో కేంద్రం నుంచి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.
టిఎస్‌పిఎస్‌సీ చేపట్టిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల నియామకాల్లో ఈ విభాగంలో ఏళ్లకేళ్లుగా పనిచేస్తున్న వారికి వెయిటేజీ ఇవ్వాలనే ప్రతిపాదనను పరిశీలించాలని, వైద్యారోగ్య శాఖలో అమలైన వెయిటేజ్ విధానాన్ని ఈ విభాగంలోనూ వర్తించేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సిఎం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి స్పెషల్ సిఎస్ అధర్ సిన్హా, డెయిరీ డైరెక్టర్ లక్ష్మి, ఫిషరీస్ డైరెక్టర్ గోపి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
**DrawDate on:05/03/24**

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:229 | DAY - KUIL SERIES Dr No:229 |
| 1st Prize Rs.100000/- 463638 | 1st Prize Rs.100000/- 675802 |
| 2nd Prize Rs.7000/- 50250 | 2nd Prize Rs.7000/- 50818 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05331 13643 18257 31839 52657 | 01801 07288 27303 29691 42887 |
| 74325 74819 81076 81191 98512 | 45511 69767 71168 74673 92471 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0342 1311 1821 2116 4740 5105 5979 | 0180 1435 2112 2507 3369 4775 7062 |
| 6036 7293 9879 | 7315 8069 8667 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1268 1608 3197 3939 5817 5976 6309 | 0014 2657 2829 3321 3683 3803 4292 |
| 6394 7495 9796 | 4885 6184 7003 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1323 3085 4866 6142 7962 9016 | 0091 1438 2548 4454 5729 7087 8497 |
| 0045 1327 3238 4875 6275 7997 9042 | 0162 1465 2560 4459 5869 7137 8665 |
| 0202 1446 3557 4933 6355 8013 9104 | 0169 1512 2598 4505 5893 7154 8668 |
| 0304 1563 3776 4971 6478 8041 9116 | 0342 1579 3135 4679 5910 7156 8679 |
| 0401 1576 3880 5281 6550 8086 9194 | 0410 1580 3164 4723 6095 7407 8687 |
| 0408 2032 3901 5300 6869 8200 9264 | 0543 1622 3196 4849 6367 7452 8730 |
| 0451 2108 3972 5309 7120 8204 9317 | 0643 1696 3224 4879 6398 7471 8911 |
| 0549 2615 4134 5475 7196 8379 9360 | 0645 1866 3437 4924 6606 7534 8989 |
| 0552 2690 4265 5489 7384 8391 9805 | 0671 1998 3461 5334 6626 7661 9056 |
| 0684 2863 4290 5703 7500 8446 9969 | 0842 2217 3580 5397 6643 7782 9191 |
| 0885 2887 4358 5744 7604 8551 | 0913 2255 3644 5498 6734 8172 |
| 0925 2891 4443 5786 7727 8566 | 0920 2440 3764 5503 6737 8181 |
| 1100 2895 4449 5978 7803 8663 | 0965 2457 4117 5573 6756 8287 |
| 1149 3054 4490 5996 7842 8714 | 1111 2478 4127 5637 6896 8294 |
| 1315 3077 4705 6032 7948 8818 | 1251 2516 4346 5700 7032 8480 |

**ROSA DEAR SUPER TUESDAY**
**DrawDate on:05/03/24**

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:229 | DAY - DEAR SERIES Dr No:229 |
| 1st Prize Rs.100000/- 229390 | 1st Prize Rs.100000/- 327272 |
| 2nd Prize Rs.7000/- 76416 | 2nd Prize Rs.7000/- 51638 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10638 26467 48647 54145 60557 | 04436 06885 11528 22455 34882 |
| 61880 71575 80950 88509 93118 | 42142 45863 46550 70806 75417 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0408 2241 2465 2986 3075 3940 4078 | 0141 1119 2095 2637 2801 4107 7138 |
| 4148 5098 5874 | 7383 7614 8043 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0552 0594 1617 2526 6454 6672 6696 | 1748 2827 4462 5129 5713 6688 7202 |
| 8724 9273 9789 | 8804 9170 9266 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0085 1663 3197 4847 6635 7536 9182 | 0002 1777 3658 4931 6615 7553 8718 |
| 0153 1700 3375 5326 6722 7585 9230 | 0067 1875 3889 4957 6679 7568 8868 |
| 0165 1863 3708 5383 6746 7715 9414 | 0097 2166 3975 4972 6892 7619 8916 |
| 0255 1899 3734 5406 6799 7771 9573 | 0264 2401 4146 5063 6934 7634 8954 |
| 0335 1932 3902 5433 6800 7852 9606 | 0383 2450 4306 5111 7055 8016 9357 |
| 0433 1949 3920 5464 6927 7948 9619 | 0563 2551 4325 5437 7167 8056 9623 |
| 0603 2217 3947 5649 6931 8017 9640 | 0837 2717 4430 5475 7220 8191 9695 |
| 0673 2361 4055 5839 7071 8369 9656 | 1069 2815 4452 5491 7243 8229 9769 |
| 0689 2439 4229 5900 7109 8390 9792 | 1110 3033 4475 5564 7267 8420 9853 |
| 0693 2599 4434 6045 7195 8431 9801 | 1175 3089 4552 5574 7268 8444 9900 |
| 0910 2656 4482 6081 7305 8433 | 1193 3156 4718 5628 7288 8502 |
| 0939 2904 4593 6247 7360 8458 | 1199 3302 4800 5683 7289 8509 |
| 0988 2910 4645 6413 7406 8506 | 1258 3379 4825 5698 7376 8516 |
| 1075 2975 4715 6441 7465 8528 | 1390 3397 4890 5858 7509 8542 |
| 1344 3035 4751 6481 7509 8899 | 1391 3494 4895 6403 7549 8543 |

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
**DrawDate on:05/03/24**

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:229 | DAY - VAIRAM SERIES Dr No:88 |
| 1st Prize Rs.100000/- 415122 | 1st Prize Rs.50000/- 532743 |
| 2nd Prize Rs.7000/- 08549 | 2nd Prize Rs.7000/- 79983 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11530 13460 22066 22544 28981 | 03854 20839 23666 34542 44250 |
| 36831 48625 74296 85341 86043 | 56108 58302 62246 67111 94324 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0100 0146 1601 2267 3234 5068 5909 | 0701 0706 2646 3205 3231 4023 4844 |
| 5980 6556 9859 | 5278 5393 5603 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0306 1124 2697 2810 4662 7207 7848 | 1275 2104 2898 3065 3333 3397 3656 |
| 9139 9543 9681 | 6545 6828 7002 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0036 1944 3943 5124 6269 8018 9521 | 0091 1735 3137 5590 7205 8417 9301 |
| 0243 1992 4100 5191 6335 8097 9542 | 0230 1783 3211 5634 7437 8466 9331 |
| 0337 2089 4210 5241 6538 8359 9555 | 0409 1825 3229 5734 7456 8504 9354 |
| 0644 2106 4325 5299 6696 8385 9564 | 0528 2032 3414 5923 7467 8536 9388 |
| 0673 2141 4383 5370 6766 8493 9584 | 0979 2124 3796 6043 7562 8629 9440 |
| 0704 2297 4391 5475 6878 8506 9622 | 0996 2148 4322 6083 7782 8674 9475 |
| 0829 2551 4710 5567 6991 8517 9642 | 1122 2153 4371 6180 7798 8701 9626 |
| 0854 2593 4713 5594 7158 8842 9751 | 1313 2247 4777 6266 7855 8704 9881 |
| 0882 2730 4758 5667 7223 8900 9808 | 1335 2283 5008 6280 8021 8879 9906 |
| 1067 3017 4781 5710 7228 8952 9934 | 1414 2474 5098 6572 8053 8935 9956 |
| 1115 3027 4798 5720 7271 8965 | 1430 2485 5155 6752 8087 8937 |
| 1352 3035 4870 5768 7432 8993 | 1463 2497 5178 6816 8148 9125 |
| 1483 3205 5003 6103 7507 9140 | 1508 2630 5195 6827 8150 9170 |
| 1754 3716 5060 6144 7602 9455 | 1513 2706 5408 6961 8353 9194 |
| 1907 3854 5083 6211 7686 9459 | 1588 3039 5480 7172 8378 9233 |

**NALLANERAM MANI CHANCE TUESDAY**
**DrawDate on:05/03/24**

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:229 | DAY - MANI SERIES Dr No:88 |
| 1st Prize Rs.50000/- 254331 | 1st Prize Rs.50000/- 824930 |
| 2nd Prize Rs.7000/- 83222 | 2nd Prize Rs.7000/- 18349 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12741 37063 42375 44896 53806 | 12736 17373 26830 36935 37145 |
| 65914 66418 84305 89855 93573 | 53582 73080 80163 81296 87085 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0730 1406 1924 3476 4102 4242 7001 | 0135 0240 1714 3336 3371 4824 5166 |
| 7190 7243 8974 | 5326 5631 9180 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1329 1806 2978 4937 5337 6991 7202 | 0669 2353 2643 2650 4520 4876 5285 |
| 7621 8115 9274 | 5464 5695 9245 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0190 2045 3265 5335 6187 7442 9313 | 0028 1121 2875 4316 5946 7368 8768 |
| 0236 2099 3421 5395 6494 7492 9413 | 0032 1290 3163 4453 5962 7370 8899 |
| 0254 2124 3489 5454 6495 7674 9586 | 0094 1483 3186 4586 6081 7480 8945 |
| 0257 2150 3549 5464 6573 7721 9714 | 0158 1518 3246 4603 6225 7522 9081 |
| 0545 2244 3631 5476 6612 7736 9727 | 0180 1614 3268 4760 6466 7619 9408 |
| 0677 2265 3841 5499 6779 8073 9820 | 0269 1644 3481 4820 6498 7754 9522 |
| 0958 2431 4057 5520 6797 8112 9835 | 0298 1763 3554 4884 6634 7869 9578 |
| 0976 2673 4232 5580 6896 8298 9844 | 0350 1907 3691 5157 6636 7967 9628 |
| 1022 2708 4464 5683 6907 8318 9849 | 0364 2088 3733 5172 6677 8114 9751 |
| 1139 2752 4537 5773 6927 8351 9863 | 0445 2180 4065 5356 6742 8128 9996 |
| 1583 2767 4850 5922 6937 8484 | 0478 2211 4099 5401 6871 8412 |
| 1676 3093 4925 5961 6994 8672 | 0518 2453 4190 5558 6886 8524 |
| 1861 3171 5004 6077 7150 8771 | 0540 2464 4209 5603 7050 8526 |
| 1904 3218 5079 6117 7297 9271 | 0860 2512 4227 5690 7068 8714 |
| 1979 3261 5244 6138 7358 9298 | 1024 2635 4278 5715 7348 8735 |

**KUMARAN VISHNU MOON TUESDAY**
**DrawDate on:05/03/24**

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:229 | DAY - VISHNU SERIES Dr No:229 |
| 1st Prize Rs.50000/- 734408 | 1st Prize Rs.50000/- 734172 |
| 2nd Prize Rs.7000/- 42877 | 2nd Prize Rs.7000/- 82444 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08663 26036 38328 46442 54312 | 20577 20986 22172 38973 44234 |
| 55138 56571 68688 73290 91268 | 45140 50899 64119 84519 86553 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0686 1494 2434 2632 4709 6526 8635 | 0195 1263 2244 3275 5824 6968 7389 |
| 9486 9533 9898 | 8060 8489 8591 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0440 1154 1411 4816 4946 6429 6806 | 0545 2306 2895 3452 3881 5005 5045 |
| 7128 8479 9376 | 5293 5844 8863 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0034 1148 2776 4355 6351 7868 9095 | 0175 1969 3398 4628 5796 7040 9359 |
| 0035 1244 2907 4359 6444 7976 9330 | 0274 2134 3648 4663 5798 7250 9468 |
| 0220 1370 3261 4870 6477 7982 9377 | 0384 2279 3650 4676 5887 7293 9539 |
| 0226 1446 3400 4909 6622 8109 9426 | 0506 2485 3653 4684 5912 7297 9625 |
| 0275 1448 3626 5107 6767 8372 9440 | 0665 2550 3664 4708 6003 7398 9632 |
| 0431 1632 3635 5136 6797 8448 9664 | 0669 2643 3703 4802 6121 7412 9727 |
| 0568 1643 3775 5267 6951 8484 9724 | 0746 2741 3748 4833 6276 7440 9836 |
| 0594 1804 3776 5269 6960 8636 9813 | 0829 2747 3870 4984 6461 7460 9911 |
| 0661 1819 3941 5301 7081 8661 9814 | 0985 2932 3873 5043 6513 7651 9912 |
| 0774 1944 4000 5328 7148 8664 9838 | 0991 3064 3996 5099 6698 7875 9938 |
| 0781 2106 4159 5386 7333 8704 | 1015 3072 4185 5111 6733 8052 |
| 0818 2393 4162 5459 7344 8911 | 1408 3092 4203 5292 6750 8281 |
| 1029 2481 4226 5929 7431 9036 | 1492 3106 4382 5508 6878 8438 |
| 1068 2600 4272 6070 7444 9066 | 1683 3271 4475 5674 6936 8634 |
| 1089 2766 4343 6294 7696 9083 | 1833 3301 4573 5743 6989 9010 |

**SWARNALAXMI LION CORAL TUESDAY**
**DrawDate on:05/03/24**

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:229 | DAY - LION SERIES Dr No:88 |
| 1st Prize Rs.50000/- 192499 | 1st Prize Rs.50000/- 967105 |
| 2nd Prize Rs.7000/- 79225 | 2nd Prize Rs.7000/- 45359 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13804 24933 35515 46124 57519 | 12865 23361 34215 34839 45630 |
| 68663 79582 81236 81842 92850 | 56979 67473 78806 89435 91196 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3189 3952 4745 4893 5183 5353 6236 | 1582 1661 2599 3180 3731 4718 5122 |
| 7777 8016 9385 | 6775 7377 9107 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3070 3441 3492 3808 6049 6160 6926 | 0154 0738 1488 1698 3393 5712 5726 |
| 7715 8773 8799 | 5781 7458 9260 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0107 1632 3285 4688 5839 7171 8972 | 0018 1061 2318 3860 5778 7340 8912 |
| 0201 1686 3294 4909 5876 7523 9267 | 0023 1171 2330 3874 6044 7438 8968 |
| 0263 1970 3404 5049 5970 7566 9285 | 0145 1299 2360 3943 6148 7465 8993 |
| 0383 2004 3516 5051 5973 7634 9293 | 0256 1316 2590 4008 6175 7507 9152 |
| 0608 2099 3608 5093 6052 7669 9309 | 0394 1502 2772 4087 6205 7797 9323 |
| 0656 2107 3619 5137 6345 7714 9376 | 0522 1530 2840 4202 6339 8116 9495 |
| 0681 2408 3660 5191 6400 7807 9511 | 0531 1570 2980 4665 6600 8186 9653 |
| 0752 2550 3689 5223 6673 7810 9723 | 0553 1743 3124 4696 6847 8189 9866 |
| 0834 2690 3937 5284 6816 8011 9857 | 0587 1887 3215 4777 6945 8195 9902 |
| 0960 2729 4110 5366 6948 8012 9864 | 0618 2019 3272 4811 6987 8253 9914 |
| 1056 2806 4151 5541 7059 8522 | 0707 2031 3469 4878 7041 8270 |
| 1167 2869 4248 5652 7100 8644 | 0790 2033 3573 5304 7075 8414 |
| 1183 2980 4350 5675 7121 8704 | 0894 2106 3621 5497 7090 8539 |
| 1319 3160 4387 5706 7151 8710 | 0973 2219 3661 5608 7238 8619 |
| 1456 3270 4682 5811 7164 8738 | 1006 2232 3748 5741 7327 8641 |

# ఎదగనివ్వని కుటుంబ పార్టీలు

>> పెడుతున్నందుకే నాపై అక్కసుతో విమర్శలు చేస్తున్నారని, భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణం పటేల్ గూడలో ఏర్పాటు చేసిన బీజెపి విజయ సంకల్ప సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ కాశ్మీర్ నుంచి తమిళనాడు వరకు రాష్ట్రాల్లో కుటుంబ పాలన ఉన్న రాష్ట్రాల్లో వారి కుటుంబాలే లాభపడ్డాయని, ప్రజలకు నష్టం జరిగిందన్నారు. తాను ఎవరిపైనా వ్యక్తిగత విమర్శలు చేయడం లేదని, కుటుంబ పాలనను వ్యతిరేకిస్తున్నామన్నారు. కుటుంబ పార్టీలకు ఏమైనా దోచుకునేందుకు లైసెన్స్‌లు ఇచ్చారా, కబ్జాలకు, అవినీతికి లైసెన్స్ ఇచ్చారా అని మోది ప్రశ్నించారు. ఒక్కో కుటుంబంలో 50 మంద వరకు దోచుకుతింటున్నారని, ఇదేనా ప్రజాస్వామ్యం అంటూ మండిపడ్డారు. కుటుంబ పార్టీల బాధ అంతా వారి కుటుంబం కోసమే, నా తపన దేశం కోసమన్నారు. కుటుంబ పాలనను మేము వ్యతిరేకిస్తున్నామని, అందుకే మాపై వారు విమర్శలు చేస్తున్నారన్నారు. నేను కుటుంబ పాలనపై ప్రశ్నిస్తుంటే వారు మాత్రం నాకు కుటుంబం లేదని నాపై విమర్శల చేస్తున్నారన్నారు. కుటుంబ, వారసత్వ పార్టీలు ప్రతిభ ఉన్నవారిని ఎదగకుండా అడ్డుకుంటాయని, యువతకు అవకాశం ఇవ్వవన్నారు. ఆ పార్టీలు 70 ఏండ్లు, 80 ఏండ్లకు పైబడిన వారికి అవకాశం ఇస్తున్నాయని, కానీ మోడీ మాత్రం యువకులుకు రాజకీయంగా ఎదిగేందుకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. కొత్త వాళ్ల వస్తుండటంతో కుటుంబ పార్టీలో భయం మరింత ఎక్కువైందన్నారు. కాంగ్రెస్ గతంలో కుటుంబ పార్టీగా లేదని, కానీ ఇప్పుడు కుటుంబ పార్టీగా మారిందన్నారు. ఎందుకంటే ఇప్పుడు మోదీ, యువకులకు రాజకీయంగా ఎదిగేందుకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. కుటుంబపార్టీలు అధికారంలో ఉన్నప్పుడు వారికి వస్తున్న జీతం వారి కుటుంబం బాగుకోసమే వాడారని, చివరకు వారికి వచ్చిన గిఫ్టులను వారి వద్దే ఉంచుకున్నారన్నారు. కుటుంబ పార్టీలు నల్ల ధనాన్ని తెల్ల ధనంగా మార్చుకున్నాయని విమర్శించారు. కానీ నేను అలా కాకుండా నాకు వచ్చిన గిఫ్టులను దేశ అభివృద్ధి కోసం వేలం వేస్తున్నానని, అయితే ఇండ్లు లేని పేదల కోసం 4కోట్ల ఇండ్లను నిర్మించానన్నారు. పేదలతకు జన్‌ధన్ బ్యాంకు ఖాతాలను తెరిపించామన్నారు. కాగా కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల మధ్య అవినీతి బంధం ఉందని, ఆ రెండు పార్టీలు ఒక్కటేనని, నాణానికి రెండు ముఖాల వంటివని, ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ అవినీతి కారణంగా కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారన్నారు. ఇప్పుడు బీఆర్‌ఎస్ చేసిన కాళేశ్వరం వేలకోట్ల అవినీతిని బయటపెట్టకుండా, విచారణకు ఆదేశించకుండా కాంగ్రెస్ కాపాడే ప్రయత్నం చేస్తుందని, ప్రధాని మోదీ ఆరోపించారు. వారి మధ్య అవినీతి బంధాన్ని కాపాడుకునేందుకు బీఆర్‌ఎస్ అవినీతి బంధాన్ని కాపాడకునేందుకు బీఆర్‌ఎస్ కు ఏటీఎంలా మారిందన్నారు. అయితే కాంగ్రెస్ ఎన్ని రోజులు బీఆర్‌ఎస్ అవినీతిని కప్పిపుచ్చుతుందో చూస్తామని, సర్జికల్ స్ట్రైక్ చేయడం చూశారని, ఎయిర్ స్ట్రైక్ చేయడం కూడ తెలుసునని మోదీ కిలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో బిజెపికి 400 సీట్లు దాటాలని, అందుకు మీరంతా బిజెపికి ఓటు వేయాలంటూ మోదీ తెలుగులోనే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ తమిళసై సౌందర రాజన్, కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటీల్, మాజీ మంత్రి ఈటేల రాజేందర్, బిజెపి శాసనసభ పక్ష నాయకులు మహేశ్వర్‌రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నేతల ఫోన్ ట్యాపింగ్ కలకలం

>> ప్రారంభించారు. ఇదే సమయంలోనే నక్సలైట్లపై ఎదురు దాడులకు గ్రే హౌండ్స్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో ఆపరేషన్లకు గ్రే హౌండ్స్ విభాగం, సమాచార సేకరణ, ఆపరేషన్లకు వ్యూహాలు రచించడం కోసం ఎస్ఐబి పనిచేయసాగాయి. ఎన్టీఆర్ సిఎంగా వున్న హ యాంలో ఏర్పాటైన ఈ రెండు విభాగాల రూపకర్త దివంగత ఐపిఎస్ అధికారి కె.ఎస్ వ్యాస్. ఎస్ఐబి, గ్రే హౌండ్స్ విభాగాలు ఏర్పాటయ్యాక రాష్ట్రంలో నక్సలిజంపై పోలీసులు పైచేయి సాధించి మావోయిస్టుల సమస్యను దాదాపు లేకుండా చేయడంలో విజయం సాధించారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన గ్రే హౌండ్స్‌లో కొన్ని అక్రమా లు జరిగినా ఎస్ఐబిలో మాత్రం ఇప్పటి వరకు ఒక్క తప్పుడు ఘటన వెలుగు చూడలేదు. గ్రే హౌండ్స్ విభాగం నుంచి ఎకె 47 తుపాకి చోరీ అయిన ఉదంతాలు పలు మార్లు వెలుగు చూడగా ఇందులో ఇదే ఎకె 47తో ఒక వ్యాపారిని జూబ్లీహిల్స్‌లో కిడ్నాప్ చేసి, చివరకు పోలీసులకు చిక్కి జైలు శిక్ష అనుభవిస్తున్న ఓబులేషు అనే కాని స్టేబుల్ ఉదంతం ఈ విభాగానికి మాయనిమచ్చగా వుంది. ఎస్ఐబి వరకు వస్తే ఇటువంటి పరువుపోయే వ్యవహారాలు వెలుగుచూడలేదు. అయితే ఎస్ఐబిలో డిఎస్‌పిగా పనిచేసిన ప్రణీత్ రావు అలియాస్ ప్రణీత్ కుమార్ అనే అధికారి కాల్ ట్యాపింగ్ ఘటనలో సస్పెండ్ కావడం ఈ విభాగం పరువుపోయేలా చేసింది, 2007 బ్యాచ్‌కు చె ందిన ఎస్ఐ అయిన ప్రణీత్ కుమార్ ఒక రాజకీయ పార్టీకి చెందిన ప్రముఖుడికి సమీప బంధువుగా చెబుతున్నారు. యాక్సలేటరీ ప్రమోషన్ పొందిన ఈయన వెంటవెం టనే డిఎస్‌పి వరకు ఎదిగారు. ఇదంతా ఎస్ఐబి చలవేనని చెబుతున్నారు. అయితే ఇదంతా ఎలావున్నా రాష్ట్రంలో ఇటీవల జరిగిన డిఎస్‌పిల బదిలీలలో ఆయన కూ డా స్థాన చలనం పొందారు. ఎస్ఐబి నుంచి వారం రోజుల క్రితం సిరిసిల్లా జిల్లా డిసిఆర్‌బి (జిల్లా నేర గణాంకాల రికార్డు విభాగం)కి బదిలీ అయ్యారు. ఆయన స్థానం లో ఎస్ఐబికి వచ్చిన అధికారికి పలు అనుమానాస్పద కదలికలు కనిపించడంతో విచారణ చేయగా ప్రణీత్ రావు బండారం రట్టయ్యింది. దీనిపై ఎస్ఐబి అధికారులు మ రింత లోతుగా విచారించగా ప్రణీత్ రావు తాను పనిచేసిన సమయంలో అనధికారికంగా తన హోదాను అడ్డం పెట్టుకుని నిబంధనలకు విరుద్దంగా వ్యవహరించినట్లు గుర్తించారు. తన పరిధిలో పనిచేసే ఎస్ఓటి బృందం కోసం ఎస్ఐబి కార్యాలయంలో ప్రత్యేకంగా ఇంటర్నెట్ సదుపాయాన్ని ఏర్పాటు చేసుకున్న ప్రణీత్ కుమార్ కొంద రు నేతల ఫోన్‌లను నిబంధనలకు విరుద్దంగా ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. ఇందుకోసం కంప్యూటర్‌లో ప్రత్యేకంగా వ్యవస్థను ఏర్పాటు చేసుకుని ఈ తతంగాన్ని న డిపినట్లు గుర్తించారు. కాగా రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత ఇటీవల జరిగిన బదిలీలలో తనకు వేరేచోట బదిలీ అయ్యాక ప్రణీత్ కుమార్ తాను పనిచేసిన ఎ స్ఐబి నుంచి 42 హార్డ్ డిస్క్‌లను మార్చినట్లు ప్రస్తుత అధికా రులు గుర్తించారు. దీంతో పాటు కాల్ డీటైల్స్ రికార్డులు, ఐఎంఈఐ, ఇంటర్నెట్ ప్రోటోకాల్ రికార్డులను ప్రణీత్ కుమార్ డిలీట్ చేసినట్లు గుర్తించారు. ఈ గోల్‌మాల్ వ్యవహారం సాగే సమయంలో ఎస్ఐబిలోని ఎలక్ట్రీషియన్ సహా యంతో కార్యాలయంలో సిసి కెమెరాలు స్విచాఫ్ చేయించి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేసినట్లు వెలుగు చూసింది. కాగా ఉదంతం నేపథ్యంలోనే ప్రణీత్ రావును సస్పెండ్ చేశారు. దీనికి సంబంధించిన విచారణ పూర్తయ్యే వరకు అతను హైదరాబాద్ దాటి ఎక్కడికి వెళ్ల వద్దని ఉత్తర్వులు జారీచేశారు.
ఇదిలావుండగా ఎస్ఐబిలో డిఎస్‌పిగా పనిచేస్తూ నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేసిన నేరానికి సస్పెండ్ అయిన ప్రణీత్ కుమార్‌కు మరికొందరు అధికారుల సహకారం వుండివుండవచ్చని ఉన్నతాధికారులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం ఏకంగా ఒక డిఎస్‌పి ఇదే ఉదంతంలో సస్పెండ్ కావడం సంచలనం రేపింది. దీనిపై విచారణ చేబట్టిన ఉన్నతాధికారులు ఇదే సమయంలో నాటి ఘటనలపై పూర్తిగా విచారించేందుకు సిద్దమవుతున్నారు. మరోవైపు ఇదే విషయమై సిఎం రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ ప్రాథమిక విచారణ అనంతరమే డిఎస్‌పి ప్రణీత్ కుమార్‌పై సస్పెన్షన్ వేటు వేయడం జరిగిందని తెలిపారు.



మంగళవారం మేదినిపూర్‌లో నగరా మోగిస్తున్న బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

# ప్రతిపక్ష నేత లేనట్లే

>> ఇప్పుడు మొత్తం మూడున్నర కోట్ల ఆదాయం పెరిగిందన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో జిఎస్టీ ఆదాయం రూ.500 కోట్లు పెరిగినట్లు పేర్కొన్నారు. ఎల్‌ఆర్‌ఎస్‌పై అధికారుల నివేదిక వచ్చాక స్పష్టత ఇస్తామన్నారు. సిఎంఆర్‌ఎఫ్‌పై ఇంటర్నల్ ఆడిట్ జరుగుతోందని ఆ తర్వాత చర్యలు ఉంటాయన్నారు. తమ పరిపాలనే రిఫరెండంగా లోక్‌సభ ఎన్నికలకు వెళతామన్నారు. 17కు గాను 14 లోక్‌సభ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మాకు డబుల్ డిజిట్‌తో కూడిన సీట్లు వస్తాయని, మిగిలిన సీట్లు ఎవరు తీసుకుంటారో చూడాలని పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ నేతలు ఇన్నాళ్లు గుమ్మికింద పందికొక్కులా బలిసిపోయారని అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సిరిసిల్లలో కెటిఆర్ ఆమరణ దీక్ష చేయాలని కోరారు. మోడీ సర్జికల్ స్ట్రైక్‌పై రేవంత్ కౌంటర్ ఇస్తూ... మా స్ట్రైక్ కూడా చూస్తారు అంటూ వెల్లడించారు.
మా ప్రభుత్వం పడిపోతుందని పిచ్చిపట్టిన్నట్లు మాట్లాడుతున్నారని, మా ప్రభుత్వం పడిపోతుందని చెప్పేవారు అలా ఎందుకు పడిపోతుందో చెప్పాలని నిలదీశారు. తాను కాళేశ్వరంపై నాలుగు వారాల్లో నివేదిక ఇస్తే ఎన్నికల లోపే చర్యలు తీసుకుంటామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వారు ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక ఇచ్చేందుకు నాలుగు నెలల సమయం అవసరమా? అని ప్రశ్నించారు. బిజెపి-బిఆర్‌ఎస్ సర్దుబాటు చేసుకోవడానికి నాలుగు నెలల గడువు ఇచ్చారా అని సిఎం ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి నిర్మించి ఆదిలాబాద్‌కు నీళ్లు తెస్తామన్నారు. తుమ్మిడి హట్టి, కాళేశ్వరం వేర్వేరు అని పేర్కొన్నారు. డ్యామ్ సేఫ్టీ అథారిటీ వారు మేడిగడ్డ పునరుద్దరణ చేయవచ్చని నివేదిక ఇస్తే రిపేర్లు చేస్తామని, నిపుణుల సూచన లేకుండా నిర్ణయం తీసుకోలేమన్నారు. కెటిఆర్, కెసిఆర్, హరీశ్‌రావులే మేడిగడ్డలో దొంగలు, ఈ దొంగల సలహా తీసుకొని రిపేర్లు చేయమంటారా అంటూ మీడియా ప్రతినిధులను ఎదురు ప్రశ్నించారు.

## వారం - వర్జ్యం

తేది: 06-03-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
దశమి ఉ 6:32, ఏకాదశి తె 4:13,
పూర్వాషాఢ మ 2:51,
వ,రా. 10:15-11:44 ,
దు:మ 12:03-12:50,
శుభ సమయం ఉ 9:15-9:40,
రాహుకాలం మ. 12:00-1:30 వరకు.

## వార్తాఫలం

**మేషం**:సకాలంలో అనుకున్న కార్యక్రమాలు పూర్తి చేస్తారు. రాజకీయ అనుకూల్యత ప్రాప్తిస్తుంది.

**వృషభ**:కొత్త ప్రయత్నాలు ఫలిస్తాయి. మంచి అవకాశాలు అందుకుంటారు.

**మిథునం**:బరువు బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారు.కోపం వద్దు.కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

**కర్కాటకం**: దూర ప్రయాణాలు లాభిస్తాయి. నూతన ఒప్పందాలు ముడి పడతాయి.

**సింహం**: దైవానుగ్రహం మీకు ఉంటుంది. కొన్ని సంఘటనలు దాన్ని ధ్రువ పరుస్తాయి.

**కన్య**: ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**తుల** : క్రయవిక్రయాలలో ప్రోత్సాహంపొందుతారు.ఆహ్వానాలు లభిస్తాయి .

**వృశ్చికం**:వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. సహాయం అందుతుంది .

**ధనుస్సు**:ఉద్యోగాల స్థాన మార్పులు ఉంటాయి. రాజకీయాల్లో ప్రవేశం అనుకూలం.

**మకరం** :మిత్రుల సహాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం**:ఆర్థిక పరిస్థితి కొంత వరకు మెరుగుపడుతుంది.గృహ సమస్యల నుండి బయటపడతారు.

**మీనం** :వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలుపొందుతారు.కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## చేతులు కలిపిన బిఎస్పీ, బిఆర్‌ఎస్

>> కెసిఆర్ తెలిపారు. కాగా, పొత్తులో భాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ పోటీ చేయనున్నట్లు సమాచారం. నాగర్‌కర్నూల్ నుంచి పోటీకి తనకు అవకాశం ఇవ్వాలని, రాష్ట్రంలోని మిగతా స్థానాల్లో బిఆర్‌ఎస్‌కు బిఎస్‌పి పూర్తి మద్దతు ఇస్తామని ప్రవీణ్‌కుమార్.... కెసిఆర్‌తో స్పష్టం చేసినట్లు సమాచారం. పొత్తులపై బిఎస్పీ అధినేత్రి మాయావతితో మాట్లాడిన తర్వాతే స్పష్టత ఇవ్వనున్నట్లు కెసిఆర్ చెప్పినట్లు సమాచారం. బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్టు ఓ టీవీ ఛానల్, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని బీఎస్‌పీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్‌పీని వీడుతున్నట్టు వార్త పూర్తిగా అవాస్తవమని.. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇతర పార్టీల్లో చేరికలు, పొత్తులపై ఆధారాలు లేకుండా తప్పుడు వార్తలు ప్రసారం చేయొద్దని మీడియాకు సూచించారు.

## నీటి ఎద్దడి రానివ్వకండి

>> నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో నీటి వనరుల లభ్యత వినియోగంపై సంబంధిత శాఖల సమన్వయంతో పటిష్ట ప్రణాళికతో పర్యవేక్షణ చేయాలన్నారు. పాలేరు, వైరా, లకారం, లంకపల్లి జలాశయాల్లో లభ్యత వచ్చే నాలుగు నెలలకు సరిపడా కావాలి స్న నీటి లభ్యతకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. బేతుపల్లి, బోడేపూడి సుజలాం సఫాలం, భగీరధ ఎన్‌ఎస్‌పి ద్వారా నీటిని సమకూరు చ్కుంటే భూగర్భ జలాలు పెరగడంతో పాటు బోర్లు, బావుల్లో గ్రావిటీ పెరుగుతుందని తద్వారా వర్షాబావ పరిస్థితుల దృష్ట్యా నీటి కొరతను అదిగమించవచ్చన్నారు. మిషన్ భగీరథతో పాటు ఇతర నీటి లభ్యతకు చర్యలు చేపట్టాలన్నారు. 50శాతం గ్రౌండ్ వాటర్‌ను సమకూర్చుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ మంత్రి సూచనల ప్రకారం నీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ద చేయడం జరుగుతుందని, తాగునీటి లభ్యత, వినియోగంపై సమీక్షా సమావేశాలు నిర్వహించి ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, శిక్షణ కలెక్టర్లు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మోడీజీ! మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళనకు సహకరించండి!

## తుమ్మిడిహట్టి కోసం మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించండి

## ప్రధానికి 11 అంశాల వినతిపత్రం అందజేసిన సిఎం రేవంత్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 5:** రాష్ట్రానికి రెండు రోజుల పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్రమోడీకి వివిధ అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్రాభివృద్ధి కోసం కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందని బహిరంగంగా వెల్లడించిన సిఎం, పలు అంశాలలో సహకరించాలని ప్రధానిని కోరారు. ఎన్టీపీసీలో 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉండగా గత ప్రభుత్వం 1600 మెగావాట్లు మాత్రమే సాధించిందని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. మిగిలిన 2వేల 400 మెగావాట్ల ఉత్పత్తికి కేంద్రం సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని అనుమతులు ఇస్తామని తెలిపారు. హైదరాబాద్ మెట్రో విస్తరణకు మూసి ప్రక్షాళన, రివర్ ఫ్రంట్ అభివృద్ధికి సంహకరించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు తుమ్మిడి హట్టి ఎత్తిపోతల నిర్మాణానికి సిద్ధంగా ఉన్నామన్న సిఎం, భూసేకరణ, నీటి వాటాల విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు జోక్యం చేసుకోవాలని ప్రధానిని కోరారు. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై అమ్రాబాద్ ఫారెస్ట్ ఏరియా మీదుగా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నూటికి నూరుశాతం ఇంటింటికి నల్లా నీటిని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరారు. దాదాపు 10లక్షల కుటుంబాలకు ఇప్పటికే నల్లా నీళ్ల అందటం లేదన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ, పెరిగిన జనాభాను బట్టి రాష్ట్రంలో పోలీసు అధికారుల అవసరం పెరిగిందన్నారు. అత్యవసరంగా 29 పోస్టులను అదనంగా కేటాయించాల్సి ఉందని ప్రధానిని రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్-రామగుండం, హైదరాబాద్-నాగ్‌పూర్ రహదారిపై రక్షణ శాఖ భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఐఐటీ, నల్సార్, సెంట్రల్ యూనివర్సిటీతో పాటు ఎన్నో పేరొందిన పరిశోధన, ఉన్నత విద్యా సంస్థలు హైదరాబాద్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఐఐఎం(ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్) నెలకొల్పాలని కోరారు. అందుకు అవసరమైన స్థలాన్ని కేటాయిస్తామని ప్రధానికి వివరించారు. 5259 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ఈ మేరకు కేంద్ర వాటాగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.347 కోట్ల 54లక్షలను వెంటనే విడుదల చేయాలని కోరారు.

## ఈ ట్యాబ్లెట్లు వాడొద్దు.. డ్రగ్ కంట్రోల్ అధికారుల హెచ్చరిక

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో నకిలీ మందుల తయారీ గుట్టురట్టు అయింది. మెగ్ లైఫ్ సైన్సెస్ పేరుతో అమ్ముతున్న మందులు నకిలీవని డ్రగ్‌కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ గుర్తిం చింది. ఆ ట్యాబ్లెట్లలో అసలు మెడిసినే లేదనీ, చాక్‌పౌడర్, గంజితో తయారు చేస్తు న్నట్లు తెలిపింది. వీటిని వాడితే హైరిస్క్ ఉంటుందనీ, మార్కెట్లో మెగ్ లైఫ్‌సైన్సెస్ పేరిట విక్రయించే మందులను కొనొద్దనీ, ఎవరైనా ఇప్పటికే కొనుగోలు చేసినట్ల యి తే, వాటిని వాడొద్దని హెచ్చరించింది. కాగా, నకిలీమందుల బాగోతాన్ని వార్తదిన పత్రిక లో రెండురోజుల క్రితం ప్రచురిం చింది. తా జాగా, డ్రగ్‌కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారు లు మెగ్ లైఫ్‌సైన్సెస్ పేరుతో మెడికల్ షాపులలో లభిస్తున్న మందులు న కిలీవనీ వాటిని కొనుగోలుచేయడం, వాడటం ప్రమాదకరమని హెచ్చరించడం విశేషం.


తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
టెండర్ ప్రకటన నెం.01/MB/SDPT/SDF/Dubbak-AC/2023-24 తేది:29.02.2024
... 40 KL OHSR ... అంచనా ధర (రూ. లక్షలలో) 30.00 లక్షలు. ఇ ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ https://tender.telangana.gov.in లో టెండర్ డాక్యుమెంట్లు అందుబాటులో ఉన్నాయి. టెండర్ స్వీకరణ : 29.02.2024 ఉ.11.00గం॥ నుండి 07.03.2024 మ. 3.00గం॥ వరకు. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 07.03.2024 సా. 4.00గం॥ వరకు. ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది: 09.03.2024 ఉ. 11.30 గం॥ వద్ద. ... మెయిల్ ID se-sdpt-rws@telangana.gov.in&1serwssdpt@gmail.com ... నంబర్ 9100122264 ... tender.telangana.gov.in ...
DIPR.No.2909-DP/CL/Advt/1/2023-24 తేది:05.03.2024 సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, MB సర్కిల్, సిద్దిపేట.



నర్సింగ్ యొక్క కాలేజీలలో చేరండి
AFMS క్రింద
B.Sc (నర్సింగ్) కోర్స్-2024

AFMS క్రింద ఉన్న నర్సింగ్ కాలేజీలలో ప్రవేశం పొందాలనుకొనే కోర్కెగల మహిళా అభ్యర్థులు NEET (UG) 2024 చట్ట అర్హత తప్పనిసరిగా పొంది ఉండాలి. అర్హత, నియమాలు మరియు నిబంధనలు ఎంప్లాయిమెంట్ న్యూస్/రోజ్‌గార్ సమాచార్‌లో తగిన కాల సమయంలో ప్రచురింపబడతాయి. అవే వివరాలు వెబ్‌సైట్ www.joinindi-anarmy.nic.in పై కూడా అందుబాటులో ఉంటాయి.

CBC10601/11/0072/2324


## ప్రధాని మోడీకి వీడ్కోలు పలికిన సిఎం రేవంత్

**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 5, ప్రభాతవార్త :** రాష్ట్రానికి రెండు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన ప్రధాని నరేంద్రమోడీకి మంగళవారం మధ్యాహ్నం బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ వీడ్కోలు పలికారు. ఉదయం సికిందరాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించిన ప్రధాని అనంతరం బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని హెలికాప్టర్‌లో సంగారెడ్డి బయలుదేరారు. అనంతరం గం. 1.15 నిలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రధానికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానికి జ్ఞాపికను అందజేసారు. అనంతరం ప్రధాని బేగంపేట నుంచి ఒడిశాకు వెళ్లారు. ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో పోలీసులు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసారు.



విద్యుదీకరించిన సనత్‌నగర్-మౌలాలి రైలుమార్గాన్ని మంగళవారం ప్రధాని మోడీ. చిత్రంలో గవర్నర్ తమిళిసై, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## నేటి నుంచి ఎడ్ సెట్-2024 దరఖాస్తుల స్వీకరణ

### మే 6 వరకు తుది గడువు.. 23న రెండు సెషన్‌లలో పరీక్ష

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 2 సంవత్సరాల బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2024కి సంబంధించిన దరఖాస్తులను నేటి(బుధవారం) నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ సోమవారం విడుదలైన విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను నేటి నుంచి మే 6 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా స్వీకరిస్తారు. మే 23న పరీక్షను నిర్వహించనున్నారు. ఎడ్‌సెట్-2024 పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. కన్వీనర్‌గా ప్రొఫెసర్ మృణాళిని నియమించారు. నేటి నుంచి మే 06 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనుండగా.. అపరాధ రుసుంతో మే 13 వరకు స్వీకరిస్తారు. మే 23న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు.

## ఐసెట్ నోటిఫికేషన్ జారీ

### రేపటి నుంచి ఏప్రిల్ 30 వరకు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2024కి సంబంధించిన నోటిఫికేషన్ మంగళవారం జారీ అయింది. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను రేపటి నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఐసెట్-2024ను కాకతీయ యూనివర్సిటీ నిర్వహిస్తుంది. టీఎస్ ఐసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్ నరసింహాచారి. మంగళవారం నోటిఫికేషన్ జారీ కాగానే రేపటి నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 30 వరకు అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుం రూ. 250 మే వరకు, రూ. 500తో మే 27 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇస్తాం

### స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హామీ

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 5, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇస్తామని, పక్కా భవనాలు నిర్మిస్తామని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణకుమార్ ఆధ్వ ర్యంలో ఆసోసి యేషన్ ప్రతినిధులు సచివాలయంలో మంత్రి కి వినతి పత్రాన్ని సమర్పించిన సంద ర్భంగా మాట్లాడారు. వేసవి కాలంలో ప్రాథమిక పాఠశాలలకు ఇచ్చే విధంగా అంగన్‌వాడీ సెంటర్లకు కూడా వెసవి సెలవులు ఇస్తామని, మౌలిక వసతులు కల్పిస్తామని, జిరో నుంచి 6 ఏళ్ళలోపు పిల్లలకు చిన్నారులకు నర్సరీ విద్యను అందిస్తామన్నారు.


The Singareni Collieries Company Limited
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE
Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

| NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s) |
|---|
| E022300356- Procurement of Tooth Point and Adapters for TATA-HITACHI EX2600, EX1900&EX1200 Hydraulic Shovels under rate contract for a period of one year- 15.03.2024- 17.00 Hrs. |
| E142300339- Loading, Transportation and Delivering of Bottom Ash from KTPP Chelpur Bottom Ash ponds to KTK-1, KTK-5 and KTK-6 mines, Bhupalpalli Area for a period of three years - 16.03.2024-15.00 Hrs. |
| E052300363- Procurement of Bleaching Powder on rate contract basis for a period of one year for use at various areas in SCCL- 16.03.2024-17:00 Hrs. GM(MP) |
| NIT/Enquiry No.- Description/Subject/Estimated Contract Value - Last date and time |
| CRP/CVL/MMR/TN-83/2023-24, Dt: 29.02.2024- Maintenance of filter beds & GLSR sump at Shanthikhani fo two years period i.e., 2024-25 and 2025-26 at Bellampalli township, Mandamarri area, Mancherial Dist, T.S. (Invited under earmarked works - Constractors belonging to Waddera/Sagara/Uppara community only are eligible) - Rs. 56,50,575/- - 15.03.2024 - 04.30P.M. |
| CRP/CVL/KGM/TN/-84/2023-24, Dt.02.03.2024 - Laying of renewal coat to colony internal roads at Ramavaram, Kothagudem Area, Bhadradri Kothagudem District, Telangana State Rs. 1,15,84,589/- -18.03.2024- 04.30 P.M. |
| CRP/CVL/RG-III/TN-59(2)/2023-24, Dt: 01.03.2024- Drilling of 165mm dia bore wells - 60Nos at R&R center, Bittupalli for the PDFs of Akkepalli village for RGOC-II expansion project, RG-III Area, Godavarikhani, Peddapalli Dist., Telangana State. ("invited under earmarked works- Contractors belonging to SC community only are eligible"). Rs. 85,80,204/- -15.03.2024- 04.30 P.M. GM(Civil) |
| CW/RD/e-98/2023-24, dt.26.02.2024 - Providing cement concrete roads and CC Drains (Phase-II) in Rejarla village, Sathupalli Kothagudem area Khammam Dist., Telangana State (Under community Resource Augmentation plan)- Rs.40,50,488/- - 12.03.2024 - 04.30 P.M. GM (KGM) |

PR/2023-24/ADVT/MP/CVL/KGN/86
DIPR.No.11294-PP/CL/Advt/1/2023-24. Dt: 05.03.2024




# సార్ మాకు న్యాయం చేయండి

## ప్రజాభవన్ వద్ద 2008 డిఎస్సీ, బిటెక్, బిఇడి అభ్యర్థుల నిరసన

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** మహాత్మాజ్యోతిభాపూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ప్రజలు అధికసంఖ్యలో హాజరయ్యారు. తమ సమస్యలను అధికారులకు వివరించారు. మొత్తం 2095 దరఖాస్తులు రాగా రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 458 దరఖాస్తులు, రేషన్‌కార్డు కొరకు 134, ఇందిరమ్మ ఇళ్ల కోసం 552 దరఖాస్తులు, మైనార్టీ సంక్షేమ శాఖకు సంబంధించి 333దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి దివ్య, ఇతర అధికారులు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతోపాటు వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బిటెక్, బిఈడీ చదివి ఇటీవల గురుకుల నియామక పరీక్షల్లో ఎంపికైన 97మందికి నియామక ఉత్తర్వులు నిలిపివేశారని ఎంపికైన అభ్యర్థులు ప్రజావాణిలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నారెడ్డిని కలిసి విన్నవించారు. తాము కష్టపడి బిటెక్ చదివి టీచర్ కావాలని ఆశతో ప్రభుత్వం నిర్వహించిన గురుకుల ఉపాధ్యాయ నియామక పరీక్ష రాసి మెరిట్‌లో ఎంపికయ్యామని వారు వివరించారు. న్యాయపరమైన అంశాలు ఉంటే వాటిని పరిష్కరించి ఎంపికై అభ్యర్థులకు న్యాయం జరిగేలా చూస్తానని ఈసందర్భంగా చిన్నారెడ్డి వారికి హామీ ఇచ్చారు.

**2008 డిఎస్సీ అభ్యర్థుల నిరసన**

తమకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని డిఎస్సీ 2008 బాధితులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి సుమారు 300మంది అభ్యర్థులు ప్రజాభవన్‌కు తరలివచ్చారు. తమకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, గతంలో రేవంత్‌రెడ్డి కూడా తమకు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోపే 30వేలమందికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చిందన్నారు. డిఎస్సీ 2008 కి చెందిన వెయ్యిమంది బాధితులకు కూడా ఉద్యోగాలు ఇవ్వాలని దీనిపై సిఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని కోరారు.


నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ
స్వదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సర్వే నం.41/14, హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ దగ్గర (హైటెక్ సిటీ-JNTU రోడ్) మాధాపూర్, హైదరాబాద్
టెలి. నం. 040-29882370/29882371,
ఇమెయిల్ : info.hyd.nia@gov.in
నం.Estt.1/ఔట్-సోర్స్/NIA-HYD-2023/ తేది:22 ఫిబ్రవరి 2024
సర్క్యులర్
నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ(NIA) శాఖా కార్యాలయం, హైదరాబాద్ (తెలంగాణ) 18వ మరియు 19వ మార్చి 2024న ఇన్వెస్టిగేషన్ ఎక్స్పర్ట్‌లు (కన్సల్టెంట్‌లు)నియమకానికి 1 సంవత్సరం కాలానికి 05 సంవత్సరాల వరకు గరిష్ఠంగా పొడిగింపు ఏర్పాటు లేదా 65 సంవత్సరాల యొక్క వయస్సు వరకు ఏది ముందో దాని ప్రకారం ఏర్పాటుకు రిటైర్డ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, Dy.SP, అడిషనల్ SP మరియు SP లేదా సెంట్రల్ పోలీస్ ఆర్గనైజేషన్ యొక్క సమాన స్థాయి అధికారులు అనగా CBI, NCB, IB కేబినెట్ సెక్రటేరియట్, NTRO, కస్టమ్స్, ఆదాయపు పన్ను, DRDO, DRI వగైరాలు మరియు స్టేట్ పోలీస్ వారికి వాక్-ఇన్ ఇంటర్వ్యూలు నిర్వర్తిస్తోంది.
పూర్తి వివరాలు, నియమ నిబంధనలు మరియు దరఖాస్తు ఫారం వగైరాలకు మా వెబ్‌సైట్ "https://nia.gov.in/recruitment-notice.htm". దయచేసి దర్శించండి లేదా NIA హైదరాబాద్ ఫోన్ నం. 040-29882370, EXT 281 మరియు ఇమెయిల్ నం info.hyd.nia@gov.in సంప్రదించండి.
సం॥
సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్
NIA BO, హైదరాబాద్
CBC-19133/11/0100/2324



ఈశాన్య రైల్వే
బహిరంగ ఇ-టెండర్ ప్రకటన
NER-LJN-2024-14 & 16-17
భారత రాష్ట్రపతి తరఫున డివిజనల్ రైల్వే మేనేజర్/ ఇంజనీరింగ్, ఈశాన్య రైల్వే లక్నో ఈ క్రింద పనికి ఆన్‌లైన్ టెండర్ కోరతున్నారు. వివరాలు ఈ క్రింది విధంగా: క్ర.సం-1 ఇ-టెండర్ నం:NER-LJN-2024-14, పనిపేరు: NER-LJN-డివిజన్: (1) నౌతన్వా స్టేషన్ వద్ద RPF చౌకీ యొక్క ఉన్నతీకరణ మరియు (2) బభ్నాం స్టేషన్ గూడ్స్ అప్రోచ్ రోడ్ మరియు వార్ఫ్‌కు మరమ్మతులు. అంచనా ధర (రూ): రూ.72,91,390.24. బయానా (రూ)రూ 1,45,800/- పూర్తి చేయుకాలం : 09 నెలలు. క్ర.సం 02. ఇ-టెండర్‌నం: NER-LJN-2024-16 (టు ప్యాకెట్ పద్ధతి) పని పేరు: గోరఖ్‌పూర్ కంటోన్మెంట్-గోండా జంక్షన్ (UP & DN )-ISD-37.106 TKM & మంకాపూర్ జంక్షన్ - అయోధ్యా (SL)ISD-35.744 TKM=72.85 TKM సీనియర్ DEN/I/LJN పరిధి క్రింద. అంచనా ధర (రూ): రూ. 11,22,15,242.86 బయానా (రూ):రూ 7,11,100/- పూర్తి చేయు కాలం : 18 నెలలు. క్ర.సం-03: ఇ-టెండర్ నం: NER-LJN-2024-17 (టు ప్యాకెట్ పద్ధతి) పని పేరు: LJN డివిజన్ యొక్క GKP-BBK సెక్షన్ యొక్క GKP-BRCKలో 130 Kmph వరకు వేగం పెంచడానికి ట్రాక్ వెంబడి ఫెన్సింగ్ ఏర్పాటు. అంచనా ధర రూ1,22,84,11,649.47, బయానా రూ.62,92,100/- పూర్తి చేయుకాలం: 18 నెలలు.
1) పై ఇ-టెండర్ నంబర్ NER-LJN-2024-14 & 16 కు టెండర్‌ను 27.03.2024, 15.00గం॥ వరకు అప్‌లోడెడ్ చేసుకొనవచ్చును మరియు ఇ-టెండర్ నంబర్ NER-LJN-2024-17ను 06.05.2024 15.00గం॥ వరకు అప్‌లోడెడ్ చేసుకొనవచ్చును మరియు ఇ-టెండర్ అదే రోజు 15.00గం॥ తర్వాత తెరువబడును. ఇ-టెండర్ నంబర్ NER-LJN-2024-17 కొరకు ప్రి-బిడ్ కాన్ఫరెన్స్ 15.04.2024 11.00గం॥ వద్ద షెడ్యూల్డ్ అయి వున్నది.
2) పైటెండర్ కు సంబంధిత కనీస అర్హత, నియమ నిబంధనలు పూర్తి వివరాలు ఈశాన్య రైల్వే వెబ్‌సైట్ www.ireps.gov.in పై అందుబాటులో ఉన్నాయి. టెండర్ ఫారమ్ అప్‌లోడింగ్‌కు ముందుగానే టెండర్‌దారుడు, టెండర్ సమాచారానికి సంబంధించిన సవరణ (ఏదైనా) వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నదానిని చదువుకొనవలెను మరియు దానిని పరిగణనలోకి తప్పక తీసుకొనవలెను.
డివిజనల్ రైల్వే మేనేజర్ (Engg) లక్నో
CPRO/W-567
రైలు పై కప్పు పైన లేదా ఫుట్‌బోర్డ్ పైన ఎప్పుడు ప్రయాణం చేయవద్దు.


# నేడు పాలమూరులో 'ప్రజాదీవెన'

## హాజరుకానున్న సిఎం రేవంత్‌రెడ్డి

### ఇక్కడి నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖారావం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 5, ప్రభాతవార్త:** పాలమూరు బిడ్డగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాలో అడుగుపెడుతున్నారు. సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయయాత్ర ముగింపు సభ మహబూబ్‌నగర్‌లోని ఎంవీఎస్ కళాశాల మైదానంలో పాలమూరు ప్రజా దీవెన సభ పేరుతో బుధవారం సాయంత్రం నిర్వహి స్తున్నారు. ప్రజా దీవెన సభకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. ఈమేరకు మంగళవారం వంశీ చంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు జి మధుసూదన్‌రెడ్డి, యె న్నం శ్రీనివాస్‌రెడ్డి సభా ఏర్పాట్లను పరిశీలించారు. అయితే పార్లమెంట్ ఎన్నికల శంఖారావం పాలమూరు నుంచే పూరించనున్నారు. సీఎంగా రేవంత్‌రెడ్డి ఉమ్మడి పాలమూరులో రెండో సభ.



ఏర్పాట్లను పరిశీలిస్తుననన వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం, జిఎంఆర్

మొదటగా కోస్గిలో నిర్వహించిన బహిరంగ సభలో కొడంగల్ నియోజకవర్గానికి వరాలు కురిపించారు. సుమారు రూ.5వేల కోట్ల పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఇదే క్రమంలో బుధవారం పాలమూరులో జరిగే ప్రజాదీవెన సభలోనూ సీఎం వెనుకబడ్డ జిల్లా సీఎం వరాలు కురిపిస్తారని జిల్లా ప్రజలు వేల కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నది. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి పాలమూరు బీడు భూములకు నీళ్ల పారించాలని ఉమ్మడి జిల్లా ప్రజలు కోరుతున్నారు. ప్రాజెక్టు పూర్తయి నీళ్లొస్తే వ్యవసాయరగంతో అనుబంధ రంగాలు సైతం ఊపందుకుంటాయి. దీంతోపాటు తాగునీటి ఇబ్బందులు శాశ్వతంగా తొలగిపోతాయి. కోస్గి సభలో కొడంగల్, - నారాయణపే ఎత్తపోతల నూతన పథకానికి శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్‌రెడ్డి పాలమూరు ప్రాజెక్టు విషయంలోనూ తీపి కబురు చెబుతారని ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

# రైలు బోగీల్లో ఎగసిపడిన మంటలు

## కాజీపేట జంక్షన్‌లో కలకలం.. ఉలిక్కిపడిన అధికారులు

### మంటలు ఆర్పిన ఫైర్‌ఇంజన్.. ఊపిరి పీల్చుకున్న అధికారులు, ప్రయాణికులు



**కాజీపేట, ప్రభాతవార్త:** కాజీపేట జంక్షన్‌లోని రైల్ బోగిల్లో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ సంఘటన మంగళవారం జరిగింది. ఈ ఘటన రైల్వేశాఖలో కలకలం రేకెత్తించింది. వివరాలు. మరమ్మత్తుకు గురైన బోగిలను కొద్ది రోజుల క్రితం కాజీపేట జంక్షన్‌లోని మూడో లైన్ తర్వాత ఉన్న యార్డ్‌లో పార్కింగ్ చేశారు. ఇలా పార్కింగ్ చేసిన బోగిలకు భద్రత కరువైంది. దీంతో ఏమీ జరిగిందో గానీ మంగళవారం ఒక్కసారి బోగిల్లోని మంటలు చెలరేగాయి. ఎండలు మండుతుండడంతో మంటలు ఇతర బోగిలకు వ్యాప్తి చెందాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. వెంటనే ఫైర్ ఇంజన్లు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. దీంతో రైల్వే అధికారులు, ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే ఈ సంఘటన సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. ప్రమాదవశాత్తు జరిగిందా.. పోకిరీలు ఈ చర్యలు పాల్పడ్డారా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రైల్వే పోలీసులు తెలిపారు.


BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II HYDERABAD
Triveni Complex, 1st Floor, Abids, Hyderabad
O. A. No. 376 OF 2023
Between:
Canara Bank Kondapur Branch (Erstwhile Syndicate Bank)
Plot No.131/A, 132/A, Near Chiree School, Masjidbanda, Kondapur, Hyderabad-84
Represented by its Senior Branch Manager ... Applicant
AND
M/s.Gorilla Store (Sole Proprietary Firm)
Rep.by its Proprietor and another ... Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. M/s.Gorilla Store (Sole Proprietary Firm) Rep.by its Proprietor Mr.S.Bhargav Rao
# Plot No.8A, Above AirTel Office, Sriramnagar, Kondapur, Hyderabad-84
2. Mr.S.Bhargav Rao S/o. S.Nagaraja Rao, Aged major, Occ:Business
Prop: M/s.Gorilla Store, R/o H.No.10-4-92/4/A, Doctor's Colony, Road No.2, Biramalguda, L.B.Nagar, Hyderabad-500074 ... Defendants
Please take summon in the above OA No.376 Of 2023 filed by Canara Bank, Kondapur Branch before the DRT-II, Hyderabad for recovery of Rs.21,86,668.27ps against the Defendants. The Hon'ble Tribunal ordered summons to the Defendants by way of paper publication in "VARTHA" Telugu Daily newspaper and posted the same on 02.04.2024 In accordance with Sub-Section 4 of Section 19 of the Act, you the Defendants are directed as under:
i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
ii) To disclose particulars of assets other than properties and assets specified by Applicant under serial number 3A of the Original Application.
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application, pending hearing and disposal of the application for attachment of properties.
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in ordinary course of his business, any other assets over which security interest is created and/or other assets and properties specified by applicant under serial number 3A of the Original Application without the prior approval of the Tribunal.
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with Bank or Financial Institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 02.04.2024 at 10:30 AM at Debts Recovery Tribunal-II Hyderabad, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence. Given under my hand and seal of the Tribunal on this day of the 16th day of February, 2024.
// By Order of the Tribunal//
Registrar
Debt Recovery Tribunal-II, Hyderabad.

వార్త

విప్లవాన్ని నిషేధించబోవడం అంటే భేరిని జోకొట్టడం లాంటిదే.

-శ్రీశ్రీ

# 'పొగ' చూరిన చట్టం

రోజా మొక్కకు ముళ్లు, మొగ్గలుంటాయి. ముల్లు గుచ్చుకున్నప్పుడు నొప్పి కలుగుతుంది. మొగ్గలు లభ్యమైనప్పుడు ముఖం వికసిస్తుంది. ఈ వికార వికాసాలు ఆయా వ్యక్తుల మనోభావాలపై ఆధారపడి ఉంటాయి. పాలకులు చేసే చట్టాలు కొందరికి బాధ కలిగించవచ్చు. మరికొందరికి ఎంతో ఊరట కలిగించవచ్చు. అందుకే ఇలాంటి విషయాల్లో సమగ్రమైన అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి ఉపయోగం? మరెవరికి నష్టం? నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యా సాధ్యాలు, అసలు ఆ చట్టం అమలు చేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని పరిశీలించి చట్టం చేయాలి. పొగా కు ఉత్పత్తులను నియంత్రించే దిశగా కేంద్రం చేపడుతున్న చర్యలు, చేస్తున్న చట్టాలు ఏమేరకు అమలవుతాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మద్యపానం, ధూమ పానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. మద్యపానాన్ని పెంచి పోషిస్తూ యేడాది యేడాదికి పెంచుతూ ఆదాయ వనరుగా మల్చుకుంటున్న పాలకులు ధూమపానం విషయంలో కొన్ని చర్యలు చేపట్టేందుకు నడుం కట్టడం ఆహ్వానించ దగ్గ పరిణామమే. ఊపిరితిత్తుల కేన్సర్, కిడ్నీలకు సంబంధించిన ఎన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువని ఎందరో వైద్యనిపుణుల అధ్యయనాల్లో తేలింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు నూట నలభైకోట్ల మంది ధూమపానంలో మునిగి తేలుతున్నారు. భారత దేశానికి సంబంధించి ఇరవైఐదు కోట్లకు పైగా రకరకాల పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీ తాగేవారే ఎక్కువ ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై, ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఇందువల్ల రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. ఈ పొగాకును పారద్రోలేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా కేంద్ర పెద్దలు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అందుకు అభినందించాల్సిందే. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. గతంలో బీడీ కట్టల మీద భయం కొల్పే పుర్రెబొమ్మ, శవం బొమ్మ ముద్రించాలని ఉత్తర్వులుజారీ చేశారు. దీంతో లక్షలాది మంది బీడీ కార్మికుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. బీడీ పరిశ్రమ నేటికీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేని సత్యం. అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకం అనిపిస్తుంది. దీంతో వారంతా సంఘటితమై ఎదురు తిరగడం, రాజకీయ ఒత్తిడిలు తోడుకావడంతో విరమించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మళ్లీ 2003లో ఒకసారి బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తూ చట్టానికి రూపకల్పన చేశారు. హోటళ్లు, ఆఫీసులు, ఇంకా ఎన్నో ఈ బహిరంగ ప్రదేశాల్లో చేర్చారు కానీ రోడ్ల విషయం విస్మరించారు. అంతేకాదు ఈ చట్టాన్ని ఎవరు అమలు చేయాలో? తదితర అంశాలు స్పష్టత లేకపోవడంతో కాగితాల్లోకే పరిమితమైపోయింది. ఇక ఇటీవల కాలంలో వీటన్నింటి కంటే అత్యంత ప్రమాదకరమైన హుక్కా కేంద్రాలు పెరిగి పోతున్నాయి. పొగాకుతోపాటు వీటిలో మత్తు మందులు కూడా కలుపుతున్నారు. పోలీసుల దాడుల్లో అప్పుడప్పుడు బయటపడుతూనే ఉన్నాయి. కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు. అయినా ఇవి ఆగడంలేదు. సిగరెట్, బీడీ తది తర వినియోగంవల్ల ఎన్ని అనారోగ్య సమస్యలు వస్తాయో హుక్కాతో అంతకు మించిన భారీ నష్టం తప్పదని ప్రపంచ ఆరోగ్యసంస్థ పదేపదే హెచ్చరిస్తున్నది. నలభై ఐదు నిమిషాల పాటు హుక్కా పీలిస్తే వంద సిగరెట్లకు సమానమని అమెరికాకు చెందిన వ్యాధి నియంత్రణ కేంద్రం చేసిన పరిశోధనలో వెల్లడయింది. సిగరెట్ తాగిన వ్యక్తి కంటే హుక్కా పీల్చిన వ్యక్తి తొమ్మిది రెట్లు ఎక్కువగా కార్బన్ మోక్సైడ్ 1.7 రెట్లు నికోటిన్ ప్రభావానికి గురవుతున్నట్లు ఆ పరిశోధనల్లో బయటపడింది. హుక్కా పీల్చడం వల్ల నోరు, ఊపిరితిత్తులు, మూత్రాశయ కేన్సర్లు, గుండెసంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. హుక్కా కేంద్రాలు ప్రస్తుతం నగరాలు, పట్టణాలను దాటి మండలాలను చేరుకుంటుండడం ఆందోళన కలిగించే అంశం. ఇంటర్మీడియేట్, డిగ్రీస్థాయి విద్యార్థులు కూడా ఈ హుక్కా కేంద్రాలకు ఆకర్షితులవుతున్నారు. భారత్‌లో హుక్కా వినియోగం గత పదేళ్లలో విపరీతంగా పెరిగినట్లు అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. హుక్కాపై నిషేధం ఉన్నా అమలు చేయడంలో త్రికరణ శుద్ధి లేకపోవడంతో విస్తరిస్తుంది. చివరకు కొంతమంది శుభకార్యాల్లో జరిపేవిందుల్లో కూడా హుక్కాను ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అంతేకానీ అమలు చేయలేని ఆచరణ సాధ్యంకాని చట్టాలుచేస్తే పెద్ద ప్రయోజనం ఉండదు. ధూమపానం విషయంలో కూడా అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.



నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.

తిరుక్కురళ్



మీలో మార్పురావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో మీకు తెలుస్తుంది.

జాకబ్ బ్రౌడీ

## ప్రజావాక్కు



### ఎస్జీటీ ఉపాధ్యాయులకు పరీక్ష విధులు వద్దు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలో అధిక భాగంస్కూళ్లలో ఒకరులేదా ఇద్దరు ఎస్జీటీ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఈ ఎస్జీటీ ఉపాధ్యాయులకు మార్చ్, ఏప్రిల్‌నెలల్లో ఇంటర్మీడియేట్ పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీలు, పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేటర్, స్పాట్ వాల్యూయేషన్ విధులు కేటాయిస్తున్నారు. అందువల్ల ప్రాథమిక పాఠశాలలు సింగిల్ టీచర్స్ స్కూల్స్ అవుతాయి. దీంతో ఆయా ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకం కలుగుతున్నది. ఇదిగమనించిన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇంటర్మీడియేట్ పరీక్షల విధుల నుంచి ఉపాధ్యాయులను తొలగించి ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకాలులేకుండా చేశారు. రాబోవు రోజుల్లో ఎస్జీటీ ఉపాధ్యాయులను పదవ తరగతి పబ్లిక్ పరీక్షల విధులకు ఉపయోగించడం వల్ల ఆయా ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకం కలుగుతుంది.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### అతని కంటే ఘనుడు

చిరంజీవి తాను స్థాపించిన ప్రజారాజ్యం పార్టీని నడిపించలేకపోయారు. ఎన్నికలలో గెలిపించలేకపోయారు. ఆ తరువాత కాంగ్రెస్‌పార్టీలో చేరి ఆపార్టీకి కూడా ఉపయోగపడలేకపోయారు. ఇక చేసేదేమీలేక రాజకీయాల నుంచి తప్పుకుని మళ్లీ సినిమాల్లో నటిస్తూ బిజి అయిపోయారు. చిరంజీవి తమ్ముడు తాను పోటీచేసిన రెండు చోట్లా దారుణంగా ఓడిపోయారు. అయితే ఏంటి? 2024 ఎన్నికలలో తన తఢాకా చూపిస్తానంటున్నారు. జగన్‌పై నిత్యం విమర్శలు చేస్తూ దూసుకుపోతున్నాడు. జగన్‌మోహన్ రెడ్డిని ఓడించడం, జనసేనను గెలిపించటమే పవన్ లక్ష్యంగా పెట్టుకుని ముందుకుసాగిపోతున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### జోలికి పోకూడదు

మత్తుపదార్థాలవాడకంతో మెదడునియంత్రణ కోల్పోతుంది. నేరాలకు పాల్పడే పరిస్థితి ఏర్పడుతుంది. ఒకసారి వినియోగించినా ప్రమాదమే. దాన్నుంచి బయటపడటం ఎవరికి సాధ్యంకాదు. మాదకద్రవ్యాలకు ఎవరూ బానిసలు కాకూడదు. బానిసలుగా మారితే జీవితాలే దుర్భరమవుతాయి. ఎవరూ వాటి జోలికి పోకూడదు.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### అధికార యావ

తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారంకోసం ఢిల్లీనుంచిబిజెపి అగ్రనేతలు, ఆ పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు ఒకరి తరువాత మరొకరు రాష్ట్రానికి క్యూకట్టారు. తమ పార్టీని గెలిపించుకోవటం కోసం ఎన్నో ప్రయత్నాలు చేశారు. టక్కుటమార గజకర్ణ, గోకర్ణ విద్యలెన్నిటినో ప్రదర్శించారు. అప్పటి బిఆర్ఎస్ సర్కార్‌ని తీవ్ర పదజాలంతో విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చేస్తోందన్న ప్రసంగాలు చేశారు. అదంతా అయిపోయింది. ఇక ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల హడావుడి మొదలయింది. ఢిల్లీ నుంచి బిజెపి అగ్రనేతలు, ఆపార్టీ ముఖ్యమంత్రులు మరొకసారి రాష్ట్రానికి రావటానికి రెడీ అవుతున్నారు. ఆ పార్టీకి చెందిన రాష్ట్ర నాయకులు చాలా రోజుల క్రితమే విజయం పేరుతో గ్రామాల్లో, నగరాల్లో పట్టణాల్లో తిరుగుతూ ప్రచారం చేసుకోవడం మొదలు పెట్టారు. ఇదే పాదయాత్రలు, బస్సు యాత్రలు, రథ యాత్రలుచేస్తూ పార్టీగెలుపు కోసంతీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### హిందీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

డిఎస్సీ ఉపాధ్యాయ నియామకాలకు కావలసిన విద్యార్థులకు సంబంధించి తెలంగాణ విద్యాశాఖ జీవో ఎంఎస్‌ను విడుదల చేసింది. ఇందులో హిందీ ఉపాధ్యాయులకు సంబంధించిన విద్యార్హతలలో హిందీకోర్సులను పేర్కొనకపోవడం వల్ల వేలాది హిందీ పండిత అభ్యర్థులు డిఎస్సీ రాయడానికి అవకాశం కోల్పోతున్నారు. వాస్తవానికి ప్రభుత్వమేహిందీ పండిత శిక్షణకు హిందీకోర్సులు అయినటువంటి విద్వాన్, ప్రవీణ, ఇతర కోర్సులను అర్హతగా పేర్కొని ఇప్పుడు వారిని అనర్హతగా పేర్కొనడం వల్ల వేలాది హిందీ అభ్యర్థులకు జీవో ఎంఎస్ శాపంగా మారింది. అందరిని డిఎస్సీ రాయడానికి అర్హులుగా పేర్కొని వారికి న్యాయం చేయాలి.

-జాకీర్ పాషా, మహబూబ్‌నగర్‌జిల్లా

### బస్సు షెల్టర్లకు పేర్లు పెట్టాలి

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న సిటీబస్సు ప్రయాణికుల కోసం నగరవ్యాప్తంగా బస్సు షెల్టర్లు ఏర్పాటు గావించబడినవి. ప్రయాణికులకు ప్రదేశం ప్రాంతం తెలియక అయోమయానికి గురి కావాల్సి వస్తుంది. ఈ షెల్టర్లకు ప్రదేశం, ప్రాంతం సూచించే పేర్లతోపాటు ఇరుపక్కల ఉన్నప్రదేశం, ప్రాంతం సూచికలు ఏర్పాటు చేస్తేచేరవలసిన గమ్యస్థానాల గురించి అవగాహన కలుగటమే కాకుండా ప్రస్తుతం ఉన్న ప్రదేశం గురించి తెలుస్తుంది.

-దండంరాజు రాంచందర్ రావు, పాతబోయినపల్లి

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పౌర సమాజమే భ్రూణహత్యలపై పోరాడాలి!

**ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన గ్లోబల్ గోల్స్‌లో ఐదవదైన లింగ సమానత్వం, మహిళా సాధికారత సాధ్యం కావాలంటే పాలకులు ఈ అమానవీయమైన పిండస్థ శిశు హత్యలనుసనేమిరా జరగకుండా అవస రమైన, చట్టపరమైన చర్యలను తీసుకోక తప్పదు. మహిళలపై వివక్ష చూపకుండా వారికిసమాన హక్కులను కల్పించినప్పుడు ఏ దేశ జిడిపిలోనైనా ఇరవైశాతం వృద్ధి సాధ్యమ వుతుందని ప్రపంచబ్యాంకు స్పష్టంగా చెప్తున్నవేళ మహిళలకు పుట్టుకలోనే సమాన హక్కులు లేకుండా చేస్తున్న భ్రూణహత్యలను నిరోధించడంతోపాటు మహిళలపై పెచ్చుమీరుతున్న అమానవీయ హింస, లైగింక దాడులను అరికట్టడానికి ప్రభుత్వాలు అన్నిచట్టపరమైన చర్యలు తీసుకోవాలి.**



డాక్టర్ నీలం సంపత్

స్త్రీ లేని మానవ జాతి జననమే లేదు. స్త్రీ లేకుండా ఈ జగానికి గమనమే లేదు. స్త్రీ లేకుండా అసలు సృష్టికి జీవమే లేదు. స్త్రీ లేకుండా అసలు సృష్టే లేదు. ప్రపంచంలో మానవ జాతి సృష్టికి మూలంగా భావించే స్త్రీ పురుషుల్లో ఒకరైన స్త్రీ సృష్టి కార్యంలో సగభాగం కాదు అంతకన్నా ఎక్కువగా మారి నవమాసాలు మోసి నూతన ప్రపంచ సృష్టిలో ప్రధాన భూమికను పోషిస్తున్న వైనం లోకవిదితమే. ఇటీవలే ప్రచురితమైన యూనిసెఫ్ నివేదిక ప్రకారం దేశంలో రోజుకు రెండువేలకుపైగా ఇల్లీగల్‌గా జరుగుతున్న గర్భస్థశిషు లింగనిర్ధారణ పరీక్షల ఫలితంగా కొనసాగుతున్న భ్రూణహత్యల నేపథ్యంలో 50 మిలియన్ల బాలికలు పిండస్థ దశలోనే ప్రాణాలు కోల్పోయి దేశ జనాభాలో చేరలేకపోతున్నారు. ఫలితంగా దేశంలో ప్రతి వెయ్యి మంది పురుషులకు 943 మంది స్త్రీలతో, స్త్రీ, పురుషుల నిష్పత్తిలో పెరుగుతున్న ఆంతర్యం అత్యంత ఆందోళన కలిగిస్తోంది. అదే మిగతా ప్రపంచ దేశాలలో వెయ్యి మంది పురుషులకు 1050మంది స్త్రీలతో అభిలషణీయమైన స్త్రీ పురుష నిష్పత్తి కొనసాగుతుండడం గమనార్హం. దీనికి కారణం పురుషాధిక్య పునాదులపై నిర్మించబడ్డ భారతీయ సమాజమే. ఆ ఆధిపత్య భావజాలమే ప్రధాన అవరోధంగా మారి బాలికల జననాన్ని అడ్డుకుంటుందనేది నిర్వివాదాంశమే. మనుధర్మస్మృతి ఆలంబనగా పుత్రులే వంశోద్ధారకులంటూ, మరణానంతరం వారు చితికి నిప్పంటిస్తేనే పుణ్యలోకాలు లభిస్తాయనీ లేనిపక్షంలో పున్నామ నరకం తప్పదనే భావజాలమొకవైపు, పెరిగి పెద్దదైనంతర్వాత పరాయి ఇంటికి వెళ్లి అక్కడే జీవితాంతం గడుపుతూ అత్తారింటి సేవకే అంకితమయ్యే స్త్రీలు, పుట్టింటికి వరకట్నం రూపంలో అప్పులకు కారణమవుతారే తప్ప కుటుంబ అభివృద్ధికి ఏమాత్రం దోహదపడరనీ, ఫలితంగా వారు కుటుంబానికి ఆస్తిగా ఏనాడూ మారరనే భావన మరోవైపు, కుటుంబాలలో బాలికల పుట్టుకతోపాటు వారి శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషణకు అడ్డొస్తున్నాయి. ఆధునిక వైద్యశాస్త్ర విజ్ఞానం పిండస్థ దశలోనే గర్భస్థ శిశువు ఆరోగ్యస్థితిని తెలుసుకోవడం కోసం చేసే స్కానింగ్ పరీక్ష అయిన ప్రి కన్సీవ్ అండ్ ప్రి నాటల్ డయాగ్నోసిస్ టెస్ట్ గర్భస్థ శిశువులకు ఆరోగ్యాన్ని ప్రసాదించే అపూర్వమైన వరంగా భావించక తప్పదు. కాని ఆచరణలో వ్యాపార దృక్పథంతో వ్యవహరిస్తూ వైద్య రంగంలో మానవీయ విలువలను సమాధి చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ వైద్యసంస్థలు, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు డబ్బుల కోసం దొడ్డిదారిన గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలను చేస్తున్న నేపథ్యంలో పరీక్షలో పిండంగా ఉన్నది బాలికేనని నిర్ధారించిన మరుక్షణమే గర్భస్రావంతో అత్యంత కిరాతకంగా భ్రూణహత్యకు గురవుతూ బాలికలపట్ల శాపంగా మారుతుందని చెప్పక తప్పదు. ఈ అత్యంత హేయమైన హత్య నిస్సహాయురాలైన స్త్రీ గర్భంలోనే జరుగుతోంది. దానికి అత్తరూపంలో ఉన్న మరో స్త్రీ ఒత్తిడే ప్రధాన కారణంగా మారుతోంది. సదరు అమానవీయ చర్యపై కనీసం ఫిర్యాదు కూడా చేసే సాహసం చేయడానికి భయపడే మరో స్త్రీ అసహాయత కూడా దీనికి తోడవుతున్న నేపథ్యంలో ముగ్గురు స్త్రీలపై ఒత్తిడితో తల్లిగర్భంలోనే గర్భస్థ శిశువులపై పురుష ప్రపంచం కొనసాగిస్తున్న పాశవికహత్యాకాండ మానవతా వాదుల గుండెల్ని చిదిమేస్తోంది. నిజానికి గర్భస్థశిశువు ఏదైనా రోగంబారినపడి దాని ఎదుగుదల ఆగినప్పుడుసదరు రుగ్మతను శోధించడం కోసం మాత్రమే స్కానింగ్ చేయాల్సి ఉంటుందని వైద్యశాస్త్ర విలువలు తెలియచేస్తున్నాయి. ఈ క్రమంలో సదరు స్కానింగ్‌లో గర్భస్థశిశు లింగనిర్ధారణచేయడానికి ససేమిరా వీల్లేదు. మెడికల్ ఎథిక్స్ ప్రకారం కూడా ఏ గైనకాలజిస్ట్‌గాని, రేడియాలజిస్ట్ కానీ స్కానింగ్ సెంటర్



గాని గర్భస్థ శిశులింగ నిర్ధారణ చేసి బాలికో లేదా బాలుడో నని తల్లిదండ్రులకు చెప్పడానికి వీల్లేదు. ఆధునిక వైద్యశాస్త్ర విజ్ఞానంలో భాగంగా గర్భస్థశిశు ఆరోగ్యస్థితిని తెలుసుకోవడం కోసం మానవ మేధస్సు కనుగొన్న వైద్యపరికరాలలో ఓ వినూత్న పరికరమే అల్ట్రాసౌండ్ స్కానింగ్ మెషిన్. తల్లిగర్భంలో పిండంగా ఉన్న గర్భస్థ శిశువులు మానవ శరీర నిర్మాణ శాస్త్రంప్రకారం ఎదుగుతున్నాయో లేదో తెలుసుకోవడంకోసం స్కానింగ్ తప్పని సరైనప్పుడు స్త్రీ వైద్యనిపుణుల రిఫరెన్స్ ప్రకారమే స్కానింగ్ సెంటర్లలో గర్భిణీస్త్రీలకు స్కానింగ్ చేయడం పరిపాటి. రోగాన్ని శాస్త్రీయమైన పద్ధతిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కనుక్కోవడంద్వారా సదరు రోగంపై మెరుగైన చికిత్సతతో పోరాడే అద్భుతమైన అవకాశాన్నిస్తున్న ఈ స్కానింగ్ మిషన్లను ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ వైద్యసంస్థలు అనివార్యంగా తమ స్కానింగ్ సెంటర్లలో నెలకొల్పక తప్పడం లేదు. కాని ఆచరణలో మాత్రం మెజారిటీ వైద్యసంస్థలు, స్కానింగ్ సెంటర్లు గర్భస్థ శిశువు ఆరోగ్యస్థితిని తెలుసుకోవడం కోసంకాకుండా తమ డబ్బుల సంపాదన కోసమే గర్భస్థ శిశువుల లింగనిర్ధారణ చేసి తల్లిదండ్రులకు తెలియచేస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని చోట్ల గర్భస్థ శిశులింగనిర్ధారణ కోసం తల్లిదండ్రులు హాస్పిటల్స్‌పై స్కానింగ్ సెంటర్లపై భౌతిక దాడులకు పాల్పడుతుండడం బాధాకరం. ఫలితంగా గర్భస్థ శిశువులు బాలికలేనని నిర్ధారణ జరిగినతక్షణమే అబార్షన్ల రూపంలో భ్రూణ హత్యలకు పూనుకుంటున్నారు. మానవజాతి మనుగడ పట్ల మహోపద్రవంగా మారిన ఈ గర్భస్థ శిశు హత్యాకాండను ఆపాలనే దృఢసంకల్పతో ప్రభుత్వం 1994లోనే ఓ సమగ్ర చట్టాన్ని రూపొందించడం జరిగింది. ఈ చట్టాన్నిఉటంకిస్తూ అన్ని హాస్పిటల్స్, స్కానింగ్ కేంద్రాల్లో ఈ చట్ట ఉల్లంఘనపై పెద్దమొత్తంలో విధించబోయే జరిమానాలు, కఠిన శిక్షలు తెలియచేస్తూ హెచ్చరికల బోర్డులు పెట్టాలని ఆదేశాల నివ్వడం గమనార్హం. కానీ స్కానింగ్‌సెంటర్ల యజమానులు చట్టాన్నియథేచ్ఛగా ఉల్లంఘించడంతోపాటు మెడికల్ ఎథిక్స్‌ను తుంగలో తొక్కుతున్నారు. గర్భస్థ శిశుదశ నుండే జెండర్ వివక్షతో పోరాడుతున్న మహిళలు తమ పెంపకంలోనూ, పోషణలోనూ కుటుంబంలో అత్యంత దురదృష్టకరమైన వివక్షకు గురైనా తిరుగులేని పోరాటపటిమతో వాటన్నింటిని తోసిరాజంటూ ఓవైపు తల్లిగా, అత్తగా కూతురుగా, కోడలుగా కుటుంబపరమైన తమ సామాజిక బాధ్యతను విజయవంతంగా నిర్వర్తిస్తూనే మరోవైపు అత్యున్నత విద్యను ఆర్జిస్తూ బ్యాంకింగ్, బీమా లాంటి సేవా రంగాలతోపాటు కార్పొరేట్ రంగంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో, రోదసీలో, క్రీడల్లో, రాజకీయ రంగంలో, పాలనా రంగంలో చివరకు సైన్యంలో సైతం అత్యున్నతస్థాయి ఉద్యోగాలు చేస్తూ పురుషులకు తామేమాత్రం తీసిపోమనే సత్యాన్ని రుజువు చేసుకుంటూ విజేతలుగా తమను తాము ఆవిష్కరించుకోవడం అభినందనీయమే. ఓవైపు సాంప్రదాయ ఉక్కు కౌగిలిలో చిక్కి విలవిల్లాడుతూ, మరోవైపు మనీఆకర్షణతో మానవీయ విలువలను సమాధి చేస్తున్న ఈ భ్రూణహత్యల తంతు ఆధునిక సమాజంలో పెట్రేగిపోవడానికి ప్రధానమైన కారణం నేటికీ మహిళలు అత్యంత హేయమైన జెండర్ వివక్షతో ద్వితీయ శ్రేణి పౌరులుగా కొనసాగుతుండడమేనని చెప్పక తప్పదు. అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా దూసుకెళ్లుతున్న మహిళలను గౌరవిస్తూ స్త్రీ పురుషుల నిష్పత్తిని అభిలషణీయమైన స్థాయికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో మహిళల కొరతతో ఒక స్త్రీతో ఒకరికంటే ఎక్కువ మంది పురుషులు వైవాహిక బంధాన్ని పంచుకునే విపత్కర పరిస్థితులు సృష్టించబడి, సంఘజీవనం విధ్వంసానికి గురయ్యే ప్రమాదం లేకపోలేదు. భ్రూణహత్యలను నిరోధించే బాధ్యత ప్రభుత్వానిదేనని భావించకుండా కుటుంబమేకేంద్ర బిందువుగా పౌర సమాజం కూడా ఈ సామాజిక రుగ్మతపై ఓ నిర్మాణాత్మకమైన పోరాటానికి పూనుకోవాల్సిందే. ఇది జరిగినప్పుడే స్త్రీపురుషుల సమానత్వంతో ఓఆదర్శ సమాజ నిర్మాణం జరుగుతుందని ప్రజలూ, ప్రజాస్వామికవాదులూ కలగంటున్నారు. మరోవైపు ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన గ్లోబల్ గోల్స్‌లో ఐదవదైన లింగ సమానత్వం, మహిళా సాధికారత సాధ్యం కావాలంటే పాలకులు ఈ అమానవీయమైన పిండస్థ శిశు హత్యలనుససేమిరా జరగకుండా అవసరమైన, చట్టపరమైన చర్యలను తీసుకోక తప్పదు. మహిళలపై వివక్ష చూపకుండా వారికిసమాన హక్కులను కల్పించినప్పుడు ఏ దేశ జిడిపిలోనైనా ఇరవైశాతం వృద్ధి సాధ్యమవుతుందని ప్రపంచబ్యాంకు స్పష్టంగా చెప్తున్నవేళ మహిళలకు పుట్టుకలోనే సమాన హక్కులు లేకుండా చేస్తున్న భ్రూణ హత్యలను నిరోధించడంతోపాటు మహిళలపై పెచ్చుమీరుతున్న అమానవీయ హింస, లైగింక దాడులను అరికట్టడానికి ప్రభుత్వాలు అన్నిచట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ●

# ఉద్యోగుల భద్రత యజమానుల బాధ్యత

డి.జె.మోహన్‌రావు

మనదేశంలో ప్రతి సంవత్సరం మార్చి నాలుగు నుండి పది వరకు జాతీయ భద్రతా వారోత్సవాలు జాతీయ భద్రతా మండలి (నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ యన్.యస్.సి) ఆధ్వర్యంలో నిర్వహించబడతాయి. కార్యాలయ భద్రత, మానవ ఆరోగ్య భద్రత, పర్యావరణ భద్రతతో సహా అన్ని రంగాల్లో భద్రతా ప్రమాణాలు గురించి అవగాహన కల్పిస్తారు. సామాజిక, పాలన ఎక్సలెన్స్‌కోసం సేఫ్టీ లీడర్‌షిప్‌పై దృష్టి పెట్టండి అనే థీమ్ ఈ సంవత్సరం తీసుకోబడింది. రాష్ట్ర ప్రభుత్వాలు, యజమానుల సంస్థలు, కార్మిక సంఘాలు, సంబంధిత సంస్థల సహకారంతో భారత ప్రభుత్వ కార్మిక, ఉపాధిమంత్రిత్వ శాఖ 1965 డిసెంబరు 11 నుండి 13 వరకు ఢిల్లీలో నిర్వహించిన పారిశ్రామిక భద్రతపై మొదటి సదస్సు ధృవీకరించింది. జాతీయ రాష్ట్ర భద్రతా మండలి ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. జాతీయ స్థాయిలో భద్రత, ఆరోగ్యం, పర్యావరణంపై స్వచ్ఛంద ఉద్యమాన్ని రూపొందించడానికి, అభివృద్ధి చేయడానికి, కొనసాగించడానికి 1966 మార్చి 4న భారత ప్రభుత్వ కార్మిక మంత్రిత్వశాఖ జాతీయభద్రతా మండలిని ఏర్పాటు చేసింది. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ఒకటైన పరిశ్రమ, ఆవిష్కరణ, మౌలిక సదుపాయాలు అనే లక్ష్యాన్ని సాధించడానికి నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రాధాన్యత ఇస్తుంది. ప్రాణ నష్టం, మానవ బాధలను నివారించడానికి, తగ్గించడానికి ఇది ప్రధానంగా అగ్నిభద్రత, విద్యుత్ భద్రత, నిర్మాణ భద్రతతో సహా భద్రతా ఆడిట్, ప్రమాద అంచనా డిజైన్, ఇంజినీరింగ్ సమస్యల అధ్యయనం అత్యవసర నిర్వహణ ప్రణాళిక, సేఫ్టీ రేటింగ్ సిస్టమ్ రంగాలలో కన్సల్టెన్సీ సేవలను అందిస్తుంది. ఒకదేశం ఆర్థికాభివృద్ధికి అక్కడ పరిశ్రమలు ఊతం ఇస్తాయి. ఒక పరిశ్రమల లేదా సంస్థలో పనిచేస్తున్న కార్మికులు లేదా ఉద్యోగులు అన్నివిధాలుగా భద్రంగా ఉంటే నాణ్యమైన ఉత్పత్తి లేదా సేవలు అందుబాటులోకి వస్తాయి. గాయాలు, ప్రమాదాలు లేని పనివాతావరణం ఉద్యోగులను ఆకర్షిస్తుంది. ఉత్పాదకతను మెరుగుపరచడానికి సురక్షితమైన పని వాతావరణాన్ని సృష్టించడం యాజమాన్యాలబాధ్యత. ఎక్కడైనా భద్రత, ముందు జాగ్రత్త చర్యలు అత్యంత ప్రాధాన్యతనిస్తాయి. ధైర్యాన్ని, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మంచి సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్వహించడానికి ఉద్యోగుల భద్రతముఖ్యం. ఇది కంపెనీ వృద్ధికి, లాభదాయకతకు దోహదంచేస్తుంది. భద్రతకు ప్రాధాన్యత ఉన్నప్పుడు ఉద్యోగి పనితీరు, కంపెనీ వృద్ధిలో బూస్ట్‌ను చూస్తాం. ఉద్యోగుల భద్రత అనేది కార్మికుల భద్రతను నిర్ధారించడానికి కార్యాలయంలో సురక్షితమైన పరికరాలు, సురక్షితమైన విధానాలను చేర్చడం ద్వారా ఉద్యోగులకు సురక్షితమైన పని వాతావరణాన్ని అందించడాన్ని సూచిస్తుంది. ఉద్యోగులకు భద్రతా విధానాలులేకపోవడం చట్టపరమైన, ఆర్థిక పరిణామాలను కలిగి ఉంటుంది. ఉద్యోగులు, యజమానులు ఇద్దరికీ సురక్షితమైన పని వాతావరణం అవసరం. కార్యాలయాల్లో భద్రతను కలిగి ఉండటం ఉద్యోగులందరి హక్కు. ●

# శాస్త్ర జ్ఞానాభివృద్ధే దేశానికి ఊపిరి



డా॥ కత్తి పద్మారావు

భారతదేశంలో శాస్త్రజ్ఞాన ఉద్యమం ఊపందుకుంది. దానికి కారణం దేశంలో పెరుగుతున్న విద్యాస్ఫూర్తి. శాస్త్రజ్ఞానాభివృద్ధి మనదేశఆర్థిక సంపదకు జీవనాడి అవుతుంది. నేడువిద్యార్థులలో శాస్త్రజ్ఞానం పట్ల ఎంతోఆసక్తి పెరుగుతుంది. భారతదేశంలో అనాదిగా భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం అభివృద్ధి చెందుతున్నాయి. భారతదేశంలో జ్ఞానం అంటే ఆధ్యాత్మికం అనుకుంటున్నారు. అది సరైన ఆలోచనకాదు. మనంమనల్ని సరిగా నిర్మించుకోవాలంటే భౌతికవాద అవగాహనే ముఖ్యమైంది. జ్ఞానేంద్రియాలకు పదును పెట్టడం అంటే మనలో ఉన్న ఒక జిజ్ఞాసను మేల్కొల్పవలసి ఉంది. ప్రతి మనిషిలో ఒక వివేచనాపరుడు ఉంటాడు. ఒక జిజ్ఞాసువు, ఒక తాత్వికుడు ఉంటాడు. ఓ కళాకారుడు, ఓ కవి, ఓ విధ్వాంసుడు ఉంటారు. వాళ్లను నిద్రలేపాలి. వారికి కావాల్సిన ఉపపత్తులు ఇవ్వగలగాల్సి ఉంది. ప్రతి తల్లితండ్రి నా కొడుకు గొప్ప ఇంజినీర్, డాక్టర్, ఐఎఎస్, ఐపిఎస్ కావాలి అనుకోవడం సహజ విషయమైతే ప్రతి మనిషిలోనూ ఉండే సహజ గుణాల గురించిఅవగాహన కలగాలంటే భారతీయ తత్వశాస్త్రంలోని చార్వాక, సాంఖ్య, జైన, బౌద్ధదర్శనాలు చదవ వలసి ఉంది. మనిషిలో ఎక్కువప్రతిభలు నిక్షిప్తమై ఉంటాయి. వాటిని బయటకు తీయకుండా క్రోధము, మాత్సర్యం, బీభత్సం, ద్విగుణాలను ఉద్దీపన చేయడంవలన వారు నేరస్తులవుతున్నారు. మరొక మనిషిని పీడించే గుణాలు వస్తున్నాయి. భారతదేశంలో శాస్త్రజ్ఞానాభివృద్ధికి విద్యార్థుల్లో ఉన్న ఆసక్తికి తగిన నిధులు కేటాయించడంలేదు. ఈ నిధులు కేటాయించడమే కాక అన్ని జిల్లా, మండల, గ్రామ, కేంద్రాలలో విజ్ఞాన మందిరాలు నిర్మించవలసిన అవసరం ఉంది. మరోపక్క కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల శాస్త్రీయ జ్ఞానానికి భిన్నంగా పాఠ్యాంశాలలో డార్విన్, పరిణామ సిద్ధాంతాన్ని తొలగించడం ఆందోళన కలిగించే విషయం. ఈ విషయంగా శాస్త్రజ్ఞానాన్ని బోధించే ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు. ఈ లక్ష్యంతోనే జాతీయ విద్యావిధానం 2020 సైతం పాఠశాల విద్యలోపాఠ్యాంశాల సవరణలు చేయవచ్చునని సూచించింది. పాఠశాల విద్యను నవీకరించడానికి జాతీయ విద్యాపరిశోధన శిక్షణమండలి ఎప్పటికప్పుడు అవసరమైన సలహాలు, సూచనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందిస్తుంది. కొవిడ్ అనంతరం విద్యార్థులపై భారాన్ని తగ్గించడానికి పాఠ్యాంశాల హేతుబద్ధీకరణ కసరత్తు జరిగింది. ఈక్రమంలో పదోతరగతి విజ్ఞానశాస్త్ర పాఠ్య పుస్తకం నుంచి చార్లెస్, డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని ఎన్‌సిఇఆర్‌టి తొలగించింది. దేశవ్యాప్తంగా ప్రముఖ వైజ్ఞానిక సంస్థలు, ఆచార్యులు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు దానిపై తమ నిరసన తెలిపారు. ఏ దేశంలో అయితే లైబ్రరీలు పరి



శోధనా కేంద్రాలు, సైన్స్‌ల్యాబ్‌లు విజ్ఞానమందిరాలు ఉంటాయో ఆ దేశంలో ఎక్కువ మంది శాస్త్రవేత్తలు తత్వవేత్తలు పరిశోధకులు ఆవిర్భవిస్తారు. ప్రపంచాన్ని మార్చే శాస్త్ర జ్ఞానాన్ని అందిస్తారు. అందుకే లండన్ మ్యూజియమ్ లైబ్రరీలోనే మార్క్స్ ప్రపంచాన్ని మార్చే సూత్రాలు అందించారు. ఇకపోతే భౌతికవాద, పరిణామవాద సిద్ధాంతాల వల్ల దేశం అభివృద్ధి చెందుతుంది. ఒక్క సౌరఇంధన శాఖలోనే ఎంతో అభివృద్ధి మనకు కనిపిస్తుంది. ఈ విషయాన్ని శాస్త్ర జ్ఞాన విశ్లేషకులు ఇలా వివరించారు. 2010 జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ 'సోలార్ మిషన్' ఆ తరువాత 'సోలార్‌ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియన్'ను స్థాపించింది. ఫలితంగా ప్రస్తుతం 61.97 వేల మెగావాట్ల సౌరవిద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నది. ఆ రంగంలోనే భారత్‌ప్రపంచంలోనే 4వ స్థానాన్ని ఆక్రమించింది. 2030నాటికి ఈ సామర్థ్యాన్ని 2.8లక్షల మెగావాట్లకు పెంచుకోవాలని సంకల్పించింది. సూర్యకాంతిని పగటిపూట ఒడిసిపట్టి, నిల్వ చేసుకొని రాత్రివేళ్లలో వాడుకోవాలి. సౌర విద్యుత్‌ను బ్యాటరీల్లో నిల్వచేసుకునే సౌలభ్యం అందుబాటులో ఉన్నా అందుకు భారీగా ఖర్చవుతోంది. ఈ సమస్యకు ప్రధాని మోడీ 2018 లో అంతర్జాతీయ సౌర కూటమి సమావేశ సందర్భంగా మేలిమి పురస్కారం సూచించారు. 'ఒకే సూర్యుడు, ఒకే ప్రపంచం, ఒకే గ్రిడ్' భావనతో దేశాలన్నీ ముందడుగు వేయాలని ఆయన ఉద్బోధించారు. ప్రపంచ దేశాలు ఎప్పుడైనా ఎక్కడైనా వాడుకునే విధంగా సౌర విద్యుత్ కేంద్రాలను అనుసంధానిస్తూ అంతర్జాతీయ విద్యుత్‌సరఫరా లైన్‌ను నిర్మించాలని ప్రధాని సూచించారు. ఇప్పటికీ ఈ విధానాన్ని 37 దేశాలు అనుసరిస్తున్నాయి. భారత్‌కు, నేపాల్, శ్రీలంక, భూటాన్, బంగ్లాదేశ్, మయన్మార్‌లతో కూడిన విద్యుత్ సరఫరా వ్యవస్థ ఉంది. కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2019లో ఏర్పాటైన ప్రత్యేక కమిటీ నివేదికను అనుసరించి 140దేశాల మధ్య సౌర విద్యుత్ పరస్పర సరఫరానిమిత్తం అంతర్జాతీయ లైన్ ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. 2021 గ్లాస్కోలో జరిగిన కాప్ 26 వాతావరణ సదస్సు సందర్భంగా ఐరోపా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, అమెరికాలతో కలిసి అంతర్జాతీయ సౌర కూటమిని మరింత ముందుకు తీసుకువెళ్లాలని భారత్ పిలుపునిచ్చింది. ప్రపంచ బ్యాంక్ సహకారంతో 'ఒకే సూర్యుడు, ఒకే ప్రపంచం, ఒకే గ్రిడ్'కోసం కార్యాచరణప్రణాళికలను ప్రకటించింది. ఆ మేరకు 2022లో జరిగిన ప్రపంచ సౌర సాంకేతిక సమ్మేళనంలో భారత్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సైన్స్ మరొక పక్క అభివృద్ధి చెందుతున్న సందర్భంలో భారతదేశంలో పర్యావరణ విప్లవానికి కూడా ఈ శాస్త్రీయ అభివృద్ధి దోహదం చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ 2017-22 మధ్య సగటు అంతర్జాతీయ పరిశోధనాభివృద్ధి 22 శాతం నుంచి అది 54 శాతం భారత్‌లో చేరింది. అల్బర్ డాడ్జర్ శాస్త్రీయ సూచీ 2023లో అగ్రశ్రేణిలో ఉన్న రెండు శాతం అగ్రశ్రేణి శాస్త్రవేత్తలలో అమెరికన్లు 4,935 మంది 2023 భారత్‌లో ప్రతి లక్షజనాభాకు 255మంది శాస్త్ర పరిశోధకులున్నారు. అమెరికాలో ఈ సంఖ్య 4,300. భారత్‌లో పరిశోధనా పత్రాల ప్రచురణ సంఖ్యపెరుగుతున్నా వాటిలో నాణ్యత మరెంతో మెరుగుపడాల్సి ఉంది. ●

# అబార్షన్ మహిళల రాజ్యాంగ హక్కు

## ఫ్రాన్స్ చరిత్రాత్మక నిర్ణయం



**పారిస్, మార్చి 5:** అబార్షన్‌ను మహిళల రాజ్యాంగ హక్కుగా నిర్ధారిస్తూ తీసుకొచ్చిన చరిత్రాత్మక బిల్లును ఫ్రాన్స్ పార్లమెంట్ ఆమోదించింది. ఉభయసభల సంయుక్త సమావేశంలో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. బిల్లుకు మద్దతుగా 780 ఓట్లు రాగా వ్యతిరేకంగా 72 ఓట్లు వచ్చాయి. ఆమోదం అనంతరం సభ్యులంతా లేచి నిలబడి కరతాళ ధ్వనులతో సంఘీభావం తెలిపారు. దీంతో ప్రపంచంలో అబార్షన్‌ను రాజ్యాంగ హక్కుగా గుర్తించిన మొదటి దేశంగా చరిత్ర సృష్టించింది. పలు వర్గాల నుంచి వ్యతిరేకించినా ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ వెనక్కి తగ్గలేదు. బిల్లు ఆమోదం పొందడంతో ఫ్రాన్స్ అంతటా సంబరాలు జరిగాయి. పారిస్ వీధుల్లో ఈఫిల్ టవర్ వద్ద సామాజిక కార్యకర్తలు 'మైబాడీ మైఛాయిస్' అనే నినాదాలు రాసి ఉంచిన ప్లకార్డులను ప్రదర్శించారు. అబార్షన్ హక్కులను ఫ్రాన్స్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున మద్దతు లభించింది. చట్టబద్ధత కోసం నిర్వహించిన ఓటింగ్‌లో 80 శాతం మంది మద్దతు తెలిపారు. మేము మహిళలందరికీ సందేశం పంపాం.. మీ శరీరం మీదే.. ఎవరూ మిమ్మల్ని నిర్ణయించలేరు అని ఓటింగ్‌కు ముందు ఫ్రాన్స్ ప్రధాని గాబ్రియేల్ అట్టల్ అన్నారు. అబార్షన్ హక్కు కోసం 1974 నుంచి ఫ్రాన్స్‌లో మహిళలు పోరాడుతున్నారు. కానీ, దీనిపై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. కానీ, 2022లో అమెరికా సుప్రీంకోర్టు అబార్షన్‌ను రాజ్యాంగ హక్కుగా గుర్తిస్తూ ఇచ్చిన తీర్పు చట్టం చేయడంలో ఫ్రాన్స్‌కు మార్గదర్శకంగా నిలిచింది. ఈ హక్కు అమెరికాలో వెనక్కి తగ్గింది. కాబట్టి ఫ్రాన్స్ ఈ ప్రమాదం నుంచి మినహాయింపు ఇచ్చిందని ఆలోచించడానికి మాకు ఏమీ అధికారం ఇవ్వలేదు అని హక్కుల సంస్థ ఫౌండేషన్ డెస్ ఫెమ్మెస్ ఛైర్మన్ వ్యాఖ్యానించారు. ప్రైవాదిగా, మహిళగా కూడా చాలా ఉద్వేగంగా ఉందని స్త్రీమని అన్నారు. ఫ్రాన్స్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 34లో అబార్షన్‌ను ఆశ్రయించడానికి మహిళకు హామీ ఇచ్చే స్వేచ్ఛ ఉన్న పరిస్థితులను చట్టం నిర్ణయిస్తుంది పార్లమెంట్ ఆమోదించిన బిల్లులో పొందుపరిచారు. ఫ్రాన్స్ ముందంజలో ఉంది అని మెక్రాన్ సెంట్రిస్ట్ పార్టీకి చెందిన పార్లమెంటు దిగువ సభ స్పీకర్ యేల్ బ్రాన్ పివెట్ అన్నారు. దేశంలో అబార్షన్ హక్కుకు పెద్ద ఎత్తున మద్దతు ఉన్నందున రాజకీయ లబ్ది కోసం మెక్రాన్ దీనిని వాడుకుంటున్నారని అతివాద నేత మెరైన్ లే పెన్ అన్నారు. మేము రాజ్యాంగంలో చేర్చడానికి ఓటు వేస్తాం ఎందుకంటే దానితో మాకు ఎటువంటి సమస్య లేదు. అయితే దీనిని చారిత్రాత్మక చర్య అని పిలవడం అతిశయోక్తి. ఎందుకంటే ఫ్రాన్స్‌లో అబార్షన్ హక్కును ఎవరూ ప్రమాదంలో పడేయరు అని వ్యాఖ్యానించారు.




## పాక్, అఫ్గాన్‌లో హిమపాతం
# డజన్ల సంఖ్యలో మృతులు

**ఇస్లామాబాద్, మార్చి 5:** పాకిస్థాన్‌లో ఇటీవల కురిసిన మంచువాన డజన్ల సంఖ్యలో ప్రజల ప్రాణాలను బలిగొన్నాయి. ఈఘటనలో మృతుల సంఖ్య 36కి చేరింది. మరో 43మంది గాయపడ్డారని డాన్ పత్రిక పేర్కొంది. మృతుల్లో 22 మంది వరకు చిన్నారులున్నారు. చాలా మంది మంచు పెళ్లల కింద చిక్కుకుపోయి చనిపోయినట్లు అధికారులు వెలుతున్నారు. సాధారణంగా మార్చిలో పాక్ మార్చిలో పాక్ పశ్చిమ, ఉత్తర భాగాల్లో వేడి ఉష్ణోగ్రత అధికంగా ఉంటుంది. పర్యావరణ మార్పుల్లో భాగంగానే ఇలా జరిగినట్లు వాతావరణ శాఖ మాజీ డైరెక్టర్ జనరల్ ముస్తాక్ అలీషా వెల్లడించారు. కొన్ని క్షణాలపాటు వడగళ్ల వాన పడటం, సాధారణమే.కానీ, ఈసారి 30 నిమిషాల పాటు అది కొనసాగడం ఆశ్చర్యకరంగా ఉందని పేర్కొన్నారు. బజార్, మలనకండ్, స్వాత్,ఖైబర్, పెషా వర్, లక్కీ మర్వాత్,చిత్రాల్,మర్దాన్ ప్రాంతాల్లో దీని తీవ్రత నమోదైంది. బజార్‌లో అధికారులు నష్టాన్ని అంచనా వేసే కార్యక్రమం మొదలు పెట్టారు. గత 25 ఏళ్లలో ఖైబర్ ప్రాంతంలో ఒక్కసారి మాత్రమే హిమపాతం చూశామని స్థానికులు చెబుతున్నారు. తాజాగా గడగళ్ల వానకారణంగా ఖైబర్, బోచిస్తాన్ ప్రావిన్సుల్లో 150ఇళ్లు ధ్వంసం కాగా.. దాదాపు 500 గృహాలు పాక్షికంగా దెబ్బ తిన్నాయి. ఇక్కడ కొన్ని జిల్లాకు విద్యుత్తు సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఇక అఫ్గానిస్థాన్‌లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అక్కడ 39మంది మరణించగా మరో 30 మంది గాయపడినట్లు సమాచారం. దీనిపై అక్కడి ప్రతిస్పందన నిర్వహణశాఖ ప్రతినిధి జనాన్ సయిక్ మాట్లాడుతూ 637 ఇళ్లు కూలిపోగా .. 14,000 పశువులు మరణించాయన్నారు. 2022లో పాకిస్థాన్‌లోని ప్రముఖ హిల్‌స్టేషన్ ముర్రేలో భారీగా మంచు కురిసిన 22మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ప్రాంతాన్ని ఒక్క రాత్రిలోనే నాలుగు అడుగుల మేర మంచు దుప్పటి కప్పేసింది.

# జ్ఞానవాపిలో శివలింగానికి పూజలపై 8 వారాల్లో తేల్చండి

## అలహాబాద్ హైకోర్టు



**లక్నో, మార్చి 5:** జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో మే 2022న గుర్తించిన శివలింగానికి పూజలు విషయంలో ఎనిమిది వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని వారణాసి జిల్లా కోర్టును అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. వారణాసిలోని కాశీ విశ్వనాథుడి ఆలయానికి సమీపంలోని జ్ఞానవాపి మసీదును హిందూ ఆలయంపై నిర్మించినట్లు ఇటీవల ఆర్కియాలాజికల్ సర్వే నివేదిక స్పష్టం చేసిన విషయం తెలిసిందే. మసీదు వాజుఖానాలో శివలింగం ఆకారం బయటపడటంతో దానికి పూజలు నిర్వహించేందుకు అనుమతించాలని హిందూ పక్షాలు కోర్టును ఆశ్రయించాయి. భోగం, ప్రసాదం, శయనహారతి, మంగళహారతి, దుగ్ధ అభిషేకం, దండలు వేయడం, కీర్తనలతో సహా శివలింగాన్ని ఆరాధించడంలో అంజుమన్ ఇంతేజామియా మసీదు జోక్యం చేసుకోకుండా నిరోధించడంపై శాశ్వత నిషేధం విధించాలని కోరుతూ వారణాసి సివిల్ జడ్జి ముందు వివేక్ సోని, మరో వ్యక్తి పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ 2022 నుంచి పెండింగ్‌లో ఉందని, విచారణను త్వరగా పూర్తి చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఇరువురూ అలహాబాద్ హైకోర్టుకు వెళ్లారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ మనీశ్‌కుమార్ నిగమ్ ఉత్తర్వులు వెలువరించారు. ఇక జ్ఞానవాపి మసీదును నిర్మించడానికి ముందు అక్కడ ఒక హిందూ దేవాలయం ఉండేదని ఆ ప్రాంగణంలో సర్వే నిర్వహించాలని నిరుడు జులైలో వారణాసి జిల్లా కోర్టు ఎఎస్‌ఐను ఆదేశించింది. దీంతో నాలుగు నెలల పాటు శాస్త్రీయంగా అధ్యయనం చేసి పురాతన శిథిలాలు, కళాఖండాలు, శాసనాలు, శిల్పాలు వంటి వాటిని పరిశీలించి ఎఎస్‌ఐ నివేదిక తయారు చేసింది. వీటన్నింటిని పరిశీలించిన తర్వాత ప్రస్తుతం ఉన్న నిర్మాణానికి ముందు హిందూ ఆలయం ఉండేదని తేలిగ్గానే నిర్ధారించవచ్చని నివేదికలో పేర్కొంది.

# డికె శివకుమార్‌కు సుప్రీం కోర్టులో ఊరట

## అక్రమాస్తుల కేసు



**బెంగళూరు, మార్చి 5:** లోక్‌సభ ఎన్నికలకు ముందు కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు భారీ ఊరట లభించింది. ఆయనపై 2018లో నమోదైన మనీ లాండరింగ్ కేసును సుప్రీం కోర్టు కొట్టి వేసింది. పన్ను ఎగవేత, హవాలా లావాదేవీల ఆరోపణల ఆరోపణలతో ఆయనపై మోపిన అభియోగాలు మనీలాండరింగ్ నిరోధక చట్టం నిబంధనలకు అనుగుణంగా లేవని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి సెప్టెంబర్ 2019లో డీకేను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ సీనియర్ నేత డీకే. శివకుమార్‌తోపాటు ఆయన సన్నిహితుల నివాసాలపై 2017లో ఆదాయ పన్ను శాఖ దాడులు జరిపింది. దేశవ్యాప్తంగా చేసిన ఆ దాడుల్లో భారీ నగదు ఐటీ శాఖ గుర్తించింది. దీంతో రంగంలోకి దిగిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయనపై కేసు నమోదు చేసింది. ఈ క్రమంలో ఈడీ ఇచ్చిన సమన్లు కొట్టి వేయాలని కోరుతూ కర్ణాటక హైకోర్టును డీకే ఆశ్రయించారు. అక్కడ ఆయనకు ఊరట లభించ పోవడంతో 2019లో సుప్రీం కోర్టు తలుపు తట్టారు. ఈ కేసును విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం.. రికవరీ చేసిన నగదు మనీ లాండరింగ్‌కు సంబంధించిందని నిరూపించడంలో దర్యాప్తు సంస్థ విఫలమైందని పేర్కొంటూ ఈ కేసులను కొట్టివేసింది. ఈ కేసును ఈడీ విచారణ చేస్తోన్న సమయంలోనే డీకే ఎఫ్‌ఐఆర్ నమోదు చేసేందుకు అనుమతించాలని కోరుతూ సీబీఐ గతంలో కర్ణాక ప్రభుత్వాన్ని కోరింది. అందుకు అప్పటి ప్రభుత్వం సమ్మతి తెలిపింది. అయితే, ఇటీవల ఏర్పడిన కర్ణాటక ప్రభుత్వం ఈ కేసునుసీబీఐకి అప్పగించే నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. ఇలా తనపై నమోదైన కేసుపై గతంలో పలుమార్లు స్పందించిన శివకుమార్ తప్పుడు అభియోగం మోపారని, ఇది బీజేపీ ప్రతీకారరాజకీయాల్లో భాగమేనని ఆరోపించారు.



## గాల్లో ఢీ కొన్న రెండు విమానాలు
# ఇద్దరు మృతి

**కెన్యా,మార్చి 5:** రెండు విమానాలు గాల్లో ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందారు. కెన్యాలోని నైరోబీ జాతీయ పార్కు గగనతలంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం సఫారీలింక్ ఏవియేషన్‌కు చెందిన ఫ్లైట్‌లో ఐదుగురు సిబ్బంది సహా 44 మందితో మంగళవారం ఉదయం నైరోబీలోని విల్సన్ ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ తీసుకుంది. అప్పటికే అక్కడి నుంచి బయేల్దేరిన ఓ చిన్నపాటి శిక్షణ విమానం గాల్లో చక్కర్లు కొడుతుంది. ఈ క్రమంలో నైరోబీ జాతీయ పార్కు గగనతంలో ఉన్నశిక్షణ విమానాన్ని మరొకటి వచ్చి ఢీ కొన్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో చిన్న విమానం నేల కూలగా.. ందులోని ఇద్దరు పైలట్లు మృతిచెందినట్లు చెప్పారు. టేకాఫ్ అయిన కొద్ది సేపటికే భారీ శబ్దం వినిపించింది. దీంతో సిబ్బంది వెంటనే ఫ్లైట్‌నువెనక్కి మళ్లించింది. సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు'అని సఫారీలింక్ తెలిపింది. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# షాజహాన్ షేక్‌ను సీబీఐకి అప్పగించండి
## బెంగాల్ పోలీసులకు హైకోర్టు ఆదేశాలు!

**కలకత్తా, మార్చి 5:** సందేశ్‌ఖాలీ వివాదరంలో బెంగాల్ పోలీసులు అరెస్టు చేసిన టీఎంసీ నేత షాజహాన్‌షేక్‌ను సీబీఐ తన కస్టడీలోకి తీసుకోనుంది. సందేశ్‌ఖాలీలో ఇటీవల ఈడీ అధికారులపై జరిగిన దాడి కేసును కలకత్తా హైకోర్టు కేంద్ర దర్యాప్తు సంస్థ బదిలీ చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తృణమూల్ కాంగ్రెస్ బలమైన నాయకుడు షాజహాన్ షేక్‌ను సీబీఐ కస్టడీకి అప్పగించాలని బెంగాల్ పోలీసులు న్యాయస్థానం ఆదేశించింది. 'రేషన్ బియ్యం కుంభకోణం కేసుల్లో నిందితుడిగా ఉన్న షాజహాన్ షేక్ ఇంట్లో తనిఖీల కోసం వెళ్లన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బృందంపై ఆయన అనుచరులు జనవరి 5న దాడి చేసిన విషయం తెలిసిందే ఈ ఘటన తర్వాత ఆయన పరారయ్యారు. ఈ క్రమంలో షాజహాన్‌పై అత్యాచార ఆరోపణలు చేస్తూ సందేశ్‌ఖాలీ మహిళలు చేసిన ఆందోళన దుమారం రేపింది. తీవ్ర వివాదస్పదంగా మారిన ఈ



కేసును హైకోర్టు తీవ్రంగా పరిగణించడంలో చివరకు ఫిబ్రవరి 29న ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. అయతే, ఈడీ అధికారులపై షాజహాన్ అనుచరులు జరిపిన దాడి కేసులో దర్యాప్తు నిమిత్తం సీబీఐ, రాష్ట్ర పోలీసుల సంయుక్త సిట్‌ను ఏర్పాటు చేయాలని హైకోర్టు జనవరి 17న తీర్పు నిచ్చింది. దీన్ని సవాల్‌చేస్తూ ఈ బెంగాల్ ప్రభుత్వం విడివిడిగా పిటిషన్లు ఇవ్వాలని టీఎంసీ సర్కారు అభ్యర్థించింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన కలకత్తా హైకోర్టు.. సీబీఐకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన సీఎం నితీష్‌కుమార్

**పాట్నా,మార్చి 5:** ఎమ్మెల్సే ఎన్నికల నేపథ్యంలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తన నామినేషన్‌ను ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల అధికారికి మంగళవారం సమర్పించాడు. ఈ ఏడాది మే తొలివారంలో నితీష్‌కుమార్ ఎమ్మెల్సీ పదవీ కాలం ముగియనుంది. ఎన్డీయేకు చెందిన పలువురు నేతలు హాజరయ్యారు. వారిలో రబ్రీదేవి, సయ్యద్ షానవాజ్, జేడీయూకు చెందిన ఖలీద్, మంగళ్ పాండే, రామ్ చంద్ర పుర్వే,రామేశ్వర్ మహతో,సంజయ్ పాశ్వాన్ పేర్వే,అన్వర్,జితిన్ రామ్ మాంఝీ కుమారుడు సంతోష్ సుమన్ సైతం శాసన మండలికి నామినేషన్లు దాఖలు చేశారు. వీరిపదవీకాలం మే నెలలో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు నోటిఫికేషన్ వెలువడింది. ఈనెల 11వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీ మార్చి 14 మార్చి 21వ తేదీన ఉదయం నుంచి 9నుంచి సాయంత్రం 4గం.వకు ఓటింగ్ జరగనుంది. అదే రోజు ఫలితాలు వెల్లడిస్తారు.





## 'ఎన్నికలు రావచ్చు, పోవచ్చు' మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు

**కోల్‌కతా, మార్చి 5:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్రంలో తమ పార్టీ ఆధిపత్యాన్ని గురించి వివరిస్తూ ఎన్నికలు రావచ్చు, పోవచ్చు కానీ తృణమూల్ కాంగ్రెస్ మాత్రం అధికారాన్ని కొనసాగిసునతందని ఉద్ఘాటించారు. తూర్పు మేదినీపూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మమతా బెనర్జీ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా రాష్ట్రంలో తృణమూల్ కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల ముందు నినాదాలు చేసే వారు కూడా రాష్ట్రంలో తృణమూల్ కాంగ్రెస్ తప్పకుండా అధికారంలో కొనసాగుతుందని గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఢిల్లీ నుంచి కొందరు వస్తుంటారు, ఎన్నికల తరువాత మళ్లీ కనిపించరని, ఎవరైనా చనిపోయినా రారు అని బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని మమతా బెనర్జీ టార్గెట్ చేస్తూ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా లోక్‌సభ ఎన్నిలకు ముందు తృణమూల్ కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది, ఆ పార్టీ సీనియర్ నాయకుడు రాయ్ తన పదవికి, పార్టీకి రాజీనామా చేశాడు. పార్టీలో తనకు గౌరవం లేదని భావించి రాజీనామా చేసినట్లు రాయ్ స్పష్టం చేశారు.

# భారత్ ఎప్పటికి మిత్రదేశమే మరోసారి ప్రకటించిన రష్యా



**మాస్కో, మార్చి 5:** భారత్ ఎప్పటికీ తమ చిరకాల మిత్రదేశమేనని రష్యా మరోసారి ప్రకటించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యా చమురు కొనుగోలుఅంశంలో యూరోప్ నేతల నుంచి వచ్చిన విమర్శలను భారత్ తిప్పికొట్టిన తీరును గుర్తుచేసింది. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ భారత్ సమర్థతను ప్రశంసించారు. సోచిలో జరిగిన వరల్డ్ యూత్ ఫోరమ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిగిన ప్రశ్నలకు లావ్రోవ్ బదులిచ్చారు. రెండేళ్లుగా ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం సాగిస్తోంది. ఈ నేపథ్యంలో నాడు యూరోప్ దేశాలు రష్యాపై పలు ఆంక్షలు విధించాయి. ఏ దేశం కూడా రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకూడదంటూ ప్రకటించాయి. అయినప్పటికీ రష్యాతో భారత్ చమురు కొనుగోళ్లను కొనసాగించింది. ఈ అంశంపై తలెత్తిన ప్రశ్నకు లావ్రోవ్ స్పందించారు. 'యుద్ధసమయంలో ఐక్యరాజ్యసమితి లో జరిగిన సమావేశంలో నా స్నేహితుడు, భారత విదేశాంగ మంత్రి సుబ్రమణ్యం జైశంకర్ ప్రసంగించారు. రష్యా నుంచి చమురు కొను గోళ్లను ఎందుకు ప్రారంభించారని పశ్చిమ దేశ నేతలంతా ఆయన్ను ప్రశ్నించారు. 'మీ పని మీరు చూసుకోండి' అంటూ అక్కడున్న వారికి జైశంకర్ సూచించారు. ఇక అప్పటి నుంచి పాశ్చాత దేశాలు సైతం రష్యానుంచి చమురు కొనుగోలును ప్రారంభించాయి. ఇది జాతీయ గౌరవం' అంటూ లావ్రోవ్ గుర్తుచేసుకున్నారు. మాస్కో దండయాత్ర కారణంగా తలెత్తిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలవేళ భారత్ చమురు దిగుమతి చేసుకోవడం రష్యాకు అనుకూల అంశం. 2022-2023 మధ్య రోజుకు 1.27 మిలియన్ బ్యారెళ్ల చమురు దిగుమతులు జరిగాయి. భారత్‌కు అప్పటివరకు గల్ఫ్‌దేశాల నుంచి చమురు దిగుమతులు ఉండగా వాటిని అధిగమించి రష్యా అతిపెద్ద ఎగుమతిదారుగా నిలిచింది.

## గగనతలంలో మహిళకు పురిటినొప్పులు..
# డెలివరీ చేసిన పైలట్

**వాషింగ్టన్, మార్చి 5:** విమానంలో పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ మహిళకు పైలట్ విజయవంతంగా డెలివరీ చేశాడు. ఈ అనూహ్య ఘటన వీట్‌జెట్‌కు చెందిన విమానంలో చోటు చేసుకొంది. తైవాన్ నుంచి బ్యాంకాంక్‌కు బయలుదేరిన విమానంలో ఒక గర్భిణి కూడా ఉన్నారు. టేకాఫ్ అయిన కాసేపటికి ఆమెకు పురిటి నొప్పులు మొదలయ్యాయి. బాత్‌రూంలో ఆమెను చూసిన సిబ్బంది విషయాన్ని పైలట్ జాకరిన్‌కు తెలియచేశారు. ల్యాండింగ్‌కు ఇంకా సమయం ఉండడంతో డెలివరీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. సమయానికి విమానంలో వైద్యులు కూడా లేకపోవడంతో పైలట్ తల్లి బిడ్డలను కాపాడే ప్రయత్నం చేశాడు. ముందుగా తన బాధ్యతలను కో-పైలట్‌కు అప్పగించాడు. సెల్‌ఫోన్‌ద్వారా వైద్యులను సంప్రదించిన పైలట్ వారి సూచనలతో పురుడు పోశాడు. పైలట్ చర్యను తోటి ప్రయాణికులంతా ప్రశంసించారు. విమానంలో జన్మించిన ఈ చిన్నారికి సిబ్బంది ముద్దుగా 'స్కై' అని పేరు పెట్టారు. ల్యాండింగ్ అనంతరం తల్లిబిడ్డలను వైద్య సిబ్బంది పరీక్షించి ఆరోగ్యంగాఉన్నట్లు తెలిపారు. 28 యేళ్లగా పైలట్‌గా వ్యవహరిస్తున్న జాకరిన్ గతంలో ఎప్పుడు ఈ పరిస్థితిని ఎదుర్కోలేదని తెలిపాడు.

## ఎన్నికల ప్రక్రియపై ఐక్యరాజ్యసమితిలో వ్యాఖ్యలు..
# ధీటుగా బదులిచ్చిన భారత్

**న్యూఢిల్లీ, మార్చి 5:** కొద్దివారాల్లో మనదేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల ప్రక్రియపై ఐక్యరాజ్యసమితి మానవహక్కుల విభాగం అధిపతి చేసిన వ్యాఖ్యలపై భారత్ దీటుగా బదులిచ్చింది. అది అసంబద్ధ ఆందోళన




అని వ్యాఖ్యానించింది. జెనీవాలో జరిగిన మానవ హక్కుల మండలి 55వ సమావేశంలో మానవ హక్కుల విభాగం అధిపతి వోకర్ టర్క్ మాట్లాడుతూ, మైనార్టీలపై వివక్ష, మానవ హక్కుల పరిరక్షకులు, పాత్రికేయులపై పరిమితులు, విమర్శకుల లక్ష్యంగా దాడి ఘటనలు పెరుగుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై జెనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో శాశ్వత రాయబారి అరిందమ్ బాగ్చి స్పందించారు. 'ఈ ఆందోళనలు అసంబద్ధమైనవి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశ వాస్తవికతను ప్రతిబింబించడం లేదు. ప్రజాస్వామ్యంలో వాదనలు సహజమే. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు మా అనుభవాల నుంచి నేర్చుకోవాలని, అనుకరించాలని కోరుకుంటున్నాయి. భారత ప్రజలు తమ ఆకాంక్షలకు అనుగుణంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. గతంలో మాదిరిగానే ఈ ప్రక్రియ జరుగుతుండడంలో ఎలాంటి అనుమానాలుఅక్కర్లేదు'అని బాగ్చి వెల్లడించారు.

## ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై భారత్ కీలక నిర్ణయం
# ఇరు ప్రాంతాల పరిష్కారానికి మద్దతు ఇస్తాం

**జెరూసలేం, మార్చి 5:** గాజాలో ఇజ్రాయెల్, హమాస్ మధ్య దాగదాపు ఐదు నెలలుగా వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు ప్రాంతాల పరిష్కారానికి తమ మద్దతు ఇస్తామని భారత్ వెల్లడించింది. ఐదు నెలలుగా కొనసాగుతున్న యుద్దాన్ని ఆపేందుకు అనేక దేశాలు ప్రయత్నిస్తున్నాయి. అందుకోసం కొత్త ప్రతిపాదనలు తీసుకొస్తున్నాయి. అయితే పరిస్థితి మాత్రం ఇంకా మెరుగుపడలేదు. ఈ క్రమంలోనే భారతదేశం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు ప్రాంతాల పరిష్కారానికి మద్దతు ఇవ్వడానికి భారత్ కట్టుబడి ఉందని ఐరాస (యుఎన్‌ఒ)లో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ పేర్కొన్నారు. వీటో వినియోగంపై సోమవారం జరిగిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో కాంబోజ్ ఈ మేరకు వెల్లడించారు. ఈ వివాదంపై భారతదేశం వైఖరి స్పష్టంగా ఉందని చెప్పారు. రెండు పక్షాల మధ్య ప్రత్యక్ష, అర్థవంతమైన చర్చల ద్వారా మాత్రమే శాశ్వత శాంతి లభిస్తుందని ఆమె అన్నారు. ఇజ్రాయెల్ భద్రతా అవసరాలను గౌరవిస్తూ సురక్షితమైన సరిహద్దులలో స్వతంత్ర దేశంలో పాలస్తీనా ప్రజలు స్వేచ్ఛగా జీవించగలిగే రెండు రాష్ట్రాల పరిష్కారానికి మద్దతు ఇవ్వడానికి భారతదేశం కట్టుబడివ ఉందని వెల్లడించారు.




ఈ సందర్భంగా ఉద్రిక్తతలను తగ్గించాలని భారత శాశ్వత రాయబారి అభ్యర్థించారు. శాశ్వత పరిష్కారం చేసుకునేందుకు హింసను మానుకోవాలని, బందీలందరినీ విడుదల చేయాలని కోరారు. రెచ్చగొట్టే చర్యలను నివారించాలని, ప్రత్యక్ష శాంతి చర్చలను త్వరగా పునఃప్రారంభించేలా కృషి చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నామని రుచిరా కాంబోజ్ అన్నారు. అంతేకాదు ఈ ఘర్షణలో పౌరులు మరణించడాన్ని తాముతీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. హింస, శత్రుత్వం మరింత పెరగకుండా నిరోధించడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా అన్నారు. ఎలాంటి ఘర్షణ జరిగినా సామాన్యుల ప్రాణాలను కాపాడటం ముఖ్యమని గుర్తు చేశారు. గాజాలో ఇజ్రాయెల్, హమాస్ మధ్య దాదాపు ఐదు నెలలుగా వివాదం కొనసాగుతోంది. గత అక్టోబరు 7న దక్షిన ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి తర్వాత మొదలైన యుద్ధంలో 30 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

# హైకోర్టు జడ్జి రాజీనామా..ఇక రాజకీయాల్లోకి!

**కోల్‌కత్తా, మార్చి 5:** కోల్‌కత్తా హైకోర్టు న్యాయమూర్తి పోస్టుకు జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్ రాజీనామా చేశారు. తన రాజీనామాను రాష్ట్రపతికి పంపించానని వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలుస్తానని చెప్పారు. జస్టిస్ గంగోపాధ్యాయ్ చివరి పనిరోజు సోమవారంతో ముగిసింది. పశ్చిమ బెంగాల్‌లో విద్యారంగానికి సంబంధించి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్ ఇటీవల ఇచ్చిన పలు తీర్పులు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యాయి. ముఖ్యంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణపై విచారణ జరపాలంటూ సిబిఐ, ఇడిలను ఆదేశించారు. ఆయన తీర్పులపై అధికార పార్టీ నేతల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనట్లు వార్తలు వినిపించాయి. 2018 మే నెలలో కోల్‌కత్తా హైకోర్టు అదనపు జడ్జిగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్, 2020 జులైలో శాశ్వత జడ్జిగా పదోన్నతి పొందారు. ఈ యేడాది చివర్లో పదవీ విరమణ ఉన్నపటికీ ముందస్తుగానే రాజీనామా చేస్తున్నట్లు రెండు రోజుల క్రితమే ప్రకటించారు.

దీంతో ఆయన ప్రత్యక్ష రాజకీయా ల్లోకి రానున్నారనే కథనాలు వెలువడ్డాయి. ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం.

# కర్ణాటక సిఎం, డిప్యూటీలకు బాంబు బెదరింపు మెయిల్!

**బెంగళూరు, మార్చి 5:** కర్ణాటక ప్రభుత్వానికి బాంబు బెదరింపుమెయిల్ వచ్చింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోమవారం షాహిద్‌ఖాన్ అనే వ్యక్తి పేరుతో మెయిల్ వచ్చినట్లు తెలిపారు. రామేశ్వరం కేఫ్ ఘటన మరువకముందే బాంబు బెదరింపులు రావడంపై పోలీసుశాఖ అప్రమత్తమైంది. శనివారంమధ్యాహ్నం2.48గంటలకు బెంగళూరు లోని రద్దీప్రాంతాలురెస్టారెంట్లు,దేవాలయాలు, బస్సులు, రైళ్లలో పేలుళ్లు జరుగుతాయని హెచ్చరించినట్లు సమాచారం. సిఎం సిద్ధ రామయ్య, డిప్యూటీసిఎం డికె శివకుమార్, హోంమంత్రి, నగరపోలీస్ కమిషనర్‌లను లక్ష్యంగా చేసుకున్నట్లుఅందులో పేర్కొన్నారు. బాంబుపేలుళ్లకు పాల్పడకుండా ఉండేందుకు 2.5మిలియన్ డాలర్లు చెల్లించాలని డిమాండ్ చేసినట్లు వెల్లడించారు.

# జర్నలిస్టులంతా ఎప్పటికీ ప్రతిపక్షమే



పొత్తూరి వెంకటేశ్వరరావు స్మారక ఉత్తమ పాత్రికేయ పురస్కారంతో ఎస్.వెంకట నారాయణను సత్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, కె.ఆర్.మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు

## పురస్కారోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### పాత్రికేయ దిగ్గజం, పొత్తూరి వెంకటేశ్వరరావు స్మారక ఉత్తమ పాత్రికేయ పురస్కారం సీనియర్ జర్నలిస్టు ఎస్.వెంకట్ నారాయణకు ప్రదానం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మార్చి 5, ప్రభాతవార్త :** రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ రాజకీయాలను, స్థితిగతులను గమనిస్తూ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాలు తీసుకొనే నిర్ణయాలను నిశితంగా పరిశీలించి, పరిశోధనాత్మక వార్తలు వ్రాసిన ప్రముఖ పాత్రికేయులున్నారని, అయితే జర్నలిస్టులనే వాళ్లు ఎప్పుడూ ప్రతిపక్షమేనని చెప్పగలనని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. రాజకీయ నాయకులంతా ఎప్పుడూ మోర్ పవర్ అంటాం.... జర్నలిస్టులు మోర్ ఫ్రీడమ్ అంటారని చమత్కరించారు. ప్రజల సమస్యలను లేవనెత్తి వాటిని పరిష్కరించడానికి చేసే ప్రయత్నం ఒక్క జర్నలిజంలోనే అవకాశముంటుందని చెప్పారు. పరిశోధనాత్మక జర్నలిజం వల్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూలిన సందర్భాలు, పెద్దనాయకులని చెప్పుకునేవారిపై చర్యలకు అవకాశమూ జర్నలిస్టుల ద్వారానే జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు, పత్రికలు, ప్రసార సాధనాలకు స్వేచ్ఛనివ్వాలని, వారు లేవత్తిన అంశాలు, సమస్యలను పరిష్కరించాలన్న ఆలోచనల్ని పరిపాలనలో తప్పకుండా పరిగణనలోకి తీసుకొని మంత్రివర్గం ముందుకుపోతుందని స్పష్టం చేశారు. వివిధరంగాల్లో జాతీయస్థాయిలో తెలుగువారి ప్రాధాన్యం తగ్గుతోందని, ఇది పొంచివున్న ప్రమాదకర పరిణామమని, ముఖ్యంగా జాతీయస్థాయిలో తెలుగు వారి పాత్ర పెరగాల్సిన అవసరమెంతో ఉందని నొక్కివక్కాణించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వివిధరంగాల్లో నైపుణ్యం, తెలుగుప్రజల గౌరవాన్ని పెంపొందించి ఢిల్లీపై ప్రభావితం చూపించే వారిని ప్రోత్సహించే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.

పొత్తూరి వెంకటేశ్వరరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మంగళవారం రాత్రి డా. ఓలేటి పార్వతీశం నేతృత్వంలో సీనియర్ సంపాదకుడు కె.రామచంద్రమూర్తి, పాశం యాదగిరిల నిర్వహణలో జరిగిన పొత్తూరి వెంకటేశ్వరరావు స్మారక ఉత్తమ పాత్రికేయ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, విశిష్ట అతిథి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, గౌరవ అతిథులు తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ సంపాదకుడు కె.శ్రీనివాస్, ప్రొఫెసర్ హరగోపాల్, పొత్తూరి తనయులు తదితరులతో కలిసి పొత్తూరి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జ్యోతిప్రకాశనం చేసి ఘననివాళులర్పించారు. అనంతరం ప్రముఖ పాత్రికేయుడు డాక్టర్ వెంకట్ నారాయణను ఘనంగా సత్కరించి పొత్తూరి వెంకటేశ్వరరావు స్మారక ఉత్తమ పాత్రికేయ పురస్కారాన్ని ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు.

కె.రామచంద్రమూర్తి స్వాగతోపన్యాసంలో పొత్తూరి వెంకటేశ్వరరావు పాత్రికేయ దిగ్గజాల్లో ఆఖరివారని, పురాణం సుబ్రహ్మణ్యశర్మ సంపాదకుల గురించి వివరిస్తూ ధోవతి, లాల్చి, ఖండువా కప్పుకుని వచ్చిన చివరివాడు పొత్తూరి అన్నవిషయాన్ని గుర్తుచేశారు. పొత్తూరి పత్రికా ప్రపంచాన్ని శాసించారని, విలువలకోసం నిలబడ్డారని, అవసరమైతే రాజీనామాకు సిద్ధపడినవాడని అన్నారు. తన స్వీయ అనుభవం 1994లో ఉదయం దినపత్రికలో ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా చేరినప్పుడు చీఫ్ ఎడిటర్ పొత్తూరి వెంకటేశ్వరరావు, బ్యూరో చీఫ్ దామెర్ల సాయిబాబా అని, సాయిబాబా శ్రీలంకు వెళ్లివచ్చి పరిశోధనాత్మక కథనం వ్రాసారని, కరీంనగర్ నుండి శ్రీనగర్ ఎట్లా ట్రిక్స్ వెళుతున్నాయి... చివరికి ఎలా సప్లయ్ అవుతున్నాయన్న కథనాన్ని ఆరు పార్టులుగా వ్రాసారని, వాటిని పొత్తూరి క్షుణ్ణంగా పరిశీలించి తాను ఎడిట్ చేసిన తర్వాత పేపర్‌లో వేయాలని నిర్ణయించారని, రెండుపార్టులేసిన తర్వాత 3వపార్టు నుండి ఆపివేయాలని మేనేజ్‌మెంట్ చెప్పిందని, అది కుదరదని పొత్తూరి నిఖచ్చిగా చెప్పారని, పెడితే ప్రింట్‌చేయమని యాజమాన్యం చెప్పిందని, అలా పేపర్‌ను ఆపడంకంటే తాను రాజీనామాచేసి వెళ్లిపోతానని రాజీనామా చేసేసారని గుర్తుచేశారు. అలాంటి రియాల్టీ ఉన్న సంపాదకుడు వెంకటేశ్వరరావు అని, ఆయన సాహిత్యం, న్యాయశాస్త్రంలో అన్ని విషయాలు తెలిసిన తెలుగుదనం మూర్తీభవించిన మహోన్నతుడని కొనియాడారు.

పురస్కారస్వీకర్త వెంకటనారాయణ తన స్పందనలో వృత్తిరీత్యా తెలుగేతర రాష్ట్రాల్లో ప్రవాస తెలుగువాడివున్నా జన్మస్థలమైన తెలంగాణలో పొత్తూరి స్మారక పురస్కారం అందుకోవడం చాలా సంతోషమంగా ఉందని, పొత్తూరి పాత్రికేయ విలువలకు అనుగుణంగా వృత్తిలో కొనసాగుతూ ఎన్నో పత్రికల్లో ప్రధానపాత్ర పోషించినా ఎన్నడూ ఆ విలువలకు తిలోదకాలివ్వలేదని, ధైర్యంగా వృత్తికి న్యాయం చేశారని కొనియాడారు. పాత్రికేయులు వృత్తి విలువలను కాపాడుతూ నేటి అననుకూల పరిస్థితులతో పోరాడుతూ ముందుకుసాగాలని, పాఠకులకు సరైన వాస్తవ వార్తలను అందజేశాయని కోరారు. అనంతరం విచ్చేసిన అతిథులు ప్రసంగించారు.

# జిఓ 3పై అనుమానముంటే కెసిఆర్ వద్ద ధర్నా చేయాలి

## కవితకు టిపిసిసి ఉపాధ్యక్షురాలు శోభారాణి సలహా

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త :** జిఓ 3పై కల్వకుంట్ల కవితకు అనుమానాలు వుంటే ఆమె మాజీ సిఎం కెసిఆర్ ఇంటికివెళ్లి ధర్నా చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు శోభారాణి సలహా ఇచ్చారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లడుతూ బిఆర్ఎస్ దుకాణం మూతపడ్డదని ఎకసెక్కాలు చేశారు. బిఆర్ఎస్ ఇక అధికారంలోకి రావడం అనేది పగటికల అని ఆమె అన్నారు. రేవంత్‌రెడ్డిని విమర్శలు చేస్తే వార్తల్లో నిలుస్తామని బిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రధాని ఎవరైనా రాష్ట్రానికి పెద్దన్న పాత్రపోషించా ల్సిందే బిఆర్ఎస్ అధినేతలు వారి క్యాడర్‌ను కాపాడుకునేందుకు విమర్శలు చేస్తున్నారు.

# సత్ప్రవర్తన కలిగిన జీవితఖైదీలను విడుదల చేయాలి

## ప్రభుత్వానికి బాధిత కుటుంబసభ్యులు విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 5,ప్రభాతవార్త:** ప్రభుత్వం జీవో ప్రకారం సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేయాలని తెలంగాణ జీవిత ఖైదీల కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివిద ఖైదీల కుటుంబసభ్యులు రమణ, రాజేష్, నాగమణిలు మాట్లాడుతూ తమ కటుంబ పెద్దలు తెలిసితెలియక చేసిన తప్పులవల్ల జీవిత ఖైదీలుగా జైలుశిక్ష అనుభవిస్తున్నారన్నారు. 231మంది ఖైదీల విడుదల కోసం కేబినేట్‌లో ఆమోదించి జీవోను గతనెల 4న విడుదల చేశారన్నారు.

# మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు హైకోర్టులో చుక్కెదురు

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు హైకోర్టులో చుక్కెదురయ్యింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓడిపోయాక ఆయనకున్న గన్‌మెన్లను కొత్త సర్కారు తొలగించడం తెలిసిందే. దీంతో ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తనకు ప్రాణహాని వుందని, వెంటనే 4 ప్లస్ 4 గన్‌మెన్లు కేటాయించే విధం గా సర్కారును ఆదేశించాలని ఆ పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌ను మంగళవారం విచారించిన హైకోర్టు దీనిని తిరస్కరించింది. ప్రతీ ఒక్కరికి గన్‌మెన్లను కేటాయించడ ం కుదిరేది కాదని, శ్రీనివాస్ గౌడ్‌కు గన్‌మెన్లు అవసరమా...? లేదా...? అనే విషయాన్ని తెలియజేయాలని రాష్ట్ర డిజిపి రవి గుప్తాను ఆదేశించింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని కోరుతూ తదుపరి విచారణకు ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది.

# బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి నిరంతర కృషి

## మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధి కోసం, పేదల సంక్షేమం కోసం విద్యావంతులైన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని రవాణా శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం కంటోన్మెంట్ మడ్‌ఫోర్ట్ దోబీఘాట్‌లో రూ.80 లక్షలతో మోడ్రన్ మెకనైజ్డ్ లాండ్రీ యూనిట్‌ను, బొల్లారంలోని డైట్ కాలేజ్ అడ్మి నిస్ట్రేషన్ బ్లాక్ అభివృద్ధి పనులు, 500 గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి కింద విద్యుత్ జీరో బిల్లు పథకాలను ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. నాయీబ్రాహ్మణ, చాకలి, గీతా కార్మికులు, మేరు, పద్మశాలి, ముదిరాజ్ వంటి కులవృత్తులదారులు మరింత అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. డైట్ ఉపాధ్యాయుల కేంద్రం అన్ని హంగులతో నిర్మించారన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీ ౧ సారయ్య, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామకృష్ణ, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, బిసి కమిషనర్ బాల మాయ దేవి, కంటోన్మెంట్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జీలు వెన్నెల గద్దర్, బొల్లు కిషన్ తదితరులు పాల్గొన్నారు.



కంటోన్మెంట్‌లో రూ.500కే గ్యాస్ సిలిండర్లు, గృహజ్యోతి జీరో బిల్లు పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ అనుదీప్

# బిజెపి, బిఆర్ఎస్ తోడుదొంగలు

## సిఎం రేవంత్‌రెడ్డి మర్యాద ఇస్తే ప్రధాని నిలబెట్టుకోలేదు: ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



**హైదరాబాద్,మార్చి 5, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిజెపికి బిఆర్ఎస్ అనేక సార్లు మద్దతు పలికిందని బిజెపి బిఆర్ఎస్ తోడుదొంగలు అని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆరోపించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోసమే ప్రధానమంత్రిని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి కలిశారని అయితే ఆయన ఇచ్చిన మర్యాదను నరేంద్ర మోడీ నిలుపుకోలేదని ఆయన విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాష్ట్రానికి వస్తే స్వాగతం పలికి సిఎం రేవంత్‌రెడ్డి మంచి సంప్రాదాయన్ని పాటించారని ఎమ్మెల్యే మల్‌రెడ్డిరంగారెడ్డి అన్నారు. ప్రధానమంత్రి దిగజారుడుతనంతో మాట్లాడారని, బిఆర్ఎస్ కాంగ్రెస్ ఒక్కటే అని ప్రధాని వ్యాఖ్యానించడం సరైనది కాదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాపాలపైన రేవంత్‌రెడ్డి గతంలో కేంద్రానికి ఎన్నో ఫిర్యాదులు చేశారని గుర్తుచేశారు. భూఆక్రమణ, ప్రాజెక్టుల్లో అక్రమాలు, అవినీతిపైన చేసిన ఫిర్యాదులను కేంద్రం చెత్తబుట్టలో వేసిందన్నారు. కెసిఆర్‌ను కాపాడుతున్నది బిజెపి కేంద్రప్రభుత్వమే అని ఆయన అన్నారు. లిక్కర్ స్కామ్‌లో కవితను ఎందుకు అరెస్టు చేయడంలేదు? ఆమెను కాపాడుతున్నది ఎవరు? అని ఆయన ప్రశ్నించారు. ఎంపి ఎన్నికలలో బిజెపితో కలిసి బిఆర్ఎస్ కాంగ్రెస్‌ను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బిఆర్ఎస్ పార్టీ కనుమరుగుకావడం ఖాయం అని ఆయన జోస్యం చెప్పారు.

# ఆర్టీసిలో జూనియర్ అసిస్టెంట్ల భర్తీకి లైన్‌క్లియర్

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త :** టీఎస్ఆర్టీసీలో జూనియర్ అసిస్టెంట్ల భర్తీకి లైన్ క్లియర్ అయింది. నాలుగేళ్ల కింద టీఎస్‌పీఎస్సీ నుంచి రిక్రూట్ అయిన 72 మంది జూనియర్ అసిస్టెంట్లకు గురువారం ఆర్టీసీ అధికారులు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇవ్వనున్నారు. బస్ భవన్‌కు వచ్చి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు అందుకోవాలని ఆర్టీసీ ఉన్నతాధికారులు ఎంపికైన అభ్యర్థులకు సూచించారు. త్వరలో ట్రైనింగ్ డేట్ వెల్లడిస్తామన్నారు. తమకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చి పోస్టింగ్ ఇవ్వాలని 2020 నుంచి జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు గత ప్రభుత్వంలో మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్‌తో పాటు ఆర్టీసీ ఉన్నతాధికారులను కోరినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు. కరోనా ఆర్టీసీ కష్టాల కారణంగా వీరిని తీసుకోలేమని చెప్తూ వచ్చారు. దీంతో అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఆర్టీసీ సంస్థ నష్టాల్లో ఉందనీ, రిక్రూట్‌మెంట్ ప్రక్రియను నిలిపివేసినట్లు ఆర్టీసీ అధికారులు హైకోర్టుకు తెలిపారు. దీంతో అభ్యర్థులు కొద్ది రోజుల క్రితం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నంను కలిసి తమ సమస్యను విన్నవించారు. దీంతో వారు సానుకూలంగా స్పందిస్తూ 72 మంది జూనియర్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలని ఆర్టీసీ అధకారులను ఆదేశించారు.

# కెసిఆర్‌పై సమగ్ర విచారణ జరపాలి

## టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్

**హైదరాబాద్, మార్చి 5,ప్రభాతవార్త:** తెలంగాణలో ఐదరాఉ నెలల తరువాత కాంగ్రెస్ సర్కార్ ఉండదని బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిదని టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మంగళవారం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంను పడగొట్టే కుట్రలు చేస్తున్న కెసిఆర్‌పై సమగ్ర విచారణ జరిపించాలని ముఖ్యమంత్రిని బండి సుధాకర్ కోరారు.

# భవ్య, వైష్ణవి మరణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న వాసు కె యాదవ్, బాధిత కుటుంబసభ్యులు వివిధ సంఘాల నేతలు

## వివిధ ప్రజా సంఘాల డిమాండ్

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** భువనగిరి ఎస్సీ హాస్టల్లోని భవ్య, వైష్ణవిలది ఆత్మహత్య కాదని అది ముమ్మాటికీ హత్యేనని వారి కుటుంబసభ్యులు, వివిధ ప్రజాసంఘాల నేతలు ఆరోపించారు. ఈఘటనపై ప్రభుత్వం జ్యూడిషియల్ విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం బహుజన సేన ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వాసుకే యాదవ్ బాధిత కుటుంబసభ్యులతో కలిసి మాట్లాడారు. ఫిబ్రవరి2న భువనగిరి పట్టనంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో పదవ తరగతి చదువుతున్న భవ్య, వైష్ణవిల అనుమానాస్పంద మరణం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపితే దీనిపై సిఎం, రేవంత్‌రెడ్డి,మహిళా మంత్రులు కనీసం స్పందించకపోవడం బాధాకరమన్నారు. తమకు పిల్లల మరణంపై అనుమానం ఉందని స్థానిక పోలీస్ స్టేషన్‌లో వార్డెన్, ఇతర సిబ్బందిపై ఫిర్యాదు చేసినా పోలీసులు వారిని అరెస్ట్ చేయకుండా తమని ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఇందిరాపార్క్‌లో పర్మిషన్‌కోరకు దరఖాస్తు చేసుకున్నా అనుమతం చకపోవడం దుర్మార్గమన్నారు. తమ కుటుంబసభ్యులు అక్కడ ధర్నా నిర్వహిస్తే పోలీసులు అడ్డుకుని దోమల్‌గూడ తరలించారని అక్కడ సిఐ శ్రీనివాస్‌రెడ్డి తమతో దుర్భాషలాడారని ఆరోపించారు. కొందరు ప్రభుత్వ పెద్దల హస్తం ఉండటం వల్లే పోలీసులు కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. భవ్య, వైష్ణవి మరణాలకు కారణమైన వార్డెన్ శైలజా, ఆటోడ్రైవర్ ఆంజనేయులను అరెస్ట్‌చేసి, కఠినంగా శిక్షించే వరకు తమ న్యాయ పోరాటం ఆదగని తెలిపారు. సమావేశంలో ఈకార్యక్రమంలో భవ్య, వైష్ణవి కుటుంబసభ్యులతోపాటు మహిళా సంఘం నేతలు రోజా నేత, మేకలకృష్ణ, కె.వి.గౌడ్, చామకూర రాజు పాల్గొన్నారు.



మహాకాళీ ఆలయంలో ప్రధాని మోడీకి ఆలయ ఇఒ గుత్తా మనోహర్‌రెడ్డి అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

# మహాకాళీ అమ్మవారిని దర్శించిన ప్రధాని మోడీ

## పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసిన అర్చకులు

**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 5, ప్రభాతవార్త :** లష్కర్‌లో ఎంతో ప్రాధాన్యత కల్గిన సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయాన్ని ప్రధాని మోదీ మంగళవారం ఉదయం సందర్శించారు.ఈ సందర్భంగా ప్రధాని అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్రంలో రెండోరోజు పర్యటనలో ప్రధాని ముందుగా ఉదయం మహాకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న మొదటి ప్రధాని నరేంద్ర మోడీ. ఉదయం ఆలయానికి చేరుకున్న మోదీకి ఆలయ వేద పండితులు రామకృష్ణశర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మోదీ ఆలయంలోకి ప్రవేశించారు.ఈ సందర్భంగా అర్చకులు రామతీర్థశర్మ మోదీతో ప్రత్యేక పూజలు నిర్వహింపజేసారు. దామోదర దాస నరేంద్రమోదీ నామదేశ్య, కస్యపగోత్రం, అనూరాధా నక్షత్రం అంటూ మోడీ గోత్ర నామాలతో ఆలయ వేదపండితులు వేణుమాధవశర్మ ఆయన పేరిట సంకల్పం చేసారు. ఖడ్గమాల అర్చన అనంతరం శేషవస్త్రాలతో ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని ఆలయ ప్రాంగణంలో ప్రదక్షిణ చేసారు. రాజశ్యామల అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ చరిత్రను వివరించి ప్రధానికి అందజేసారు. తర్వాత ప్రసాదాన్ని అందజేసారు. అనంతరం ఆలయ ఇఒ గుత్తా మనోహర్‌రెడ్డి ప్రధానికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసారు.

# పిఆర్‌సి కమిషనర్‌ను కలిసిన ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రెండవ పిఆర్‌సి కమిషనర్ శివశంకర్‌ను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కలిశారు. 29 అంశాలపై వివిధ విశ్లేషణలతో 30 పేజీల పిఆర్‌సి ప్రతిపాదనలతో కూడిన డాక్యుమెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి.దామోదర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ సి.చంద్రశేఖర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు విశ్వనాథం, రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్‌బాబు, ప్రహ్లాదరావు, జాయింట్ సెక్రటరీ నరసింహారావు, నల్గొండ జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి తదితరులు పిఆర్‌సి కమిషనర్‌కు అందజేశారు.

# సెకండియర్ పరీక్షల్లో 19 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఫిబ్రవరి 29 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో మంగళవారం భారీగా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. ఇంటర్ పరీక్షల్లో సోమవారం నుంచి సబ్జెక్టుల పరీక్షలు ప్రారంభం కావడంతో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదవుతున్నాయి. సోమవారం 13 కేసులు నమోదు కాగా.. మంగళవారం 19 కేసులు నమోదయ్యాయి. మంగళవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం గణితం పేపర్-2ఏ, బోటనీ పేపర్-2, పొలిటికల్ సైన్స్ పేపర్-2 పరీక్షలు జరిగాయి. రాష్ట్రంలో మంగళవారం జరిగిన పరీక్షల్లో భారీగా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి.

రాష్ట్ర వ్యాప్తంగా 19 కేసులు నమోదు కాగా.. ఒక్క మహబూబ్‌నగర్‌లోనే 12 కేసులు నమోదయ్యాయి.. మరో రెండు కేసుల చొప్పున నల్గొండ, నాగర్‌కర్నూల్‌లో నమోదు కాగా జనగాం, ఖమ్మం, నిజామాబాద్‌లో ఒక్కోనమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం జరిగిన పరీక్షలకు 96.97 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ప్రకటనలో తెలిపారు. మంగళవారం జరిగిన పరీక్షలకు 4,68,531 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా వారిలో 4,54,323 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 96.97 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా .. 14,208 మంది గైర్హాజరు అయ్యారు. ఇంటర్ పరీక్షల పరిశీలనకు ఇంటర్ బోర్డు నుంచి నిర్మల్, మహబూబాబాద్, ఖమ్మం, నల్గొండ, నాగర్‌కర్నూల్, హైదరాబాద్ జిల్లాలకు అబ్జర్వర్స్‌ను పంపించినట్టు బోర్డు కార్యదర్శి తెలిపారు.

# మీరే తప్పులు చేసి.. మీరే ధర్నా చేస్తారా?

## నిరుద్యోగులను రెచ్చగొట్టే పనిలో కవిత: ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** మహిళలను,నిరుద్యోగుల పట్ల బిఆర్ఎస్ తప్పులుచేసి మీరే ధర్నా చేస్తా అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద జివో 3పై కవిత తప్పదోవపట్టిస్తున్నారని విమర్శించారు. కవిత లేవనెత్తిన అంశాలపై నేను చర్చకు సిద్ధం ఆయన మీరు సిద్ధమా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్‌హాయంలో హైకోర్టు ఆదేశాలు ఫాలోకాలేదని ఆయన అన్నారు. ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టంలేని మీరు ఇప్పుడొచ్చి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. వెబ్ నోట్ మెమోలు విడుదల చేసి మోసం చేసింది మీరే అని ఆయన ఆపాదించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటమీద నిలబడింది మేము మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం ఇస్తే బిఆర్ఎస్ వాళ్ళు తట్టుకోలేకపోతున్నారు అని ఆయన అన్నారు.ప్రభుత్వంపైకి ఆటోవాళ్ళను ఉసిగొలుపుతున్నారు ఇపునడు నిరుద్యోగులను రెచ్చగొట్టే పనిలో ఉన్నారని తప్పులు చేసిందిమీరు రెచ్చగొట్టేది మీరా అని ఆయన ఆవేదన వ్యకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోకి వచ్చాక మేనిఫెస్టోలో ఉన్నవి ప్రతిదీ అమలు చేస్తున్నాం అనిగుర్తుచేశారు.గత ప్రభుత్వంనిరుద్యోగులకు అన్యాయం చేసింది అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నిరుద్యోగులకు న్యాయం చేస్తుందని మాపై కుట్రపూరితమైన ఆరోపణలు అసత్య ప్రచారాలుబిఆర్ఎస్ చేస్తున్నది. తొమ్మిది సంవత్సరాలు మహిళలు ఇబ్బంది పడితే కవితమాట్లాడలేదని ఆయన ఆపాదించారు. లీగల్‌పాయింట్స్ అంటూ రోస్టర్ విధానంను తెరపైకి తీసుకొచ్చి నిరుద్యోగులను కన్ఫ్యూజ్ చేస్తున్నారు. కాంగ్రెస్ జివో 3 వల్ల మహిళలకు ఏలాంటి నష్టం జరుగదని ఆయన అన్నారు.టిఎస్‌పిఎస్‌సి ని ప్రక్షాళనం చేశాం అని చెప్పారు. ధర్నా చౌక్ ఎత్తి వేసి ప్రభుత్వంను ప్రజా సమస్యలను తెలుసుకోనివ్వలేదు.బిఆర్ఎస్ మహిళ అంటే కవిత, మా పార్టీలో మహిళ అంటే సీతక్క, కొండసురేఖ, దీపాదాస్ మున్షీ వంటి అనేక మంది మహిళలకు రాజకీయ పాలన అవకాశాలుకల్పించబడ్డాయని ఆయన అన్నారు

# రూ.1,200 కోట్ల సర్పంచ్‌ల బిల్లులను తక్షణమే చెల్లించాలి

## లేదా ఒక్కో నియోజకవర్గంలో 100 మంది పోటీ చేస్తాం: రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం జెఎసి

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 5, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల్లో సర్పం చ్‌లు అభివృద్ధి చేసిన పెండింగ్ బిల్లులను తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం జెఎసి డిమాండ్ చేసింది. లేదా వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కో నియోజకవర్గం నుంచి 100 మంది సర్పంచ్‌లు పోటీ చేస్తారని జెఎసి నాయకులు హెచ్చరించారు. మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుర్వి యాదయ్యగౌడ్, కొలను శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రెండేళ్లుగా సర్పంచ్‌లకు సంబంధించిన రూ. 1,200 కోట్ల బిల్లులు పెండిం గ్‌లో ఉన్నాయని, సర్పంచ్‌లు అప్పులుచేసి అభివృద్ధి పనులు చేశారన్నారు. ఇటీవల కొంతమంది సర్పంచ్‌లు అప్పులు బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి, మల్లు భట్టివిక్రమార్క ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే బిల్లులను విడుదల చేస్తామని ప్రకటించారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న యాదయ్యగౌడ్

# ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి

## ముంబయి హైకోర్టు సంచలన తీర్పు



**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** మావోయిస్టులతో సంబంధాలున్నాయని జైలు శిక్ష పడ్డ ఢిల్లీ యూనివర్శిటీ ప్రొఫెసర్ సాయిబాబాకు భారీ ఊరట లభిం చింది. ఈ మేరకు సాయిబాబాతో పాటు మరో ఐదుగురిపై పోలీసులు మోపిన అభియోగాలను కొట్టి వేయడంతో పాటు వారిని నిర్దోషులుగా పేర్కొంటూ బాం బే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ మంగళవారం సంచలన తీర్పును వెలువరించింది. తమకు ఈ కేసులో జీవిత ఖైదు విధిస్తూ గడ్చిరోలి సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును సాయిబాబాతో పాటు మిగతా వాళ్లు హైకోర్టులో సవాల్ చేయగా ఈ కేసును వి చారించిన నాగ్‌పూర్ బెంచ్ ఈ మేరకు తీర్పు వెలువరించింది. మావోయిస్టులతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై మహారాష్ట్ర పోలీసులు 2014లో సాయిబాబా ను అరెస్టు చేయడం తెలిసిందే. ఐపిసితో పాటు ఉగ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఆయనపై కేసులు నమోదు చేశారు. ఈ కేసును విచారించిన గడ్చిరోలి సెషన్స్ కోర్టు సాయిబాబా సహా ఇతరులకు జీవిత ఖైదు శిక్ష విధిం చింది. దీనిపై 2022లో బాంబే హైకోర్టు సాయిబాబాపై నమోదైన కేసును కొట్టివేయగా దీనిపై పోలీసులు అప్పీల్‌కు వెళ్లి స్టే తెచ్చారు. దీనిపై తిరిగి విచారించిన బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ సాయిబాబాతో పాటు మరో ఐదు గురిని నిర్దోషులుగా తీర్పునిచ్చింది.

# భారతీయ సంస్కృతీ సంప్రదాయానికి 'చీరె' ప్రతీక

## గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతిక సంప్రదాయానికి 'చీర' ప్రతీకగా నిలుస్తుందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. మంగళవారం రాత్రి నగరంలోని పీపుల్స్ ప్లాజా, నెక్లెస్‌రోడ్‌లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న జాతీయ సాంస్కృతిక వేడుకల ముగింపు సభకు ముఖ్యఅతిథిగా సౌందర్‌రాజన్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత్ సారి వాక్‌థన్‌ను ప్రారంభించారు. ఈ మహోత్సవాలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖమైన కళాకారులు హాజరై ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు 'చీరె' అంటే భారతీయ సంస్కృతిక రంగానికి ప్రతిష్టను పెంచుతుందన్నారు. పుదుచ్చేరిలో హ్యాండ్‌లూమ్ బట్టలను ఏ విధంగా ప్రచారం చేస్తున్నారో అదే తరహాలో ప్రతి ఒక్కరు ప్రచారంచేయాలన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలు,మనభాష ఇవే మన అస్తిత్వం అని అన్నారు. భారతదేశం గొప్పదనం, మన బలం కూడా మన సంస్కృతేనని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన మన దేశంలో, వివిధ రాష్ట్రాల్లో భిన్న సంస్కృతులున్నాయని, వాటిని కాపాడుకోవడం, మన సంస్కృతికి మళ్లీ పూర్వవైభవం తీసుకురావడం కోసం కేంద్ర ప్రభుత్వ అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందన్నారు. ప్రధానంగా సాంస్కృతిక కేంద్రాల పూర్వవైభవానికి కృషిచేయడం, కళలు, సంప్రదాయాలను ప్రోత్సహిస్తూ 'జాతీయ సంస్కృతి మహోత్సవ్' వంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు. గతంలో జౌళిమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'శారీ వాక్‌థాన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని అన్నారు. నేడున్న పరిస్థితుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలకంటే, విదేశీ సంస్కృతిపై ఎక్కువ మోజు చూపిస్తున్నామని, ఇది బానిసత్వ ప్రభావానికి ఇదో ఉదాహరణ అని అన్నారు. ఇటువంటివి విదేశీ మోజును అధిగమించాలంటేమన సంస్కృతి పట్ల గర్వపడేలా కార్యక్రమాలు నిర్వహించుకోవడం, అవకాశం ఉన్న ప్రతీ సమయంలో సంస్కృతిని విస్తరింపచేసే కార్యక్రమాలుచేపట్టడం వల్లే సాధ్యమవుతుందన్నారు. ఈ సభలో కేంద్ర జౌళి శాఖ మంత్రి దర్శనా జశ్‌దోష్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్,చిత్రంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తదితరులు

# మేడిగడ్డ, అన్నారం సుందిళ్ల నిర్మాణలోపాల అధ్యయనానికి నేడు చంద్రశేఖర్ బృందం రాక

**హైదరాబాద్,మార్చి 5,ప్రభాతవార్త:** జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికారం సంస్థ (ఎన్‌డిఎస్‌ఏ) కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ తలరాత రాసే బాధ్యతను కేంద్రజలసంఘం మాజీ చైర్మన్ జే.చంద్రశేఖర్ అయ్యర్ సార్థ్యంలోని ఆరుగురు నిపుణుల కమిటీ చేతిలో పెట్టడంతో వారు బుధవారం కార్యక్షేత్రంలోకి దిగనున్నారు. హైదరాబాద్‌లో సాగునీటి పారుదలశాఖ ఉన్నతాధికారులతో వారు బుధవారం సమావేశమవుతారు.గురు శుక్రవారం కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌లో కీలకమైనా మూడు బ్యారేజిలను సందర్శిస్తారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ భవితవ్యంపై రోజురోజుకు అనిశ్చితి పెరుగుతున్నది.మేడిగడ్డ కుంగుబాటు,అన్నారం బ్యారేజి బుంగపడటం,కన్నెపల్లి పంపుహౌజులు వరదలో ముంపుకు గురికావడం వరుస సంఘటల నేపథ్యంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ తెలంగాణ ప్రజల గుండెల మీద కుంపటిలా తయారైంది. కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ ప్రాజెక్టులోని ఏడవబ్లాక్ శిథిలమై పేకమేడలా కూలిపోవడంతో ఈ బ్యారేజిల సామర్థ్యంను గరిష్ఠ వినియోగం అధ్యయనంచేయడానికి ఎన్‌డిఎస్‌ఏ ఏర్పాటు చేసిన నిపుణుల బృందం బుధవారం నుంచి వాటి పనిని మొదలు పెట్టేందుకు క్షేత్రస్థాయిలో సందర్శించనున్నది. ఎన్‌డిఎస్‌ఏ పరిశోధనడిప్యూటీ డైరెక్టర్ అమిత్ మీనా కేంద్రజలసంఘం మాజీ చైర్మన్ జె.చంద్రశేఖర్‌కు బ్యారేజి ఏఏ అంశాలపై కూలంకశంగా అధ్యయనం చేయాలో మార్గదర్శకాలను కూడా జారీచేశారు. ఆ పరిధిలో విస్తృతంగా శోధించివారు నాలుగు నెలలో నివేదిక ఇవ్వాలని గడువు కూడా పెట్టారు.

# రాబోయే రోజుల్లో రేవంత్ బిజెపి తీర్థం పుచ్చుకోవడం ఖాయం

## బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 5, ప్రభాతవార్త :** రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి తీర్థం పుచ్చుకోవడం ఖాయమని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు ఆరోపించారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో కెటిఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడి తెలంగాణ పర్యటనలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మోడి సహకరిస్తే గుజరాత్ మోడల్‌గా తెలంగాణను చేస్తామని చెప్పిన మాటలను ఆత్మగౌరవం ఉన్న ఎవరైనా చీత్కరించుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ సాదించుకున్న తరువాత అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఉంటూ ఒక మోడల్‌గా నిలుస్తుందన్నారు. అలాంటిది సిఎం రేవంత్ మోడిని బుట్టలో వేసుకునేందుకు గుజరాత్ మోడల్‌ను తెలంగాణ చేస్తానని ఎలా అంటారని ప్రశ్నించారు. గతంలో రేవంత్ రెడ్డి గుజరాత్ మోడల్ అంటే రైతులను చంపివేయడమా అన్న మాటలను కెటిఆర్ గుర్తు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి భవిష్యత్తు రాబోయే కాలంలో మహారాష్ట్ర, అస్సాంలో జరిగినట్లు పార్లమెంట్ ఎన్నికల తరువాత బిజెపి తీర్థం పుచ్చుకోవడం ఖాయంలా కనిపిస్తోందని ఆరోపించారు. మరొక ఏక్‌నాథ్ షిండే, రేవంత్ బిశ్వాస్ లాగా కాంగ్రెస్ పార్టీని బొంద పెడుతాడని విమర్శించారు.

# విజయవంతంగా ముగిసిన పల్స్ పోలియో

## జీహెచ్‌ఎంసి పరిధిలో నేడూ కొనసాగింపు

### హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలలో లక్ష్యానికి మించి..

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్ల చిన్నారులందరికీ పోలీ చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో 40,57,320 మంది ఆ వయసు చిన్నారులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వారందరి కోసం 50.30 లక్షల పోలియో డోసులను అధికారులు వినియోగించారు. కాగా, పల్స్ పోలియో కోసం రాష్ట్రవ్యాప్తంగా 22,445 పోలియో బూత్‌లను ఏర్పాటు చేయడంతో పాటు 910 మొబైల్ బృందాలను కూడా అందుబాటులో ఉంచింది. అలాగే, 8754 మంది ఏఎన్‌ఎంలు, 28160 మంది ఆశా కార్యకర్తలు, 35700 మంది అంగన్వాడీ కార్యకర్తలు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి మహిళా శిశు సంక్షేమం, పురపాలక శాఖ, పంచాయతీరాజ్, ఆర్టీసీ విభాగాలను సైతం ప్రభుత్వం భాగస్వామ్యం చేసింది. కాగా, ఆదివారం ప్రారంభమైన పల్స్ పోలియో కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల పాటు కొనసాగింది. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోని వారిని గుర్తించి వారందరికీ సోమ, మంగళవారాల్లో తమ సిబ్బంది పోలియో చుక్కలు వేసినట్లు వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆర్వీ కర్ణన్ వెల్లడించారు.

# ఇపి సెట్-2024కి 44,938 దరఖాస్తులు

## ఇంజినీరింగ్‌కి 28,858.. అగ్రికల్చర్, ఫార్మసీకి 16,037

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇప్పటి వరకు నిర్వహిస్తూ వస్తున్న ఎంసెట్ కాస్త ఈఏపీ సెట్‌గా మార్చిన నేపథ్యంలో ఈఏపీ సెట్-2024కి సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ ఫిబ్రవరి 26 నుంచి ప్రారంభమైంది. ఇప్పటి వరకు 44,938 దరఖాస్తులు వచ్చినట్టు ఈఏపీ సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్, జేఎన్‌టీయూ రెక్టార్ డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈఏపీ సెట్‌లో ఇంజనీరింగ్‌కి సంబంధించి 28,858 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 16,037 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. రెండింటికి ఇప్పటి వరకు 43 దరఖాస్తులు వచ్చినట్టు చెప్పారు.

# సిఎం రేవంత్‌తో చేవెళ్ల బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్య భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 5:** బిఆర్‌ఎస్ నేత, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. తెలంగాణ సచివాలయంలో మర్యాదపూర్వకంగా సిఎంను కలిశారు. త్వరలో లోక్‌సభ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో సిఎం రేవంత్‌రెడ్డిని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. యాదయ్య చేవెళ్ల నియోజకవర్గం నుంచి వరుసగా మూడు సార్లు గెలిపొందారు. గత అసెంబ్లీ ఎన్నికలల్లో 268 ఓట్ల స్వల్ప మెజారిటీతో గెలిచారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకానికి హడ్కో రూ.3వేల కోట్ల రుణం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 5:** తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి హడ్కో రూ.3వేల కోట్ల రుణం మంజూరు చేసింది. రాష్ట్రంలో మొత్తం 95,235 ఇళ్ల నిర్మాణం కోసం హౌజింగ్ బోర్డు ఈ రుణాన్ని వినియోగించనుంది. అంతకు ముందు హౌజింగ్ బోర్డుకు రుణం తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతించింది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో 57,141,పట్టణాల్లో 38,094 ఇళ్లు నిర్మించనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల్లో భాగంగా హామీ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఈనెల 11న ప్రభుత్వం ప్రారంభించనుంది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ మొదట ప్రాధాన్యమివ్వాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు

# ఎన్‌డిఎస్‌ఏ సిఫార్సుప్రకారం మేడిగడ్డ బ్యారేజిపై ముందడుగు

### పొదుపుగా రబీ పంటలకు సాగునీరు

### జలసౌధలో ప్రాజెక్టుల అభివృద్ధి, సాగునీటి సరఫరాపై మంత్రి ఉత్తమ్ సమీక్ష

**హైదరాబాద్,మార్చి 5,ప్రభాతవార్త:** ఎన్‌డిఎస్‌ఏ సిఫార్సులకు అనుగుణంగా మేడిగడ్డ బ్యారేజి విషయంలో నిర్ణయం తీసుకోవాలని అదే విధంగా తుమ్మడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్టు నిర్మాణంతోనే గ్రావిటిద్వారా నీటిని సరఫరా చేయాలనే అంశపై తెలంగాణ రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష చేశారు. జలసౌధలో మంగళవారం జరిగిన ఈ సమీక్షలో కృష్ణా నదిపై ప్రాజెక్టుల నిర్మాణం పట్ల గత ప్రభుత్వం ఉదాసీనత వల్ల దక్షిణతెలంగాణ ఎడారిగా మారే ప్రమాదం ఏర్పడిందని ఉమ్మడి నల్లగొండ మహబూబ్‌నగర్ జిల్లాలకు సాగునీటి ప్రాజెక్టులు ప్రథమ ప్రాధాన్యతగా తీసుకోవడానికి అనుసరించాల్సిన విధానంను చర్చించారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ సంబందిచిన మేడిగడ్డ అన్నారం సుందిళ్ళ ప్రాజెక్టులను తనిఖీ చేయడానికి వస్తున్న చంద్రశేఖర్ అయ్యార్ బృందానికి ప్రభుత్వం దగ్గర ఉన్న సమాచారం అందించి సహకరించి వారి రిపోర్టు సాధ్యమైనంత తొందరగా వచ్చేలా చేయాలని దానికి అనుగుణంగా నిర్ణయాలు చేయాలని నిర్ణయించారు. తెలంగాణ ప్రజలపై భారం కాకుండా చూడాలని అధికారులకు మంత్రి సూచించినట్లు తెలిసింది.

కాళేశ్వరం ప్రాజెక్టులతో పాటు గోదావరి, కృష్ణానదులపై నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులోని ప్యాకేజిల పనుల పురోగతి సమస్యలు తదితర అంశాలపై ప్రినిపల్ సెక్రటరీరాహుల్‌బొజ్జ, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌పాటిల్ ఇతర అధికారులు ఇంజనీర్ల అభిప్రాయాలు మంత్రి తెలుసుకున్నారు. ఈఎన్‌సి గజ్వేల్,రామగుండం ఆదిలాబాద్,నిజామాబాద్ కామారెడ్డి సిఇలు లుకూడా హాజరయ్యారు.

# కోట్లాది మంది భక్తులకు దేవతల దీవెనలు

### మునుపెన్నడూ లేనివిధంగా ఈసారి పెరిగిన ఆదాయం

### పున్నమి వెన్నెలలా మెరిసిన సమ్మక్క సారలమ్మల పండుగ

### శిశు సంక్షేమం, పంచాయతీ రాజ్ శాఖమంత్రి సీతక్క



**మేడారం, ప్రభాతవార్త :** కోట్లాది మంది భక్తులు హుండీల్లో వేసిన కాను కలు కోట్లలో మహిళలు కురిపించాయి. తెలంగాణ ప్రాంతం నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలు, దేశవిదేశాల భక్తులు సందర్శించారు. ఈ సారి జరిగిన మహాజాతర అత్యంత వైభవంగా పెద్ద ఎత్తున జరిగింది. ఏర్పాట్లు కూడా భక్తులకు తగ్గట్టుగా చేశారు. ఎక్కడ లోటు లేకుండా చేయడం ఎంత మురిపంగా అనిపించింది.

కోట్లాది మంది భక్తులు గద్దెల ప్రాంతమే కాకుండా ప్రత్యేకంగా జంపన్నవాగును చూపినట్లు అయితే జంపన్నవాగు కనిపించకుండా భక్తులతో నిండిపోయింది. వాగులో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఏర్పాట్లలో భాగంగా పోలీసులు వలయం భక్తుల చుట్టూ కాజుకుని ఉంది. ఎరుపు రంగు జెండాలను పాతి భక్తులకు భారీ ఎత్తున భద్రత కల్పించారు. గతంలో కంటే ఈ సారి భక్తులకు భద్రత కల్పనలో శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక శ్రద్ధ కనపరిచారు. పోలీసు శాఖ తరుపున జిల్లా ఎస్పీ శబరీష్, ఐజీ భువనచంద్ర పోలీసులకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చి గజ ఈతగాండ్లను వాగు వెంబడి ఏర్పాటు చేశారు.

**మంత్రి సీతక్క, కలెక్టర్ ఇలా త్రిపాఠి కృషినే కారణం**

మహాజాతరలో భక్తులకు తగిన సౌకర్యాల కల్పనలో మంత్రి సీతక్కతో పాటు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కృషి ఎంతో చేశారని ప్రజాప్రతినిధులు, భక్తులు వాళ్ళ సేవలను కొనియాడారు. ముగ్గురు అధికారులు సీతక్క ఆదేశాలతో జాతరలో పనిచేయడం మూలంగానే భఖ్తులకు ఏ లోటు లేకుండా అన్ని శాఖల అధికారులు జాతర ముగిసే వరకు పనిచేశారని అన్నారు. అంతేకాకుండా భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను పూర్తి చేయడంలో డెడ్ పెట్టడం చేశారు. దీని ప్రకారమే పనులను కూడా 9 శాఖల అధికారులు జాతరకు ముందుగానే పూర్తి చేయడం భక్తులకు సౌకర్యం కలిగించినట్లు అయ్యింది.

# కనుమరుగవుతున్న చిరుత

### 2018లో 334.. నాలుగేళ్లలో మిగిలినవి 297

### అటవీ విస్తీర్ణం తగ్గడంతో ఆహారం కోసం మైదాన ప్రాంతాలకు

### రోడ్డు ప్రమాదాలు, కొరవడిన అటవీ సిబ్బంది పర్యవేక్షణ

### చిరుతల సంరక్షణకు అన్ని చర్యలు చేపడుతున్నాం : వైల్డ్‌లైఫ్ కన్జర్వేటర్ మోహన్ పరాగే



**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త :** తెలంగాణలో చిరుత పులుల సంఖ్య వేగంగా తగ్గుతోంది. దేశంలోని ఛత్తీస్‌గఢ్, ఒడిశా, బీహార్, ఉత్తరాఖండ్, కేరళ, గోవా వంటి ఇతర రాష్ట్రాలలో చిరుతల సంఖ్య పెరుగుతుండగా అందుకు భిన్నంగా తెలంగాణలో చిరుతలు క్రమేపీ కనుమరుగు అవుతుండటం గమనార్హం. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో సైతం చిరుతల సంఖ్య చెప్పుకోదగ్గ స్థాయిలో పెరుగుతుండగా తెలంగాణలో ఈ సంఖ్య తగ్గుతుండటం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్‌టిసిఏ), వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా స్టేటస్ ఆఫ్ లియోపార్డ్స్ ఇన్ ఇండియా 2022 పేరుతో తాజాగా నిర్వహించిన సర్వే నివేదికను వెల్లడించింది. దీని ప్రకారం... రాష్ట్రంలో 2018లో చిరుతల సంఖ్య 334 ఉండగా, 2022 నాటికి ఆ సంఖ్య 297కు పడిపోయిందని లో స్పష్టం చేసింది. అయితే, గతంతో పోలిస్తే తెలంగాణలో చిరుత పులుల సంఖ్య 8 శాతం మేర తగ్గడానికి మానవ వన్యప్రాణుల సంఘర్షణ ఒక కారణం కాగా, రోడ్డు ప్రమాదాలు, అటవీ సిబ్బంది పర్యవేక్షణ లోపం మరొక కారణంగా పేర్కొంది.

దీనికి తోడు చిరుత పులుల చర్మం, వాటి శరీర భాగాలు అత్యంత ఖరీదైనవి కావడంతో వేటగాళ్లు వాటిని వేటాడి అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. రాష్ట్రంలోని ఉత్తర తెలంగాణ ప్రాంతంలో కవ్వాల్, ఆమ్రాబాద్ అభయారాణ్యాలు ఉన్నాయి. వీటిలో 2018లో మొత్తంగా 334 చిరుతలు ఉన్నట్లు రాష్ట్ర అటవీ శాఖ అంచనా పేర్కొంది. అయితే, వీటి సంఖ్య మరింతగా వృద్ధి చెందాల్సి ఉండగా, అందుకు భిన్నంగా మరింతగా తగ్గింది. ఇందుకు అటవీ శాఖ చిరుతలకు ఆవాసాలు కల్పించలేక పోవడం, వాటి సంఖ్య వృద్ధి చెందడానికి తగినంత ఆహారం, నీటి వసతి లేకపోవడం, క్షేత్ర స్థాయిలో కరెంట్ ఫెన్సింగ్ పెట్టడం వంటి కారణాలతో వాటి మనుగడ ప్రమాదకరంగా పరిణమించింది.

అయితే, చిరుతపులులను పరిరక్షించడానికి ఆయా జిల్లాల అటవీ శాఖ అధికారులు సరైన చర్యలు చేపట్టకపోవడమే రాష్ట్రంలో చిరుతల సంఖ్య క్రమేపీ కనుమరుగు కావడానికి కారణమనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా, అటవీ ప్రాంతంలోని సరిహద్దు గ్రామాల్లో నివసించే ప్రజలు చిరుతల కోసం ఎలక్ట్రిక్ కంచెలను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో విద్యుత్ షాక్‌కు గురై సైతం కొన్ని ప్రాంతాల్లో చిరుతలు మృత్యువాత పడుతున్నాయి. కాగా, ఇటీవల భారతదేశంలో చిరుతపులి స్థితి 2018ను విడుదల చేసిన సందర్భంగా కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ మాట్లాడుతూ కెమెరా ట్రాపింగ్ ద్వారా జంతువుల చిత్రాలను పొందడం, పులి గణన కోసం అనుసరించిన అదే పద్ధతిని ఉపయోగించి చిరుతపులి జనాభాను అంచనా వేయడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న చిరుతపులుల సంఖ్యను అంచనా వేయడం చాలా కష్టమని తెలంగాణ అటవీ శాఖ వైల్డ్ లైఫ్ కన్జర్వేటర్ మోహన్ సి.పరాగే అన్నారు.

గతంతో పోలిస్తే రాష్ట్రంలో ముఖ్యంగా అటవీ ప్రాంత విస్తీర్ణ బాగా తగ్గుతోందనీ, ఈ కారణంగా చిరుతలు ఆహారం కోసం అడవులను వీడి మైదాన ప్రాంతాలకు రావడంతో వేటగాళ్ల వేటకు బలై మృత్యువాత పడుతున్నాయని పేర్కొన్నారు. మరికొన్ని సందర్భాల్లో చిరుతలు అడవులలో ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళుతున్న సమయంలో రోడ్డు ప్రమాదాలకు గురై మరణించిన సంఘటలను సైతం గతంలో చోటు చేసుకున్నాయని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న చిరుత పులుల సంఖ్యను పరిరక్షించడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

అయితే, వేటగాళ్లు చిరుతల మాంసం, చర్మం, గోళ్లు వంటి శరీర భాగాలు విదేశాలలో అత్యంత ఖరీదు కావడంతో వాటి కోసం వేటాడుతున్నారనీ, ఈ చర్యలను నివారించడం కోసం సైతం స్థానిక పోలీసుల సహకారంతో తగిన చర్యలు తీసుకుంటున్నట్లు మోహన్ సి.పరాగే వివరించారు.

### ఎస్‌ఐబి కార్యాలయంలో హార్డ్‌డిస్క్‌లు, కాల్‌డేటా ధ్వంసం..

# డిఎస్‌పి ప్రణీద్‌కుమార్‌పై క్రిమినల్ చర్యలు?

## అరెస్టుకు రంగం సిద్ధం.. సిటీ పోలీసులకు కేసు బదలాయింపు

### సహకరించిన నాటి ఓఎస్‌డి ప్రభాకర్‌రావుపైనా చర్యలు?

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్‌ఐబి) డిఎస్‌పి ప్రణీత్ కుమార్ అలియాస్ ప్రణీత్ రావు వ్యవహారా న్ని ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించారు. 2007 బ్యాచ్‌కు చెందిన ఎస్‌ఐ ప్రణీత్ కుమార్ కొంతకాలం నల్లగొండలో పనిచేశాక ఎస్‌ఐబిలో సుధీర్ఘకాలంగా పనిచే స్తూ ఇక్కడే యాక్సలేటరీ పదోన్నతి ద్వారా డిఎస్‌పి వరకు ఎదిగారు. ఈ క్రమంలోనే ఎస్‌ఐబిలో ఎస్‌ఓటి హెడ్ స్థాయికి చేరారు. మావోయిస్టులతో పాటు పౌర హక్కు లు, ఎన్‌జిఓ నేతల కార్యకలాపాలపై నిఘా వేయడం ఈయన విభాగం పని. ఇదే సమయంలో కొన్నిసార్లు ఉగ్రవాద కార్యకలాపాలను కూడా చూసేవారు. రాష్ట్రంలో గ త డిసెంబర్ మూడవ తేదీన వెలువడ్డ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తరువాత అదే నెల తొమ్మిదవ తేదీన రాత్రి తొమ్మిది గంటలకు ఎస్‌ఐబి కార్యాలయంలోని తాను పర్యవేక్షించే విభాగానికి ప్రణీత్ కుమార్ వెళ్లినట్లు నిఘా విభాగం విచారణలో తేలంది. డిసెంబర్ ఏడవ తేదీన రాష్ట్రంలో కొత్త సర్కా రు కొలువు తీరడం తెలిసిందే. దీని తరువాత ప్రణీత్ రావు డిసెంబర్ తొమ్మిదవ తేదీన ఎస్‌ఐబి కార్యాలయానికి వచ్చి అక్కడి సిసి కెమెరాలను నిలిపివేసి ఎస్‌ఓటి విభా గంలో చొరబడి 42 హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేశారని నిర్ధారణ అయ్యింది. ఇదే సమయంలో కాల్ డిటైల్స్‌కు సంబంధించి వేల డాక్యుమెంట్లను ధ్వంసం చేసినట్లు తేలి ంది. ఈ కాల్ డిటైల్స్ ఎవరివనేది తెలియరావడం లేదు. విశ్వసనీయ సమాచారం మేరకు ఇవన్నీ కొందరు రాజకీయ నేతల ఫోన్ ట్యాపింగ్ తాలూకూ కాల్ డిటైల్స్‌గా భావిస్తున్నారు. అప్పట్లో కొందరు ప్రతిపక్ష నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు రావడం తెలిసిందే. మావోయిస్టులు, ఉగ్రవాదులు, పౌర హక్కుల నేతల ఫో న్‌లతో పాటు రాజకీయ నేతలు, ప్రముఖుల ఫోన్‌లను చట్ట విరుద్ధగా ట్యాపింగ్ చేసినట్లు అభియోగాలు వచ్చాయి. ఈ వివరాలు కొత్త సర్కారు హయాంలో వెలుగుచూ స్తే అనవసరంగా ఇబ్బందులు వస్తాయని భావించిన డిఎస్‌పి ప్రణీత్ కుమార్ వీటిని ధ్వంసం చేసి వుంటాడని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. కాగా ఎస్‌ఐబి కార్యాల యంలో అక్రమాలకు పాల్పడిన డిఎస్‌పి ప్రణీత్ కుమార్‌ను డిజిపి రవి గుప్తా సస్పెండ్ చేయగా దీనిపై విచారణ చేబట్టిన నిఘా విభాగం ఉన్నతాధికారులు ప్రణీత్ కు మార్‌పై క్రిమినల్ చర్యలకు సిద్ధవవుతున్నట్లు సమాచారం. ఈ ఉదంతంలో ప్రణీత్ కుమార్‌పై కేసు నమోదు చేసి అతన్ని అరెస్టు చేసే అవకాశాలు వున్నా యి. దీనికి సం బంధించి ఎస్‌ఐబి కార్యాలయం వున్న బేగంపేట్ పోలీసు స్టేషన్‌లో ప్రణీత్ కుమార్‌పై కేసు నమో దయ్యే వీలుంది.

**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
**E-PROCUREMENT TENDER NOTICE**

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

**NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s)**

**E0223O0356-** Procurement of Tooth Point and Adapters for TATA-HITACHI EX2600, EX1900&EX1200 Hydraulic Shovels under rate contract for a period of one year- 15.03.2024- 17.00 Hrs.

**E1423O0339-** Loading, Transportation and Delivering of Bottom Ash from KTPP Chelpur Bottom Ash ponds to KTK-1, KTK-5 and KTK-6 mines, Bhupalpalli Area for a period of three years - 16.03.2024-15.00 Hrs.

**E0523O0363-** Procurement of Bleaching Powder on rate contract basis for a period of one year for use at various areas in SCCL- 16.03.2024-17:00 Hrs. **GM(MP)**

**NIT/Enquiry No.- Description/Subject/Estimated Contract Value - Last date and time**

**CRP/CVL/MMR/TN-83/2023-24, Dt: 29.02.2024-** Maintenance of filter beds & GLSR sump at Shanthikhani to two years period i.e., 2024-25 and 2025-26 at Bellampalli township, Mandamarri area, Mancherial Dist, T.S. (Invited under earmarked works - **Constractors belonging to Waddera/Sagara/Uppara community only are eligible)** - Rs. 56,50,575/- - 15.03.2024 - 04.30P.M.

**CRP/CVL/KGM/TN/-84/2023-24, Dt.02.03.2024** - Laying of renewal coat to colony internal roads at Ramavaram, Kothagudem Area, Bhadradri Kothagudem District, Telangana State Rs. 1,15,84,589/- -18.03.2024- 04.30 P.M.

**CRP/CVL/RG-III/TN-59(2)/2023-24, Dt: 01.03.2024-** Drilling of 165mm dia bore wells - 60Nos at R&R center, Bittupalli for the PDFs of Akkepalli village for RGOC-II expansion project, RG-III Area, Godavarikhani, Peddapalli Dist., Telangana State. ("invited under earmarked works- Contractors belonging to SC community only are eligible"). Rs. 85,80,204/- -15.03.2024- 04.30 P.M. **GM(Civil)**

**CW/RD/e-98/2023-24, dt.26.02.2024** - Providing cement concrete roads and CC Drains (Phase-II) in Rejarla village, Sathupalli Kothagudem area Khammam Dist., Telangana State (Under community Resource Augmentation plan)- Rs.40,50,488/- - 12.03.2024 - 04.30 P.M. **GM (KGM)**

PR/2023-24/ADVT/MP/CVL/KGN/86
**DIPR.No.11294-PP/CL/Advt/1/2023-24. Dt: 05.03.2024**


## ఎన్టీఆర్, హృతిక్ 'వార్ 2'





యంగ్ టైగర్ ఎన్టీఆర్, బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్‌ల కలయికలో అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ మూవీ 'వార్ 2'. ఇండియన్ సినిమా వద్ద మోస్ట్ అవైటెడ్‌గా ఉన్న మల్టీస్టారర్ మూవీగా పేరొందింది.. ఈచిత్రంపై ఓ సాలిడ్ అప్‌డేట్ ఒకటి హృతిక్‌కు సంబంధించి వైరల్ అవుతోంది. దీని ప్రకారం మార్చి 7 నుంచి వార్2 లో హృతిక్‌పై సన్నివేశాల చిత్రీకరణను జపాన్‌లో స్టార్ట్ చేయను న్నారని తెలిసింది.. జపాన్ లోని షావోలిన్ టెంపుల్ వద్ద హృతిక్ ఎంట్రీ సీన్స్ చిత్రీకరించనున్నారు.. కాగా ఎన్టీఆర్ విషయానికొస్తే,, ఆయన ఈచిత్రం కోసం ఏప్రిల్‌లో జాయిన్ అవుతారని తెలుస్తోంది.. ఈ విషయాలు సోషల్ మీడియాలో ఫ్యాన్స్‌లో వైరల్ అవుతున్నాయి. యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాణం వహిస్తుండగా, వచ్చే ఏడాది ఆగస్టులోఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిసింది.

## నేనూ ఎదురుచూస్తున్నా...



స్టార్‌యాక్టర్ మహేష్‌బాబు తాజాగా గుంటూరు కారం మూవీతో ప్రేక్షకులను మెప్పించారు.. తన తదుపరి చిత్రాన్ని దిగ్గజ దర్శకుడు రాజమౌళితో ఎస్ఎస్ఎంబి 29వ మూవీ చేయబోతున్నారు. తాజాగా ప్రముఖ జాతీయ దినపత్రికతో ఆయన ముచ్చటించారు.. ఇటీవల తాను నటించిన గుంటూరు కారం మూవీ కొన్ని సవాళ్లను ఎదుర్కొన్నాకూడా మొత్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుని విజయవంతం కావటం ఆనందంగా ఉందన్నారు. అలాగే నా కెరీర్‌లో మురారి, పోకిరి , శ్రీమంతులు సినిమాలు కెరీర్‌న గణనీయంగా మార్చేశాయన్నారు.. ఈ మూడు ప్రాజెక్టుల్లో ప్రతి ఒక్కటి ముఖనయంగా కథాకథనం, విభిన్న కోణాలను అన్వేషించటానికి, ప్రేక్షకులతో ఎంతో కనెక్ట్ అవ్వటానికి ఉపయోగపడ్డాయని వ్యాఖ్యానించారు. త్వరలో చేయనున్నరాజమౌళిగారి సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలో ప్రారంభంకానున్న ఈ సినిమా కోసం ఎంతోఎగ్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నానని మహేష్ పేర్కొన్నారు.

## మిడిల్ క్లాస్ రాముడు

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఈచిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఫ్యామిలీ స్టార్ సినిమాను, ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈసినిమాను హోల్‌సమ్ ఎంటర్‌టైనర్‌గా డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు.



ఫ్యామిలీ స్టార్ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరి స్తున్నారు. ఈసినిమాను ఏప్రిల్5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబో తున్నారు. తాజాగా విడుదలైన ఫ్యామిలీ స్టార్ టీజర్‌లో గోపీసుందర్ కంపోజ్ చేసిన దేఖోరో దెఖో.. సాంగ్‌తో హీరో క్యారెక్టరైజేషన్‌ను వర్ణిస్తూ సాగిన ఈ టీజర్ ఆకట్టుకుంది.. సర్ నేమ్‌కు సరెండర్ అయి, ఫ్యామిలీ అంటే వీక్‌నెస్ ఉన్న కలియుగ రాముడిగా హీరోగా విజయ్ దేవరకొండను ఈ టీజర్‌లో చూపించారు.. దేవుడి పూజలతో సహా ఇంటిపనులన్నీ చెసుకుంటూ, తన కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూసుకుంటాడు హీరో.. వాళ్ల జోలికి ఎవరైనా వస్తే మడత పెట్టికొడ తాడు.. అతను వేస్తే బడ్జెట్ షాక్, ప్లాన్ గీస్తే ప్రాజెక్టు షేక్ అవుతుంది. టీజర్ చివరలో హీరోయిన్ మృణాల్ 'నను కాలేజ్‌కు వెళ్లాలి.. కొంచెం దించేస్తారా? అని అడిగితే.. లీటర్ పెట్రోల్‌కొట్టిస్తే దించేస్తా... అంటాడు హీరో.. ఇలా హీరోక్యారెక్టర్‌లో ఉన్న హోమ్లీ, మ్యాన్లీ లవ్‌లీనెస్‌తో టీజర్ ఆకట్టుకుంది..ఫ్యామిలీ, క్లాస్, మాస్ లవ్, యాక్షన్ ఎలిమెంట్స్‌తోకట్ చేసిన టీజర్ కంప్లీట్ మూవీని షార్ట్‌గా చూసిన ఫీలిగ్ కల్గించింది.. ఈ సమ్మర్‌కు కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లా ఫ్యామిలీ స్టార్ సినిమా ఉండబోతున్నట్టు టీజర్ క్లారిటీ ఇచ్చింది.

**విశ్వక్‌సేన్ తాజా చిత్రం గామి.. విద్యాధర్ కాగిత దర్శకత్వం వహించారు.. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పైకారీనతక్ శబరీష్ నిర్మించారు.. చాందినీ చౌదరి హీరోయిన్‌గా నటించింది. ఈసినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు.. వి.సెల్యులాయిడ్ ప్రజెంట్ చేస్తోంది... ఈచిత్రం మార్చి 8న విడుదలకానుంది. ఈనేపథ్యంలో దర్శకుడు విద్యాధర్ కాగిత మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

నిజంగా జరిగిన ఓ సంఘటన నాకు చాలా ఎక్సయిట్ చేసింది. ఆ ఐడియానే రాసిపెట్టుకున్నాను.. దీంతోపాటు హిమాలయాల పర్వాతాలు, మంచు అక్కడి ప్రయాణం అంటే నాకు చాలా ఇష్టం.. అలాగే విఠలాచార్య లాంటి సాహస కథలు ఇష్టం. ఇవన్నీ కలసి ఒక ఆలోచనగా మారాయి.. మనకి దొరికిన బడ్జెట్‌లో తీసేద్దామనే ఆలోచనతో స్టార్ట్‌చేశాం. క్రౌడ్ ఫండ్ కోసం ఒక పిచ్ వీడియో చేశాం.. దాని ద్వారా వచ్చిన డబ్బులతో సినిమాను స్టార్ట్‌చేశాం. ఒక గ్లింప్స్ చూసి యూవీ



## 'గామి' మూవీ ఎంగేజింగ్‌గా ఉంటుంది

క్రియేషన్స్ వారు రావటం జరిగింది. విశ్వక్‌ను అనుకున్నాం.. మాకు ఒకటి కావాలి అందుకోసం ఎంతవరకైనా చేసుకుంటూ వెళ్లాం. అవతార్‌ను కూడ పదేళ్ల తీస్తారు.. దాన్నిడిలే అని చెప్పలేం కదా.. కొత్తగా చేస్తున్నాని భావించాం.. కాబట్టి సమయంపట్టిందనే భావన రాలేదు. గామి మూవీ అంతా ఎంగేజింగ్‌గా ఉండనుంది.. తర్వాత ఏం జరగబోతుందనే క్యూరియాసిటీ ప్రేక్షకుల్లోఉంటుంది.. డ్రామా చాలా అద్భుతంగా ఉంటుంది. గామి అంటే సీకర్. గమ్యాన్నిచేర్చేవాడు.. ఇందులో ప్రధాన పాత్రకు ఒక గమ్యం ఉంటుంది.. దాన్ని ఎలా చేశాడనేదిచాలా ఆసక్తికరంగా ఉంటుంది.

## 'మనం సైతం' కాదంబరి కిరణ్‌కు రోటరీ అవార్డు

'మనం సైతం'అంటూ పదేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నటుడు కాదంబరి కిరణ్‌కు అరుదైన గౌరవం లభించింది.. ఆయన రోటరీ క్లబ్ ఒకేషన్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ ఎఫ్ఎన్‌సిసిలో జరిగిన రోటరీ క్లబ్ ఒకేషనల్ ఎక్సలెన్స్ అవారునడ వేడుకల్లో తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం చేతులమీదుగా ఈ అవార్డును కాదంబరికి అందించి సత్కరించారు.. కాందబరి సేవా కార్యక్రమాలు ఆదర్శనీయంగా ఉన్నాయని



ప్రశంసించారు.. కార్యక్రంలో రోటరీ క్లబ్ హైదాబాద్ ఈస్ట్ జోన్ నిర్వాహకుడు సీవీ సుబ్బారావు, సుదేష్‌రెడ్డి, టిఎన్ఎం చౌదరి తదితరులు మాట్లాడుతూ, సేవా రంగం నుంచి కాదంబరి కిరణ్, సినిమా రంగం నుంచి జయసుధ, సంగీతం నుంచి విజల్ రమణారెడ్డి వైద్యరంగం నుంచి డాక్టర్ సాయి పద్మ అవార్డులు అందుకున్నవారిలోఉన్నట్టు తెలిపారు. అనంతరం కాదంబరి మాట్లాడుతూ, ఒకరికొకరం సాయం చేసుకోకపోతే మానవ మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని అన్నారు.. కరోనఆ సమయంలో 50వేల మంది నిస్సహాయకులకు సాయం చేసినట్టు తెలిపారు. అనాథ, వృద్ధాప్య అశ్రమం, ప్రారంభించి వారికి సేవ చేసుకోవటమే నా జీవిత లక్ష్యమన్నారు.



న్యూ ఫొటో లుక్: అనన్యా పాండే

**పాన్ ఇండియా మూవీ 'రికార్డు బ్రేక్'. నిహార్‌కపూర్ హీరోగా నటిస్తున్నారు..ఈచిత్రానికి చదలవాడ శ్రీనివాసరావు దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని మార్చి 9న ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో చదలవాడ శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు..**



## 'రికార్డు బ్రేక్' మంచి సినిమాగా నిలిచిపోతుంది

**రెండేళ్లపాటుగా నిర్మించటం అదేవిధంగా ఈసినిమాపైన ఇంత ఖర్చు పెట్టటానికి కారణం?**

గతంలో హీరోలు, హీరోయిన్ల రెమ్యూనరేషన్‌లుతక్కువగా ఉండేవి. డైరెక్టర్లు., నిర్మాతలు కూడ ఇంతమంది లేరు.. కానీ ప్రస్తుత పరిస్థితులు మారిపో యాయి.. బిచ్చగాడు లాంటి సినిమా నిర్మించిన తర్వాత కంటెంట్ ఉంటే ప్రేక్షకులు ఏ సినిమానైనా సక్సెస్ చేస్తారు అన్పించింది.. అందుకే ప్రజలు, మనసుకి హత్తుకునే విధంగా నిజానికి దగ్గరగా నమ్మకతో చాలా ఖర్చుపట్టి ఈసినిమాను నిర్మించాం.

**'రికార్డు బ్రేక్' అనే టైటిల్ ఈసినిమాకు జస్టిఫికేషన్ ఎలా అనుకున్నారు?**

> ఎక్కడో తెనాలిలో చిన్న కర్రల వ్యాపారం చేసేవాడిని.. సినీ కళామతల్లి వల్ల ఇండస్ట్రీలోకి నిలదొక్కుకున్నాను.

> నేను బ్రతికుండగా పెద్ద హీరోలతో పెద్ద బడ్జెట్ సినిమాలు చేయను. నేను ఇంత ఆరోగ్యంగా ఉండటానికి కారణం పెద్ద బడ్జెట్ పెద్ద హీరోల సినిమాలు చేయకపోవటమే.

ట్రైలర్ రిలీజ్ అయినపుడు వచ్చిన స్పందన .. అలాగే శనివారం మీడియాకు వేసినషోలో వచ్చిన స్పందన చూసి అందరూ ఈ సినిమాకు ఇది కరెక్ట్‌టైటిల్ అనిచెప్పటంతోమాకు శాటిస్ఫాక్షన్ అన్పించింది... ఈసినిమాకు ఇదే యాప్ట్ టైటిల్ అని అందరూ అన్నారు.. సినిమా రిలీజ్ అయ్యాక ప్రేక్షకుల కూడ ఇదే ఫీలవుతారు.

**ఈసినిమాకు హీరోలు వీళ్లు అని ముందే అనుకున్నారా?**

ప్రజెంట్ ఉన్న హీరోల్లో అంతా బాడీ ఉన్న వాళ్లు వెయిట్ పుటప్ చేయగలిగినవాళ్లు ఎవరూలేరు.. అప్పటి కాలానికి ఒక రామారావుగారు, కృష్ణంరాజుగారు ఉంటే కరెక్టుగా సరిపోతుంది. ఇపుడు వీల్లు కరెక్ట్‌గా సెట్ అయ్యారు.

**కొత్త హీరోల పైన ఇంత బడ్జెట్ పెట్టటం అనేది కరెక్ట్ అన్పించిందా?**

సినిమా రిలీజ్ అయ్యాక ప్రజలకు గుండెల్లో రికార్డు బ్రేక్ మంచిసినిమాగా నిలిచిపోవాలి.. అందుకోసమే ఎక్కడా రాజీపడకుండా తీసిన సినిమా ఇది.

**ఈసినిమాను 8 భాషల్లో రిలీజ్‌చేయటానికి మీ పాషన్ ఏంటి?**

ఎక్కడో తెనాలిలో చిన్న కర్రల వ్యాపారం చేసేవాడిని.. సినీ కళామతల్లి వల్ల ఇండస్ట్రీలోకి నిలదొక్కుకున్నాను.. నాకు మంచిమిత్రులు దొరికారు.. వాళ్లు నాకు సపోర్ట్ చేయటం నేను వాళ్లకు సపోర్ట్ చేయటం ఇలా ఇంద్రస్ట్రీలో ఎదిగి ఈ పొజిషన్‌లో ఉన్నాను.. నాకు నిద్రలో కూడ సినిమాలంటే ఇష్టం.

**అప్పట్లో 'హెడ్‌కానిస్టేబుల్ వెంకట్రామయ్య' తీశారు. ఇపుడేమో రికార్డు బ్రేక్ .. ప్రజెంట్ జనరేషన్‌కు సినిమా ఎలా నచ్చుతుందని అనుకుంటున్నారు?**

అప్పట్లో ఆసినిమా మంచి సినిమా.. విజయవాడ, వైజాగ్ లాంటి ప్రాంతాల్లో బాగా ఆడింది.. అపుడున్న కాంపిటీషన్‌కి పెద్ద సినిమాలతో కొంతవరకు పోటీపడలేకపోయింది.. కానీ ఇపుడు ఈ రికార్డుబ్రేక్ కచ్చితంగా మంచిసినిమాగా నిలుస్తుంది.

**ప్రస్తుతం నిర్మాత, దర్శకుడు రిలేషన్ ఎలా ఉందనుకుంటున్నారు?**

గతంలో డైరెక్టర్, ప్రొడ్యూసర్ భార్యభర్తలుగా ఉండేవారు.. ఇపుడు డైరెక్టర్, హీరో ఒకటయ్యి ప్రొడ్యూసర్‌కి అంత విలువ ఇవ్వట్లేదు. సినిమాల సక్సెస్‌రేట్ తగ్గటానికి ఇదే మెయిన్ ప్రాబ్లమ్.

**ఈ సినిమాతో డైరెక్టర్‌గా కంటిన్యూ అవుతారా?**

ఈసినిమా ద్వారా నేను డైరెక్షన్ నేర్చుకున్నా.. ఇది సక్సెస్ తర్వాత మంచి టెక్నికల్ వాల్యూస్‌తో వార్నర్ బ్రదర్స్ తీసే సినిమా కంటే గొప్ప సినిమా తీసి చూపిస్తా.. ప్రేక్షకులందరూ సినిమా చూసి పాస్ మార్కులు ఇస్తే డైరెక్షన్‌లో ఇంకా మంచిసినిమాలు తీస్తా.

## సరికొత్తగా రాబోతున్న నవదీప్ 2.0 లవ్, మౌళి



నవదీప్ కొంత విరామం తర్వాత హీరోగా, సరికొత్తగా నవదీప్ 2.0గా కన్పించబోతున్న చిత్రం లవ్,మౌళి . విభిన్నమైన వైవిధ్యమైన ఈచిత్రానికి అవనీంద్ర దర్శకుడు. నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి నిర్మాణ పనులు సిస్పేస్ బాధ్యతలు తీసుకుంది.. ఈచిత్రం నుంచి అప్‌డేట్ ఆకట్టుకున్నాయి.. తాజాగా ఈచిత్రం నుంచి షీ ఈజ్‌రియల్ ..అనే లిరికల్ వీడియోను విడుదల చేశారు.. గోవింద్ వసత్ స్వరాలు అందించారు.. అనంత్ శ్రీరామ్ సాహిత్యం అందించారు.. శరత్ సంతోష్, జిబా టామీ ఆలపించారు.. దర్శకుడు మాట్లాడుతూ, ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన నవదీప్‌లుక్‌తోపాటు, సాంగ్, టీజర్‌కు మంచిస్పందన వచ్చిందన్నారు. డిఫరెంట్‌కాన్సెప్ట్‌తో ఉంటుందన్నారు.నా లఫ్‌లో జరిగిన ప్రేమకథలకు ఫలితమే ఈచిత్రమని ఆయన వెల్లడించారు.

**మాచో హీరో గోపీచంద్ తాజాయాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా..ఎ.హర్ష దర్శకత్వం వహించారు.. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోమన్ లావిష్‌గా నిర్మించారు. ప్రియాభవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటించారు.. మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో మంగళవారం హీరో గోపీచంద్ మీడియాతో మాట్లాడారు.**



## 'భీమా' కమర్షియల్ ప్యాక్డ్‌మూవీ..

**'భీమా'జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?**

సినిమా సహనిర్మాత శ్రీధర్‌గారు, కోవిడ్ సమయంలో దర్శకుడు హర్షని పరిచయంచేశారు. అపుడు ఒక కథ చెప్పారు.. కథ బాగుంది కానీ, ఇలాంటి సమయంలో వద్దనిపించింది.. పోలీసుకి సంబంధించి ఏదైనా డిఫరెంట్ కథ ఉంటేచెప్పమన్నాను.. ఎనిమిది నెలల తర్వాత భీమా కథ చెప్పారు. క్యారెక్టరైజేషన్ చాలా నచ్చింది.. అలాకథలోని సెమీ ఫాంటసీ ఎలిమెంట్ కూడ నచ్చింది.. అలా భీమా ప్రారంభమైంది.

**'భీమా'ని బ్రహ్మారాక్షసుడు అంటున్నారు.. పాత్ర ఎలా ఉండబోతుంది?**

రాక్షసుడిని చంపాలంటే బ్రహ్మారాక్షసుడు రావాలని అలా పెట్టారు. భీమా కమర్షియల్ ప్యాక్డ్ మూవీ.. పాత్రలో చాలా ఇంటెన్సిటీ ఉంటుంది.. ప్రేమ, ఎమోషన్స్, రొమాన్స్ ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి... సినిమా చూసి బయటికి వచ్చాక భీమా ప్రేక్షకుడి మనసులో నిలబడిపోతాడనే నమ్మకం ఉంది.. ఈ కథలోసెమీ ఫాంటసీ ఎలిమెంట్‌ను దర్శకుడు చాలా అద్భుతంగా ట్రెండ్ చేశాడు... ప్రతియాక్షన్ సీక్వెన్స్‌లో అద్భుతమైన ఎమోషన్ ఉంటుంది..ఎమోషన్ ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది..

**ఇప్పటికే మీరు పోలీసు పాత్రలు చేశారు కదా.. వాటికీ భీమాకి ఎలాంటి వైవిధ్యం ఉంటుంది?**

గోలీమాంలో డిఫరెంట్ కాప్. ఆంధ్రుడు లవ్‌స్టోరీ మీద నడుస్తుంది.. కానీ దాని నేపథ్యం పోలీసు కథే.. శౌర్యం కూడ భిన్నమైన కథ. ఈ మూడు చిత్రాలకు పూర్తి వైవిధ్యమైన పాత్ర భీమా.. ఇలాంటి పోలీసు కథలోసెమీ ఫాంటసీ, ఎలిమెంట్ చాలా కొత్తగా ఉంటుంది.. అదే నాకు చాలా ఆసక్తిని కల్గించింది.. ప్రేక్షకులకు కూడ నచ్చుతుందనే నమ్మకం ఉంది.

**చాలా మంది అఖండతో పోలుస్తున్నారు కదా.. కథ విన్నపుడు మీకు అలా అన్పించిందా?**

లేదు. అఘోరాలు, కలర్ పాలెట్, మ్యూజిక్ వలన అలా అన్పించవచ్చు... ఏమో కానీ భీమా పూర్తిగా డిఫరెంట్ స్టోరీ. అయితే నిజంగా అఖండ పోలిస్తే మంచిదేగా (నవ్వుతూ), భీమా పరశు రామ క్షేత్రంలో జరిగే కథ.. అందుకే అలాంటి నేపథ్యం తీసుకున్నాం.

**ఈ కథ విన్నపుడు మీరు ఎలాంటి ఇన్‌పుట్స్‌ఇచ్చారు?**

కథ విన్న తర్వాత నాకు అన్పించింది చెప్పాను.. అయితే హర్ష చాలా అనుభవం ఉన్నదర్శకుడు. చాలా అద్భుతంగా తీశాడు.. చాలా ఆసక్తికరమైన్ స్క్రీన్‌ప్లే చేశాడు.. చాలా గ్రిప్పింగ్‌గా ఉంటుంది.. మలుపులు, సెమీ ఫాంటసీ ఎలిమెంట్స్ చాలా కొత్తగా ఉంటాయి..

**హీరోయిన్ల పాత్రలు ఎలా ఉంటాయి?**

ప్రియాభవానీ శంకర్, మాళివిక శర్మ ఈ రెండు పాత్రలు సినిమాలోచాలా కీలకంగా ఉంటాయి.. కథకు కావాల్ని పాత్రలు, పాత్రలకు ఒక పర్పస్ ఉంటుంది.

**మీరు ప్రభాస్‌కలసి సినిమా చేసే ప్లానింగ్ ఉందా?**

మేం కలిసి సినిమా చేయాలని అనుకుంటున్నాం. ఎపుడు టైం వస్తుందో తెలీదు. చేస్తాం

**కొత్త సినిమాల గురించి?**

శ్రీను వైట్ల గారితో చేస్తున్న సినిమా ముప్పైశాతం పూర్తయింది.. తర్వాత ప్రసాద్‌గారితో ఒక సినిమా ఉంటుంది. రాధతో ఒక కథ వర్క్ జరుగుతోంది.. అది యూవీ క్రియేషన్స్‌లో ఉంటుంది.

## ప్రేక్షకులకు కొత్త అనుభూతి...

వెంకట శివ సాయి ఫిల్మ్స్ పతాకంపై మణికొండ రంజిత్ సమర్పణలో సత్యరాజ్‌ను దర్శకుడిగా పరిచం చేస్తూ ముత్యాల రామదాసు , నున్నా కుమారి సంయుక్తంగా నిర్మించిన చిత్రం రాజుగారి అమ్మాయి. నాయుడుగారి అబ్బాయి. నూతన తారలు రవితేజ నున్నా హీరోగా,



నేహ జురెల్ హీరోయిన్‌గా నటించారు. రామిశెట్టి వెంకట సుబ్బారావు కలవకొలను సతీష్ సహనిరానమతలు. మార్చి 9న ఈచిత్రం విడుదలకానుంది. నేపథ్యంలో హీరో రవి తేజ, దర్శకుడు సత్యరాజ్ మీడియాతో మాట్లాడారు. ముందుగా దర్శకుడు మాట్లాడుతూ, సినిమాలపై ఆసక్తి ఎక్కువ అని, ఏడాది క్రితం ఈసినిమా కథను జబర్దస్త్ బాబీ మేమంతా కలిసినపుడు ఈ స్టోరీ లైన్ చెప్పానని , అందరూ బాగుందన్నారని అన్నారు. వారం రోజుల్లో డెవలప్ చేసి చెప్పిన తర్వాత వాళ్లకు ఇంకా నచ్చిందని ఇది సినిమాగా చేస్తే బాగుంటుందని అనుకుని ఆ తర్వాత హీరోని కలవటం జరిగిందని తెలిపారు. సినిమాలోని రెండు పాత్రలను ఆధారం చేసుకుని టైటిల్ పెట్టామన్నారు.రెండు కుటుంబాల మధ్య జరిగే ఇంటెన్స్ స్టోరీ అన్నారు. కులాల ప్రస్తావన ఉండదని, కథ ఎంత కొత్తగా ఉంటుందనేది స్క్రీన్‌పై చూస్తేనే అర్థమవుతుందన్నారు. హీరో తేజ నున్న మాట్లాడుతూ, రొమాంటిక్ సన్నివేశాల్లో కొంచెం భయపడ్డానని అన్నారు. మేకర్స్ ఈసినిమాకు రెండుకళ్లుగా నిలిచారని వారి వల్లే ఈచిత్రం ఇంతలా ముందుకు వెళ్లిందన్నారు. చిన్న సినిమా కాస్త పెద్ద సినిమాగా మారిపోయిందన్నారు. దర్శకుడు నా నుంచి ఆయనకు కావాల్సిన నటనను బాగా రాబట్టుకున్నారని అన్నారు. హీరోగా నూటికి నూరుశాతం సంతృప్తిచెందానని తెలిపారు.

## ఘనంగా 'మాయ' ప్రీరిలీజ్ ఈవెంట్

విన్ క్లౌడ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీలక్ష్మీ పిక్చర్స్ పతాకంపై జీరోప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మాయ' .రాజేష్ గొరిజవోలు నిర్మాణ సారధ్యంలో రమేష్ నాని దర్శకత్వంలో తెరకెక్కిన మాయ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. మిస్టీరియస్ థ్రిల్లర్ ఎమోషనల్



డ్రామాగా తెరకెక్కిన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉంటుందని తాజాగా విడుదలైన ట్రైలర్ తెలియజేసింది.. దర్శకుడు రమేష్ నాని మొదటిసారి ఇంటికొచ్చి, ఈస్టోరీ చెప్పినపుడు , స్క్రీన్‌ప్లే విన్న వెంటనే సినిమా మంచి విజయం సాధిసనఉతందని నమ్మినట్టుహీరో కిరణ్ అవల తెలిపారు.. ప్రివ్యూ చూసినపుడు నా నమ్మకం నిజమైందని తెలిసిందన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సత్యం రాజేష్, అనుదీప్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సురేష్ కొండేటి, నిర్మాత రాజేష్ గిరిజవోలు, దర్శకుడురమేష్ పాల్గొన్నారు.

6-3pg9Cheli:6-3pg9Cheli.qxd 05-03-2024 16:45 Page 1



# మహిళలు మహారాణులు

**మానవ సమాజంలో మహిళల పాత్ర మహోన్నతమైనది. తల్లిగా, గృహిణిగా కూతురుగా మహిళలు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి.** అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టించగలరు. నేడు మహిళలు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో కీలక భూమికను పోషించడమే కాకుండా, విశేషంగా రాణిస్తున్నారు. కుటుంబానికి చేయూతనందించడంతోపాటు వారు ఎంచుకున్న రంగాల్లో ప్రతిభను చాటుతూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళుతున్నారు. స్వయం శక్తితో ఉపాధిని అందిపుచ్చుకుంటున్నారు.

పురుషులతో సమానంగా ఉద్యోగ, ఉపాధి రంగాల్లోనూ పోటీ పడుతున్నారు. నిన్నటి వరకూ కేవలం ఇంటికీ, వంటింటికే పరిమితమైన మహిళలు, నేడు తనదైన ఆస్తిత్వాన్ని చాటుకుంటూ, అన్నింటిలో తామూ సగమని నిరూపించుకుంటున్నారు. మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోతున్నారని చెప్పుకునేందుకు గొప్పగా ఉన్నా, నిత్యం అత్యాచారాలకు, గృహహింసకు, వివక్షకు గురవుతూ ఉండటం బాధాకరం. వేధింపులు, హేళనలు, అవమానాలు నేడు మహిళలు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలు. మహిళలు తెగువ చూపించడమే వీటన్నిటికి పరిష్కారం. ఎవరిపైనా ఆధారపడకుండా తననుతాను రక్షించుకునే శక్తిని పొందాలి. స్త్రీల వదనంపైన ఎప్పుడూ చిరునవ్వులు విరబూయాలంటే, సామాజికంగా, ఆర్థికంగా మహిళలకు పురుషులతో సమానంగా తగిన ప్రాధాన్యత కల్పించాలి. మనకు ఎన్నో చట్టాలున్నాయి. కానీ, వాటిని అమలు పరచడంలో అధికారుల లోపం కనబడడంతో నిత్యం మహిళలపై అకృత్యాలు జరుగుతున్నాయి. మన పాలకులు చెబుతున్నవి ఆచారణలో జరగడం లేదు. ఇప్పటికైనా మహిళలకు మరింత భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉంది. తల్లి గర్భంలో ఉన్నప్పటినుంచి జీవితము ముగిసేవరకు ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నా, తన పైనే ఆధారపడి జీవిస్తున్న పురుషుడిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ రావడం నిజంగా పురుషుల అదృష్టం. అందుకే ఆమెను త్యాగమూర్తి అన్నారు. లాలించే తల్లిగా, ప్రేమను పంచే అర్థాంగిగా నేటి సమాజానికి స్ఫూర్తి. రేపటి సమాజానికి వెలుగు మహిళ. ప్రపంచంలో ముందుకు వెళుతూ అభివృద్ధిలో, ఆధునిక జీవనపథంలో దూసుకుపోతూ మగవాళ్ళకు తీసిపోమంది. ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని అధికమిస్తూ నిరాశను దరజేరనీయక, మొక్కవోని ఆత్మ విశ్వాసమే ఆలంబనగా మహిళలు ప్రగతిపథంలో పయనించడం శుభపరినామం. ఇలాగే నిత్యం తమ హక్కులను నిలబెట్టుకోవడం కోసం నిరంతర పోరాటం జరుపుతూనే ఉండాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు అన్ని రంగాలలో పురుషులకు ధీటుగా సమైక్య శక్తులుగా, సాహస మూర్తులుగా ఉద్యమించాలని కోరుకుంటూ..



- కాయల నాగేంద్ర,

# ఆర్థిక వృద్ధిలో మహిళలు

**అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా..**

**మహిళా సాధికారత లేకుండా దేశ శ్రేయస్సుని ఊహించలేం అది సాధించాలంటే.. విధానాల్లో మార్పులతో పాటు సామాజిక చైతన్యం, కుటుంబ ప్రోత్సాహం ఎంతో అవసరం.**



ప్రపంచ జనాభాలో సగం మంది మహిళలే. అదే మన దేశానికి వస్తే ప్రతి 100 మంది పురుషులకు 1020 మంది మహిళలు ఉన్నారంటోంది తాజా ఆర్థిక సర్వే. అందుకని దేశ జిడిపిలోనూ వీరి వాటా ఎక్కువే అనుకుంటే మాత్రం మీరు పొరపడినట్లే. ఎలాగంటారా? ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం స్వాతంత్ర్యం వచ్చినప్పుడు 9 శాతంగా ఉన్న మహిళా అక్షరాస్యత ఇప్పుడు 77 శాతానికి చేరింది. ఎంతోమంది ఆడపిల్లలు ఉన్నతంగా చదివినా.. సంప్రదాయాలు, కట్టుబాట్లు.. వంటి వాటి కారణంగా ఉపాధికోసం గడప దాటడం లేదు. దీనికి పని వాతావరణంలో సమస్యలు, వేతనాల్లో వ్యత్యాసాలు, లైంగిక వేధింపులు.. వంటి మరెన్నో అంశాలు తోడై వారిని ఆర్థిక సాధికారత దిశగా అడుగు వేయనీయడం లేదు. అలాగని వారు ఏ పనీ చేయరనుకునేరు.. ఇంటి పట్టునే ఉండి ఇల్లాళ్లు చేసే శ్రమకి లెక్క కట్టడం, విలువ చెప్పడం కష్టమే.

దీంతో పడ్డ కష్టానికి ప్రతిఫలంగా ఆదాయం అందుకోలేకపోవడం, ఇతరత్రా మరెన్నో కారణాలు..

దేశ జిడిపిలో మహిళల భాగస్వామ్యాన్ని తక్కువగా చూపిస్తున్నాయి. మరోపక్క అభివృద్ధి చెందిన దేశాల జీడిపిలో మగువల వాటా చాలా ఎక్కువగా ఉంది. 2015 నాటి లెక్కల్నే పోల్చి చూసుకుంటే చైనా, తూర్పు ఐరోపా, మధ్య ఆసియాలో అత్యధికంగా జీడిపిల్లో స్త్రీల వాటా 41 శాతం ఉంటే, ఉత్తర అమెరికాలో 40 శతం వాటా వీరిదే. మొత్తంగా ప్రపంచ జిడిపి సగటుని లెక్కించినా 37 శాతం మహిళల నుంచే వస్తోంది. కానీ, భారత్ విషయానికి వస్తే అది 17-18 శాతంగానే ఉంది.

**అది సరిపోదు...** గతంతో పోలిస్తే కార్పొరేట్ బోర్డు రూముల్లో లింగ వైవిధ్యాన్ని సాధించగలిగాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టార్టప్‌ల పరంగా భారతదేశం మూడో అతిపెద్ద ఎకోసిస్టమ్‌ని కలిగి ఉంది. వీటిల్లో పదిశాతం స్టార్టప్‌లకు మహిళలే యవస్థాపకులుగా ఉన్నారు. ప్రస్తుతం, భారతదేశంలో ఉత్పాదక శక్తి ఉన్న స్త్రీలు 43.2 కోట్లు ఉండగా, వీరిలో 34.3. కోట్ల మంది అసంఘటిత రంగంలో ఉపాధి పొందుతున్నారు. వ్యవసాయేతర ప్రతి ఐదు వ్యాపారాల్లో ఒకటి ఆడవారే నడుపుతున్నారు. స్వయం ఉపాధికోసం తీసుకునే ముద్రా రుణ గ్రహీతల్లో 70 శాతం మంది మహిళలే. ఆ మధ్య 250 భారతీయ కంపెనీల్లో చేసిన అధ్యయనం ప్రకారం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ హోదాల్లో నిలదొక్కుకుంటోన్న మహిళల వాటా 55 శాతం పెరిగిందట. అయినప్పటికీ ఈ వాటా ఇంకా పెరగాలి. స్త్రీల ఆర్థిక భాగస్వామ్యం, అవకాశాలకు సంబంధించి వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఓ నివేదిక ఇచ్చింది. అందులో 146 దేశాలకు ర్యాంకులు ఇవ్వగా భారత్‌ది 142వ స్థానం. దీన్నిబట్టి మన దేశ మహిళలు ఆర్థిక పురోగతి సాధించడంలో ఇంకా వెనుకబడే ఉన్నారని తెలుస్తోంది.

**ప్రోత్సాహమిస్తేనే...**

మహిళలకు ఆర్థిక స్థిరత్వం చేకూరినప్పుడే వారు తమ హక్కులు, సౌకర్యాలను సాధించుకోగలరు. ఆరోగ్యం, పౌష్టికాహారం, మాతృత్వం, పిల్లల చదువు వంటి అంశాలపై ఎక్కువ పట్టు నిలుపుకోగలుగుతారు. మహిళలకు సమానావకాశాలు లభిస్తే 2025కల్లా భారత జిడిపికి అదనంగా రూ.63.8లక్షల కోట్ల సంపద చేకూరుతుందంటోంది మెకిన్సే గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్-2021 నివేది. మెంటార్‌షిప్, లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను నిర్వహించడం, నెట్‌వర్కింగ్, సపోర్టింగ్ గ్రూపుల ఏర్పాటు, ఫ్లెక్సిబుల్ వర్క్‌పాలసీలను అమలుచేయడం వంటివాటి ద్వారా దేశ ఆర్థిక వనయవస్థలో స్త్రీల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచగలం. ❐

# ఆత్మవిశ్వాసంతో కమాండో ప్రియాంక



టక్..టక్..టక్! ఆఫీసర్‌గదిలోంచి 'లోపలికి రమ్మ'న్న ఆదేశం వినిపించింది. ఆ వచ్చిన కమాండో 'ఓ అమ్మాయి వచ్చింది. ఏం చేయమంటారు?' అనడిగాడు. ఆశ్చర్యపోయిన ఆఫీసర్ 'అమ్మాయా? పరీక్ష దేనికో తెలుసా' అన్న ప్రశ్నకు అవునన్న సమాధానం రావడంతో తనని తీసుకురా అన్నారు. ఆ వచ్చిన యువతి ప్రియాంక పన్వర్. యుపిలో స్పెషల్ పోలీస్ ఆపరేషన్స్ టీమ్‌లో తొలి మహిళా కమాండర్. సర్ నేనూ కమాండోని అవుతా. నేను రెజ్లర్‌ని కూడా స్పోర్ట్స్ దుస్తుల్లో ఉత్సాహంగా, ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోన్న ఆమెను చూసి ఆ ఐపిఎస్ ఆఫీసర్ అసిమ్ అరుణ్ ఆశ్చర్యపోయారు. ఇంతకీ విషయం ఏమిటంటే.. ఉత్తర్‌ప్రదేశ్‌లో తీవ్రవాద, మావోయిస్టు కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి అక్కడి ప్రభుత్వం స్థానికంగా స్పెషల్ పోలీస్ ఆపరేషన్స్ టీమ్ (స్పాట్)ని ఏర్పాటు చేసింది. దీనిలో కమాండోల ఎంపికే కాదు శిక్షణా చాలా కఠినంగా ఉంటుంది. వేలమంది ప్రయత్నిస్తే పదుల సంఖ్యలో ఎంపికవుతారంటే అదెంత కష్టంగా ఉంటుందో ఊహించొచ్చు. ఆసక్తి ఉన్నవారు పరీక్షలకు హాజరవ్వమని పోలీసు స్టేషన్లన్నింటికీ కబురు అందింది. అయితే, దానిలో పురుషులకు మాత్రమే అర్హులుగా ప్రకటించారు. అలాంటిది ఒక యువతి ధైర్యంగా చేరతాననడం చూసి 'మన అమ్మాయిల సత్తాని తక్కువ అంచనా వేశానే' అని అప్పటి యాంటీ టెర్రరిజం స్క్వాడ్ చీఫ్ అసిమ్ అరుణ్ భావించారట. వెంటనే 'తననీ పాల్గొననీ' అని ఆదేశాలిచ్చారట. ఆ పరీక్షల్లో నెగ్గడమే కాదు. ఆయుధాలు, మెదరన్ టెక్నాలజీపై శిక్షణ పూర్తిచేసుకుని, కఠినమైన ఆపరేషన్లల్లోనూ పాల్గొన్నారు ప్రియాంక.

ఆ రాష్ట్ర వ్యాప్తంగా అయిదు టీమ్‌లు ఇప్పుడు వివిధ జిల్లాల్లో సేవలు అందిస్తున్నాయి. ప్రియాంక స్ఫూర్తితో ఎంతోమంది యువతులు కమాండోలుగా మారారట. రిస్క్ కచ్చితత్వం, ధైర్యం.. ఏదైనా కానివ్వండి అమ్మాయిలూ ఎవరికీ తీసిపోరు. అందుకు ప్రియాంకనే ఉదాహరణ అంటూ ఈమె గురించి 'ఎక్స్' (గతంలో ట్విటర్) వేదికగా పంచుకున్నారు అసిమ్. అదిచూసినవారంతా ఆమె ధైర్యాన్ని పొగుడుతున్నారు. తన స్ఫూర్తితో నచ్చిన రంగంలో మనమూ దూసుకెళదామా మరి. ❐

# అప్పడాల వ్యాపారంతో 1600 కోట్లు !

ఏడుగురు మహిళలు.. రూ.80 అప్పుతో ప్రారంభించిన వ్యాపకం ఏం సాధించగలదో ఊహించగలరా? రూ.1600 కోట్ల వ్యాపారంతోపాటు.. 45 వేలమంది ఆడవాళ్లకు ఉపాధి. ఎన్నో తరాల్లో స్ఫూర్తినింపిన ఈ లిజ్జత్ పాపడ్' విజయం.. రాబోయే తరాలకూ అదే ధైర్యాన్ని నింపుతుందని కచ్చితంగాచెప్పొచ్చు... ఇప్పటిమాట కాదు. 62 ఏళ్ల క్రితం.. వ్యాపారం చేస్తామంటే ఆడవాళ్లని నమ్మి అప్పు ఇచ్చేదెవరు? ముంబయిలో ఉంటున్న గుజరాతీ మహిళలు





జస్వంతీబెన్ పోపట్, ఆమె స్నేహితురాళ్లకూ ఇదే కష్టం వచ్చింది. కుటుంబానికి అండగా ఉండటం కోసం, అప్పడాల వ్యాపారం చేయాలన్న వీళ్ల తపన అర్థం చేసుకుని ఓ సామాజిక కార్యకర్త మంచి మనసుతో రూ.80 అప్పుగా ఇచ్చారు. మీ వ్యాపారంలో నాణ్యత అనే మాటకి ఎప్పటికీ విలువనివ్వండి అని ఆయన అన్న మాటలు వాళ్ల మనసులో నాటుకుపోయాయి. మొదటి సారి నాలుగు ప్యాకెట్లు తయారు చేసి దగ్గర్లోని మార్కెట్లో అమ్మగానే ఆ ఏడుగురికీ వాళ్ల చేస్తున్న పనిపై నమ్మకం వచ్చింది. వ్యాపారం పెరిగాక, చుట్టుపక్కల మహిళలకూ ఉపాధినిచ్చారు. క్రమంగా ఇదో మహిళా సహకార సంఘంగా మారింది. అంటే సంస్థ లాభాల్లో అక్కడ పనిచేసే మహిళలందరికీ వాటా ఉంటుందన్నమాట. ఈ ప్రయోగం ఫలించి లిజ్జత్ పేరు దేశమంతా మారుమోగింది. దీనికి తోడు కుర్రమ్.. కుర్రమ్ అనే జింగిల్ దూరదర్శన్‌లో వినిపించడం మొదలుపెట్టాక ఈ ఉత్పత్తి ఇంటింటి బ్రాండ్‌గా మారిపోయింది. 80 బ్రాంచీలతో.. 15 దేశాల్లో విస్తరించిన ఈ అప్పడాల వ్యాపారం 45 వేలమంది మహిళలకు ఉపాధి చూపించింది. రూ.1600 కోట్ల వ్యాపారం చేస్తోంది. ఇంతకీ 'లిజ్జత్' అంటే.. గుజరాతీలో రుచి అని అర్థం. బ్రాండ్ పేరుకోసం పోటీ పెట్టినప్పుడు ఈ పేరుని సూచించి రూ.5 బహుమతి పొందిందో అమ్మాయి. ❐

# కివీతో ప్రయోజనాలెన్నో..

ఇది విదేశీ పండు అయినా ఇప్పుడు మనదగ్గరా ఎక్కువగానే పండిస్తున్నారు. ఇందులో ఉండే విటమిన్లు, ఖనిజాలు ఆరోగ్యానికి ఎతో మేలు



అంటున్నారు నిపుణులు. అవేంటో చూసేద్దాం.

✦. కివీలోని ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్-బి 6 పుష్కలంగా ఉన్నాయి. వీటిని రోజూ అరటి, స్ట్రాబెర్రీ వంటి పండ్లతో కలిపి ఉదయం లేదా సాయంత్రం తినడంవల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

✦. పండ్లు అంటేనే పిల్లలు తినడానికి ఇష్టపడరు. అందుకే వీటిని అనినన రకాల ఫ్రూట్స్‌తో కలిపి సలాడ్స్‌గా లేదా ఐస్‌క్రీమ్‌గా మార్చి వాళ్లకి ఇవ్వండి. ఇష్టపడి తింటారు. ఇది మెదడు చురుకుగా పనిచేసేలా చేస్తుంది.

✦ వయసు పైబడే కొద్దీ కొందరిలో ఎముకల పనితీరు, కంటి చూపు మందగిస్తుంది. కివీని రోజూ తీసుకోవడం వల్ల దీనిలో ఉండే కాల్షియం, ఫాస్పరస్ ఎముకలను బలపరుస్తాయి. విటమిన్-ఎ కంటిచూపును మెరుగుపరుస్తుంది.

✦. కొంతమందిలో అలసట లేదా ఒత్తిడి కారణంగా నిద్రలేమి కనిపిస్తుంటుంది. కివీ తింటే సెరటోనిస్ హార్మోన్ ఉత్పత్తి పెరిగి ప్రశాంతమైన నిద్ర పడుతుంది.

✦. కివీలోని విటమిన్-సి, యాంటీ ఆక్సిడెంట్లు ఆస్తమా ఉన్నవారిలో శ్వాసకోశ సమస్యలను తగ్గిస్తాయి. ఇందులోని పొటాషియం రక్తపోటు స్థాయులను తగ్గించడంలో సాయపడుతుంది. ❐

# ముక్కలు సమంగా సులువుగా..



ఈ మధ్య కాలంలో అవకాడో గురించిన ప్రచారం ఎక్కువడంతో వాటిని కొంచెం తరుచుగానే తింటున్నాం. మధ్య ఉన్న గింజను తీసేసి, సమంగా, సులువుగా ముక్కలు కోయాలంటే వకాడో స్లైసర్ కొనేయండి. క్షణాల్లో పనైతుంది. అలాగే స్ట్రాబెర్రీ ముక్కలు కోసే సాధనం కూడా బాగా ఉపయోగపడుతుంది. సలాడ్స్‌లో వేసేందుకు.. ఎంచక్కా సన్నటి స్లైసుల్లా కోసి పెడుతుందీ పరికరం. ❐



# ఫ్లవర్‌వాజుల్లో పూలు..

**ఇంటి అలంకరణలో భాగంగా అక్కడక్కడా ఫ్లవర్‌వాజ్‌లు అవర్చడం మామూలే. కొంతమంది వీటిలో కృత్రిమ పూలకు బదులు అసలైన పూలనే ఉంచుతుంటారు. కానీ, వీటి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అవి తక్కువ సమయంలోనే వాడిపోతాయి. అలా జరగకుండ ఆ ఫ్లవర్‌వాజుల్లో అమర్చిన పూలు రోజంతా తాజాగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.**

★ రోజుపూలు కొనడానికి వెళ్లినప్పుడు పూల రెక్కలన్నీ ఒక్కచోట కలిసే కాడ భాగాన్ని పరిశీలించండి. దాన్ని నొక్కినప్పుడు అది మరీ మెత్తగా అనిపిస్తే ఆ పూలు పాతవని అర్థం. అలాకాకుండా కాస్త మెత్తగా, కాస్త గట్టిగా అనిపిస్తే అవి తాజా పూలని అర్థం. అలాంటి వాటిని ఎంచుకుంటే రెండు రోజుల పాటు తాజాగా ఉంటాయి.



★ అలాగే ఎక్కువ రకాల పువ్వులు తీసుకున్నప్పుడు వేటికవి విడివిడిగా ప్యాక్ చేయించుకోవాలి. అలా చేస్తే ఇంటికి చేరుకున్న తర్వాత వాటిని సులువుగా విడదీసుకోవచ్చు. పువ్వులు కూడా నలిగిపోకుండా ఉంటాయి.

★. ఫ్లవర్ వాజు పీళ్లలో ఉంచే పువ్వులకు కాండం ఎంతవరకు నీటిలో మునుగుతుందో చూసుకుని దాని కింద ఉండే ఆకులు తీసేయాలి. ఇలా చేయడం వల్ల నీళ్లు శుభ్రంగా ఉంటాయి. అలాగే పువ్వులూ ఎక్కువ సమయం తాజాగా ఉంటాయి.

★ మీరు తీసుకువచ్చిన పువ్వుల కాండాలు కూడా సరిచూసుకోవాలి. అవి విరిగి ఉన్నా.. లేక చివర్లు ఎండిపోయినట్టు ఉన్నా.. వాటిని కట్ చేయాలి. కత్తిరించిన తర్వాత వాటిని ఫ్లవర్‌వాజ్‌లో పెట్టేంత వరకూ నీటిలో ఉంచాలి.

★ ఫ్లవర్‌వాజ్‌లు కూడా శుభ్రంగా ఉంటేనే పూలు ఎక్కువ సమయం తాజాగా ఉంటాయి. అందుకే సబ్బు, వేడినీళ్లను ఉపయోగించి ఫ్లవర్‌వాజ్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.

★ వాడిపోయిన పేరేకల్ని తొలగించాలి. ఫ్లవర్‌వాజ్‌లో ఉండే నీళ్లు ఏ మాత్రం జిగురుగా అనిపించినా వెంటనే మార్చేయాలి.



★ నేరుగా ఎండ పడే చోట అధిక ఉష్ణోగ్రత ఉండే చోట ఫ్లవర్‌వాజులు ఉంచినా అందులో అమర్చిన పూలు త్వరగా వాడిపోతాయి. కాబట్టి చల్లటి ప్రదేశాల్లోనే ఫ్లవర్‌వాజులు ఏర్పాటు చేయాలి. ❐

# విద్యా దాత్రి సరస్వతి

ఆధ్యాత్మికం

విద్యా దాత్రి సరస్వతి
దోర్భిర్యుక్తా చతుర్భిః
స్ఫటికమణిని
భైరక్షమాలాందధానా హస్తేనైకేన
పద్మం. అన్నారు వీణాపాటణి నాలుగు చేతుల్లో ధరించే వీణ, పుస్తకం, అక్షమాల, పద్మం సైతం మనకు జ్ఞానబోధ చేయగలవు. సరస్వతి వీణ పేరు కచ్ఛపి. అది సృజనాత్మకత, కళలు భావాలు భావోద్వేగాలకు ప్రతీక పుస్తకాలు, నాలుగు వేదాలకు సంకేతం.



అవి సార్వత్రిక, దైవిక, శాశ్వత, అనువర్తనీయ జాడాలను సూచిస్తూ అడుగడుగునా మార్గనిర్దేశం చేస్తాయి. అక్షమాల లేదా స్ఫటికమాల ధ్యానాన్ని సూచిస్తుంది. స్వీయ అంతర్దర్శనానికి దారితీసి తద్వారా విచక్షణ కలిగిస్తుంది. అమ్మ చేతిలోని పద్మం దైవత్వాన్ని సూచిస్తుంది. సమస్త విద్యలూ ప్రాప్తింపచేస్తుంది. అమ్మ హంసవాహిని, స్వభావరీత్యా హంస నీటిని వేరుచేసి స్వచ్ఛమైన పాలను గ్రహిస్తుంది. అలాగే బుద్ధిమంతులు చుట్టూ ఉన్న విషయాల్లోంచి మంచిని మాత్రమే గ్రహించాలి. పవినరత మాఘ మాసంలో శుద్ధపంచమిన అమ్మ అవతరించిందని వేదోక్తి. అందుకే ఆ రోజు తెలుపు లేదా పసుపు దుస్తులు ధరించి పూజపీఠంపై పుస్తకాలనుంచాలి. వాటిని అమ్మగా భావించి జ్ఞానప్రాప్తికై షోడశోపచార పూజ చేయాలి. తెల్లటి పూలు, శ్రీగంధంతో ఆర్చించి క్షీరాన్నం, రేగుపళ్లు, చెరుకురసాలను నివేదించాలి. మేధ, ఆలోచన, ప్రతిభ ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూపమే వాగ్దేవి. అందుకే అమ్మ సన్నిధిలో అక్షరాభ్యాసం చేయిస్తారు. బెంగాల్లో సరస్వతీ పూజను ఘనంగా నిర్వహిస్తారు.

# మొటిమలా.. ఇవొద్దు !

అందమైన ముఖానికి చిన్న మొటిమ చాలదూ.. కళతప్పడానికి? పైగా నొప్పి. పోనీ వచ్చింది వచ్చినట్టు పోతుందా అంటే అదీ ఉండదు. మచ్చను మిగులుస్తుంది. వచ్చాక క్రీములు రాయడం కంటే రాకుండా చూసుకుంటే మంచిది.



డెయిరీ ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. వీటిల్లోని ప్రొటీన్స్, ఫ్యాట్ యాక్నేకి కారణమవుతాయి. పాటు లేకుండా ఉండేలమనిపిస్తే సోయా, బాదం, ఓట్ మిల్క్, యోగర్ట్ వంటివి ప్రయత్నిస్తే మేలు.

❖ అమ్మాయిలు, తీపి పదార్థాలను విడదీయలేం కదూ! కానీ స్వీట్లు, పేస్ట్రీలతో అదనపు కొవ్వులు వచ్చి చేరతాయి. అంతేనా.. వీటిల్లో చక్కెర ఇన్‌ఫ్లమేషన్‌కు కారణమై మరిన్ని మొటిమలు వచ్చేలా చేయగలదు. కాబట్టి, తీపికి కళ్లెం వేయాలి. బదులుగా బెల్లంతో చేసినవి తీసుకోండి. కొద్ది మొత్తంలో డార్క్ చాక్లెట్ వరకూ తినొచ్చు.

❖ మాంసప్రియులా? దాన్నీ వీలైనంత తక్కువ తినాల్సిందే! మాంసంలో అమైనో యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవీ మొటిమలకు కారణమయ్యేవే. కావాలంటే మష్రూమ్, చేపలు ఎక్కువ తీసుకోవచ్చు.

ఇంకా ఎ,సి,ఇ విటమిన్లు ఎక్కువగా లభించే యాపిల్, బొప్పాయి, సిట్రస్ ఫలాలకు అధికా ప్రాధాన్యమివ్వాలి. అలాగని జ్యూసులు కాదు, నేరుగా పండ్లనే తింటే మేలు. అలాగే స్ట్రాబెర్రీ, ఎండిన బెర్రీ ఫలాలను రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే చర్మానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లు అందుతాయి. ❐

# రేపటి ధర్మశాల టెస్టు: టీమ్ఇండియా, ఇంగ్లండ్‌కు ప్రత్యేకం




**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** భారత్-ఇంగ్లాండ్ ధర్మశాల టెస్టు ఇరు జట్లకు ముఖ్యంగా ప్లేయర్లు అశ్విన్, జానీ బెయిర్‌స్టోకు ప్రత్యేకం కానుంది. ఈ ఇద్దరికీ ఈ టెస్టు తమ తమ కెరీర్‌లో 100వ మ్యాచ్ కానుంది. భారత్-ఇంగ్లాండ్ మధ్య ఆఖరి టెస్టు ఈ నెల 7వ తేదీన ప్రారంభం కానుంది. ఇక ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌ను ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ చేజిక్కించుకుంది. హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో టీమ్ఇండియా ఓడినప్పటికీ, తర్వాత మ్యాచ్‌ల్లో పుంజుకుంది. వరుసగా విశాఖపట్నం, రాజ్‌కోట్, రాంచీ టెస్టుల్లో నెగ్గి హ్యాట్రిక్ కొట్టింది. భారత్ జట్టులో రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైశ్వాల్, శుభ్‌మన్ గిల్, రజత్ పటీదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్, కేఎస్ భరత్, దేవదత్ పడిక్కల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముఖేశ్ కుమార్, ఆకాశ్ దీప్‌లు ఉన్నారు. ఈ క్రమంలో అశ్విన్ మాట్లాడుతూ 100వ టెస్టు నాకే కాదు, మా ఫ్యామిలీకి ఎంతో స్పెషల్ అన్నారు. తన తల్లిదండ్రులు, భార్య, పిల్లలు కూడా ఈ మ్యాచ్ కోసం ఎంతో ఇంట్రెస్టింగ్‌గా ఎదురు చూస్తున్నారని చెప్పారు. తన జర్నీలో కుటుంబీకుల కష్టం ఎంతో ఉంటుందని, క్రికెట్‌లో తాను ఏం చేశానో తన తండ్రి ఇప్పటికీ 40 మందికి జవాబివ్వగలరని ఎమోషనల్ అయ్యాడు. కాగా టీమ్ ఇండియా కెప్టెన్ రోహితశర్మ ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదో టెస్టు వేదిక ధర్మశాలకు హాలీవుడ్ హీరో లెవెల్‌లో ఎంట్రీ ఇచ్చాడు. గుజరాత్ జామ్‌నగర్‌లో ప్రముఖ వ్యాపారవేత్త ముఖేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ ప్రీ వెడ్డింగ్ ఈవెంట్‌కు హాజరైన రోహిత్, మంగళవారం హెలికాప్టర్‌లో ధర్మశాలకు చేరుకున్నాడు. రోహిత్ ఎంట్రీతో స్థానికులు థ్రిల్లింగ్‌గా ఫీలయ్యారు. అక్కడ నుండి కెప్టెన్ వెళుతుండగా రోహిత్ సర్ ఆల్ ద బెస్ట్ అంటూ ఫ్యాన్స్ విషెస్ చెప్పారు. అయితే టీమ్ మేట్స్‌తో కలిసి రోహిత్ కూడా ఆదివారమే ధర్మశాలకు వెళ్లాల్సి ఉంది. కానీ అంబానీ కుమారుడి ప్రీ వెడ్డింగ్ వేడుకకు వెళ్లడం వలన్ల రోహిత్ మంగళవారం జట్టుతో కలిశాడు. ఇక భారత్-ఇంగ్లాండ్ మధ్య ఆఖరి టెస్టు ఈ నెల 7వ తేదీన ప్రారంభం కానుంది. ఇక ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌ను ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ చేజిక్కించుకుంది. హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో టీమ్ఇండియా ఓడినప్పటికీ, తర్వాత మ్యాచ్‌ల్లో పుంజుకుంది. వరుసగా విశాఖపట్నం, రాజ్‌కోట్, రాంచీ టెస్టుల్లో నెగ్గి హ్యాట్రిక్ కొట్టింది.

# రసవత్తర పోరులో రంజీ ఫైనల్ చేరేదెవరు?



**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** విదర్భ-మధ్యప్రదేశ్ మధ్య నాగ్‌పూర్ వేదికగా జరుగుతున్న రంజీ ట్రోఫీ తొలి సెమీస్ పోరు రసవత్తరంగా సాగుతోంది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి విదర్భ విజయానికి 4 వికెట్ల దూరంలో ఉండగా, మధ్యప్రదేశ్ 93 పరుగులు చేయాల్సి ఉంది. మరో రోజు ఆట మిగిలి ఉన్న ఈ మ్యాచ్‌లో ఏ జట్టును గెలుపు వరించేనన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. 321 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి మధ్యప్రదేశ్ 228 పరుగులకు 6 కీలక వికెట్లు కోల్పోయింది. నాగపూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో విదర్భ 170 పరుగులకు ఆలౌట్ అవగా మధ్యప్రదేశ్ 252 పరుగులు చేసింది. 82 పరుగుల తొలి ఇన్నింగ్స్ లోటుతో రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన విదర్భ 402 పరుగుల భారీ స్కోర్ సాధించింది. యశ్ రాథోడ్ (141), ఆకాశ్ వాడ్కర్ (77), అమన్ మోఖాడె (59)లు రాణించారు. ఫలితంగా విదర్భ, మధ్యప్రదేశ్ ఎదుట 321 పరుగుల లక్ష్యాన్ని నిలిచింది. భారీ ఛేదనలో భాగంగా బ్యాటింగ్ ఆరంభించిన మధ్యప్రదేశ్‌కు ఆరో ఓవర్లలోనే తొలి షాక్ తాకింది. హిమాన్షు మంత్రి (8) త్వరగానే ఔటయ్యాడు. కానీ రెండో వికెట్‌కు యశ్ దూబె (94), హర్ష్ గాలి (67)లు రెండో వికెట్‌కు 106 పరుగులు జోడించారు. ఈ జోడీని యశ్ ఠాకూర్ విడదీశాడు. ఆ తర్వాత వచ్చిన ఆటగాళ్లలో ఒక్కరు కూడా 20 పరుగులు కూడా చేయ లేదు. సాగర్ సోలాంకి (12), శుభ్‌మన్ ఎస్ శర్మ (6), వెంకటేశ్ అయ్యర్ (19)లు విఫలమయ్యారు. నాలుగో రోజు ఆట మరో మూడు ఓవర్లలో ముగుస్తుందనగా 94 పరుగులు చేసి సెంచరీ దిశగా సాగుతున్న యశ్ దూబెను సర్వతె ఔట్ చేయడంతో మధ్యప్రదేశ్ ఆరో వికెట్ కోల్పోయింది. ఇక ఆ జట్టులో మిగిలింది టెయిల్‌ఎండర్లే. ఈ నాలుగు వికెట్లను ఎంత త్వరగా తీయగలిగితే విదర్భకు అంత మంచిది. రంజీ రెండో సెమీలో తమిళనాడును ఓడించిన ముంబై ఇప్పటికే ఫైనల్ చేరిన విషయం విదితమే.

# సిక్సర్ క్యాచ్‌పట్టిన పాక్ బాల్ బాయ్!



**కరాచి:** పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో బాల్‌బాయ్ సెన్సేషనల్ క్యాచ్ పట్టాడు. బౌండరీ రోప్ ఆవతల డైవ్‌చేస్తూ ప్రొఫెషనలఖ్ క్రికెటర్ రీతిలో అద్భుతంగా బంతిని ఒడిసిపట్టాడు. ఆ క్యాచ్‌ను చూసి ఫిదా అయిన స్టార్‌క్రికెటర్ కొలిన్‌మన్రో బాల్‌బాయ్‌ను హగ్‌చేసుకుని మెచ్చుకున్నాడు. ఇస్లామాబాద్ యునైటెడ్ వర్సెస్ పెషావర్ జల్మీ మ్యాచ్‌లో ఈఘటన చోటుచేసుకుంది. పెషావర్ జల్మి ఇన్నింగ్స్‌లో రుమ్మన్ రయీస్ 19వ ఓవర్ బౌలింగ్‌చేసాడు. స్లోగా వచ్చిన ఐదో బంతిని ఆరిఫ్ యాకూబ్ డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్‌లెగ్ మీదుగా సిక్సర్‌గా మలిచాడు. అదేప్లేస్‌లో మన్రో ఫీల్డింగ్‌చేసాడు. బంతిని ఆపడానికిప్రయత్నించాడు. కానీ అందనంత ఎత్తులో వెళ్లింది. మరోవైపు మన్రోకు సమాంతరంగా బాల్‌బాయ్‌కూడా క్యాచ్‌కు ట్రైచేసాడు. డైవ్‌చేస్తూ క్యాచ్‌పట్టాడు. ఎంతో ఆనందంతో మునిగిపోయిన ఆ కుర్రాడితోకలిసి మన్రోకూడా సంబరాలుచేసాడు. దీనికి సంబంధించిన విడియోఎ ఇపుడు నెట్టింట్లో వైరల్ అయింది. బాల్‌బాయ్ ట్యలెంట్‌ను ప్రోత్సహించినమన్రోను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.




# మసాలా టీపై మనసుపారేసుకున్న ఎలీసాపెర్రీ!

**బెంగళూరు:** భారతీయ వంటకాల రుచికి ఫిదా కాని విదేశీయులు ఎవ్వరూ ఉండరు. ఇక్కడి బిర్యానీ, చాయ్ ఏదైనాసరే లొట్టలేసుకుని మరీ లాగించేస్తారు. ఇక క్రికెటర్లు అయితే ఇండియన్‌ఫుడ్‌ను మరీ ఇష్టంగా తింటారు. భారతీయ టీ రుచికి ఫిదా అయిన వారి జాబితాలో ఆర్సీబీ ఆల్‌రౌండర్ ఎలీసా పెర్రీకూడా చేరింద.ఇ చిన్న స్వామి స్టేడియంలో గ్లాస్‌బ్రేకింగ్ ఇన్నింగ్స్ ఆడిన పెర్రీకి ఇష్టమైన భారతీయ తేనీరు మసాలా చాయ్ అంటే పడిచచ్చిపోతోంది. ఈ స్టార్ ఆల్‌రౌండర్‌మసాలా టీపై మనసుపడింది. ఈ అంశాన్ని ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన వెల్లడించింది. యూపీ వారియర్స్‌పై 23 పరుగుల విజయం తర్వాత మంధాన పెర్రీతో ముచ్చటించింది. ఆ సందర్భంగా పెర్రీమసాలా చాయ్‌తాగడనికి మంచి టైమ్ ఏదీ అంటూ మంధానను అడిగింది. నువ్వు 12 కప్పుల మసాలా చాయ్ తాగుతావేమో. భారతీయులు ఉదయం 9.30, సాయంత్రం 4 గంటలకు ఒకసారి మసాలాటీ తాగుతారు. రోజుకు రెండుకప్పులు సరిపోతుంది. కానీ నువ్వేమో 12 కప్పులు స్వాహాచేస్తున్నావ్.చలికిపై అన్ని కప్పులు మసాలా చాయ్ తాగబాకు ప్లీజ్ అంటూ మంధాన చెప్పింది. దాంతో పెర్రీసైతం ఒకే అన్నట్లు నవ్వేసింది.ఆమె కొట్టిన సిక్సర్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌కు ఇచ్చే కారు అద్దాన్ని పగులగొట్టింది.



# రెండోరౌండ్‌కు దూసుకువెళ్లిన భారత్ బ్యాడ్మింటన్ స్టార్లు!

**ప్యారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషులజోడీ సాత్విక్ చిరాగ్‌లతోపాటు మహిళల ద్వయం ట్రీసా జాలీ గాయత్రి గోపీచంద్‌ల జోడీ రెండో రౌండ్‌కు దూసుకువెళ్లింది. ప్యారిస్ వేదికగా జరుగుతున్న ఈ సూపర్750 ఛాంపియన్‌షిప్‌లో తొలిరౌండ్‌లో పురుర్షుల సోడీ మలేసియా ప్లేయర్లను ఓడించింది.

మహిళా జోడీ భారత్‌కే చెందిన క్రాస్టో, పొన్నప్పలనే ఓడించింది. పురుషుల డబుల్స్‌లో వరల్డ్‌నంబర్‌వన్ జోడీ చిరాగ్ సాత్విక్‌లు తొలిరౌండ్‌లో 21-13, 24-22 తేడాతోమలేసియాకు చెందినమ్యాన్‌వీ చోంగ్ కైవున్ టీలను ఓడించింది. గత ఎనిమిది మ్యాచ్‌లలో మలేసియా ఆటగాళ్లతో చిరాగ్ సాత్విక్‌లకు ఇది ఐదో గెలుపు. ఇకట్రీసా గాయత్రి ద్వయం 16-21, 21-19, 21-17 తేడాతో తనీషా క్రాస్టో పొన్నప్పలను ఓడించింది. తొలిరౌండ్‌లో ఓడిన ట్రీసాగాయత్రిలు తర్వాత రెండు రౌండ్లలో పుంజుకుని విజయం సాధించింది. సింగిల్స్ ఈవెంట్స్‌లో భారత్ తరపున లక్ష్యసేన్, ప్రియాన్షుఉ రజావత్‌లు తొలిరౌండ్ ఆడనున్నారు.

# అండర్-13లో చెలరేగుతున్న రొనాల్డో జూనియర్!

**లిస్బన్:** స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో తన ఆటతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకుంటే ఆతడి కుమారుడు క్రిస్టియానో జూనియర్‌కూడా సాకర్ ఆటలో ఆరితేరాడు. క్రిస్టియానో జూనియర్ ఆల్‌నస్రీ క్లబ్ తరపున తొలి టైటిల్ గెలిచాడు. ఆల్‌నస్రీజట్టు అండర్13 క్లబ్ ట్రోఫీ గెలవడంలో కీలకపాత్రపోషించాడు. దాంతో రొనాల్డో పుత్రోత్సాహంతో పొంగిపోతున్నాడు. అభిమానులు కూడా తండ్రీ కొడుకులు ఒకే క్లబ్‌తరపున ఇరగదీస్తున్నారు అంటూ కామెంట్లు పెడుతున్నారు. తండ్రి లాగానే క్రిస్టియానో జూనియర్ కూడా ఏడో నంబర్ జెర్సీతో ఆడాడు. అండర్13 జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఈ మధ్యే ఒహద్‌జ ట్టుతో జరిగిన మ్యాచ్‌లోక్రిస్టియానో అదరగొట్టాడు. దాంతో అల్‌నస్రీక్లబ్ 4-1తో గెలుపొంది అండర్ 13 టైటిల్ విజేతగా వచ్చింది. ప్రపంచంలోని మేటి సాకర్ ఆటగాడయిన రొనాల్డోకు ఈమధ్య భారీ షాక్ తగిలింది.మైదానంలో అసభ్యంగా ప్రవర్తించినందుకుగాను ఆతడిపై ఒక మ్యాచ్ నిషేధం పడింది. అంతేకాకుండా రెండు లక్షల జరిమానా కూడా చెల్లించనున్నాడు. సౌదీ అరేబియా లీగ్‌లోభాగంగా ఫిబ్రవరి 25న ఆల్‌నస్రీ ఆల్‌షాబాద్‌జ ట్లు తలపడ్డాయి. మ్యాచ్‌సమయంలో కొందరు మెస్సీ మెస్సీ అంటూ నినాదాలుచేసారు. కోపంతో ఊగిపోయిన రొనాల్డో వారివైపు తన పురుషాంగంచూపిస్తూ మీరు ఏమీ పీకలేరనే అర్థం వచ్చేటట్లు ఫోజులిచ్చాడు. దీనితో ఆల్‌షాదాబ్‌క్లబ్ ఆతడిపై సౌదీ లీగ్‌క్రమశిక్షణ, ఎథిక్స్‌కమిటీకి ఫిర్యాదుచేసింది. రొనాల్డోపై ఒకమ్యాచ్ నిషేధంతోపాటు పదివే లసౌదీ రియాల్స్‌ను జరిమానాగా విధించింది. అలాగే అల్‌షాబాద్‌జట్టుకు 20 వేల సౌదీ రియాల్స్ చెల్లించాల్సిందిగా రొనాల్డోను ఆదేశించింది.

# చైనా రక్షణ బడ్జెట్ రూ.18.66 లక్షల కోట్లు

**బీజింగ్, మార్చి 5:** చైనా తమ రక్షణ బడ్జెట్‌ను వార్షిక ప్రాతిపదికన 7.2 శాతం నుంచి 232 బిలియన్ డాలర్లకు చేర్చింది. తైవాన్‌తో ఘర్షణ వాతావరణం, భారత సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, దక్షిణ చైనా సముద్రంలో ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో రక్షణ శాఖకు కేటాయింపులు పెంచడం విశేషం. క్రితం యేడాది చైనా ఈ రంగానికి 225 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.18.66 లక్షల కోట్లు కేటాయించింది. భౌగోళిక విస్తరణ కాంక్షతో దురాక్రమణలకు పాల్పడుతున్న చైనా పలు పొరుగు దేశాలతో సరిహద్దు వివాదాలు ఎదుర్కొంటున్న విషయం విదితమే. మరోవైపు ప్రస్తుతం స్వతంత్రంగా ఉన్న తైవాన్‌ను తమ భూభాగంలో కలిపేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. అందుకోసం సైనిక చర్యకైనా సిద్ధమంటూ పలుసార్లు స్పష్టమైన సంకేతాలిచ్చింది. దక్షిణ చైనా సముద్ర జలాల్లో మెజారిటీ వాటా తమదేనని వాదిస్తోంది. ఫిలిప్పీన్స్, వియత్నాం, మలేషియా, బ్రూనై, తైవాన్ దీన్ని తోసిపుచ్చుతున్నాయి. దీనిపై ఇటీవల ఫిలిప్పీన్స్, చైనా మధ్య ఉద్రిక్తతలు కూడా చెలరేగాయి. ప్రపంచంలో రక్షణ రంగానికి అత్యధిక కేటాయింపులు చేస్తున్న దేశంగా అమెరికా కొనసాగుతోంది. ఈ యేడాది అగ్రరాజ్యం 840 బిలియన్ డాలర్లు కేటాయించింది. తర్వాత స్థానం చైనాదే. భారత్ ఇటీవల ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో రక్షణ శాఖకు రూ.6,21,541 కోట్లు కేటాయించింది. ఈ యేడాది చైనా ఆర్థిక వృద్ధి లక్ష్యాన్ని ఐదు శాతంగా నిర్దేశిస్తున్నట్లు ప్రీమియర్ లీ కియాంగ్ వెల్లడించారుఅందుకు ఊతమిచ్చేలా ప్రభుత్వ వ్యయాలు ఉంటాయని స్పష్టం చేశారు. మూలధన ఖర్చుల కోసం 2024 సహా వచ్చే కొన్నేళ్ల పాటు యేటా దీర్ఘకాల ప్రత్యేక ప్రభుత్వ బాండ్ల ద్వారా 139 బిలియన్ డాలర్లు సమీకరిస్తామని చెప్పారు.



దాదాపు మూడు వేల మంది 'నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్' ప్రతినిధులు, 2వేల మంది అడ్వైజరీ బాడీ సభ్యులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. నేషనల్ కాంగ్రెస్ సమావేశాలు యేటా వారం పాటు జరుగుతాయి. దీంట్లో చైనా కమ్యూనిస్టు పార్టీ తమ విధానాలు, లక్ష్యాలను తెలియచేస్తుంది.


# నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, మార్చి 5:** దేశీయ స్టాక్ సూచీలు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఒడుదుడుకుల్లో ప్రారంభమైన సూచీలు, చివరికి అదే ధోరణిని కనబరచాయి. ప్రధాన సూచీలు నష్టాల్లో ముగియగా, ఐటి, ఎఫ్ఎంసిజి కంపెనీల షేర్లు మార్కెట్లను కిందకు లాగాయి. ఇదే క్రమంలో ఆటో, రియాల్టీ స్టాక్స్ ర్యాలీని కొనసాగించాయి. చివరికి సెన్సెక్స్ 195 పాయింట్లు క్షీణించి 73,677 పాయింట్లకు చేరగా, నిఫ్టీ 49 పాయింట్లు నష్టపోయి 22,356 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి మాత్రం 125 పాయింట్ల పురోగతితో పాజిటివ్ క్లోజ్ నమోదు చేయగా, నిఫ్టీ మిడ్‌క్యాప్‌సూచి స్వల్పంగా 134 పాయింట్లను కోల్పోయింది. మార్కెట్లు ముగిసే సమయానికి కీలక సూచీలు మంగళవారం తమ నష్టాలను తగ్గించుకున్నాయి. ఎన్ఎస్ఇలో టాటా మోటార్స్, ఎయిర్‌టెల్, బజాజ్ ఆటో, ఎస్‌బిఐ, ఒఎన్‌జిసి, సన్‌ఫార్మా, కోల్ ఇండియా, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, బిపిసిఎల్, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు, సిప్లా, టైటాన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అదానీ ఎంటర్ ప్రైజెస్, అపోలో హాస్పిటల్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, దివీస్ ల్యాబ్ కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదేక్రమంలో బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, నెస్లే ఇండియా, టిసిఎస్, ఎస్‌బిఐ లైఫ్, ఎల్‌టిఐఎమ్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, ఎల్‌టి, టాటా స్టీల్, ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హీరో మోటార్స్, ఏసియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంకు వంటిషేర్లు నష్టాల్లో ముగిసాయి.



# స్వచ్ఛంద లేఆఫ్స్ దిశగా ఐబిఎం..

**ముంబై, మార్చి 5:** కరోనా తర్వాత ఉద్యోగుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియని సందిగ్ధంలో కొనసాగుతు న్నారు. అంతర్జాతీయ దిగ్గజ సంస్థల నుంచి స్టార్టప్స్ వరకు పలు సంస్థలు సిబ్బందికి ఉద్వాసన పలికి ఖర్చులు మిగుల్చుకోవాలని చూస్తున్నాయి. తాజాగా ఐబిఎం ఓ కొత్త కాన్సెప్ట్‌తో ముందుకొచ్చింది. ఐబిఎం తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఐటి రంగంలో సంచలనంగా మారింది. భవిష్యత్తులో గొప్ప మార్పుకు ఇది నాందిగా భావిస్తున్నారు. ఉద్యోగుల తొలగింపులపై ఇష్టారీతిగా వ్యవహరించకుండా, స్వచ్ఛంద లేఆఫ్స్ దిశగా సిబ్బందిని ప్రోత్సహిసోంది. కంపెనీ ప్రకటించనున్న మరో రౌండ్ లేఆఫ్స్‌కు బాధితులను ఇదే పద్ధతిలో సెలక్ట్ చేస్తోంది. ఈ తొలగింపుల వల్ల యూరప్ ఉద్యోగులు ప్రభావితం అవుతారని తెలుస్తోంది. గతనెలలో నాలుగు త్రైమాసిక ఫలితాల సమయంలో కంపెనీ లేఆఫ్స్ ప్రకటించింది. ఇది కేవలం ఆర్థికపరమైన నిర్ణయంగానే కాకుండా వనరుల సమతుల్యతగా చూడాలని పేర్కొంది. ఐబిఎం సిఎఫ్ఒ జేమ్స్ కవనాగ్ మాట్లాడుతూ, 2024 చివరి నాటికి మూడు బిలియన్ డాలర్ల వార్షిక సేవింగ్స్ కంపెనీ లక్ష్యమని తెలిపారు. ఈ కోతల్లో 80శాతం ఎంటర్‌ప్రైస్ ఆపరేషన్స్ అండ్ సపోర్ట్ మరియు క్యు2సి మిషన్‌లతో పాటు ఫైనాన్స్ అండ్ ఆపరేషన్స్ విభాగాల్లో ఉండనున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దాదాపు 50శాతం వర్క్‌ఫోర్స్ తగ్గింపు లక్ష్యంతో యూరప్ అంతటా పలు స్థాయిల్లో సిబ్బందిని ఐబిఎం నిర్ణయం ప్రభావితం చేయనుంది. తొలగింపుల విషయంలో మొదట స్వచ్ఛందంగా ముందుకొచ్చే వారిని పరిగణనలోకి తీసుకోవాలని కంపెనీ భావిస్తోంది. ఎఐ సహా హైబ్రిడ్ క్లౌడ్ విభాగాల్లో సిబ్బందిని సమలేఖనం చేసే దిశగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సంస్థ తెలిపింది.




# ఇకపై చాట్‌జిపిటిలో సమాధానాలూ వినొచ్చు!

**ముంబై, మార్చి 5:** ప్రముఖ కృత్రిమ మేధ చాట్‌బాట్ చాట్‌జిపిటి ప్లాట్‌ఫామ్‌లో ఓపెన్‌ఏఐ మరో ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. 'రీడ్ ఏ లౌడ్' పేరిట వచ్చిన ఈ ఫీచర్ సమాధానాలను బయటకు పెద్దగా చదువుతుంది. ఫోన్ చూసి టెక్స్ట్ చదవలేని పరిస్థితిలో ఉన్నప్పుడు ఇది ఉపయోగకరంగా ఉంటుంది.వెబ్ వెర్షన్‌తో పాటు ఐఒఎస్, ఆండ్రాయిడ్ యాప్స్‌లోనూ ఇది అందుబాటులోకి వచ్చింది. 'రీడ్ ఏ లౌడ్' ఫీచర్ జిపిటి-4, జిపిటి-3.5 మోడళ్లలోనూ పనిచేస్తుంది. మొత్తం 37 భాషల్లోని టెక్స్ట్‌ను ఇది చదవగలదు. భాషను తనకు తానే గుర్తించగలుగుతుంది. మొబైల్ యాప్‌లలో టెక్స్ట్‌పై క్లిక్ చేసి పట్టుకుంటే ఆప్షన్స్‌లో 'రీడ్ ఏ లౌడ్' ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని ఎంపిక చేసుకుంటే ఫీచర్ యాక్టివేట్ అవుతుంది. వెబ్‌వెర్షన్‌లో చాట్‌జిపిటి ఇచ్చే సమాధానం కింద స్పీకర్ గుర్తు కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేస్తే సరిపోతుంది. చాట్‌జిపిటి వాడుకను మరింత సులభంగా మార్చడంలో భాగంగా ఓపెన్‌ఏఐ అనేక ఫీచర్లను తీసుకొస్తోంది. ఇప్పటికే వాయిస్‌తో కమాండ్లను ఇచ్చే ఆప్షన్‌ను ప్రవేశపెట్టిన విషయం విదితమే. తాజాగా వచ్చిన 'రీడ్ ఏ లౌడ్'తో వాటిని వినవచ్చు. ఇతర ఏఐ మోడళ్లు కూడా క్రమంగా ఈ తరహా ఫీచర్లను తీసుకొస్తున్నాయి.



# వాణిజ్యం

# మస్క్‌ను దాటేసిన బెజోస్

**వాషింగ్టన్, మార్చి 5:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రపంచ కుబేరుల జాబితాలో తొలి స్థానాన్ని కోల్పోయారు. దాన్ని అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ దక్కించుకున్నారు. గత తొమ్మిది నెలలుగా సంపన్నుల జాబితాలో మస్క్ మొదటి స్థానంలో ఉన్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ తాజా నివేదిక ప్రకారం జెఫ్ బెజోస్ సంపద విలువ 200 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇక మస్క్ సంపద 198 బిలియన్ డాలర్లుగా పేర్కొంది. మూడో స్థానంలో ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్, నాలుగులో మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్, ఐదులో బిల్ గేట్స్ ఉన్నారు. గతేడాది మస్క్ 31 బిలియన్ డాలర్ల సంపదను కోల్పోగా, అదే సమయంలో బెజోస్ సంపద విలువ 23 బిలియన్ డాలర్లు పెరిగింది. మరోవైపు టెస్లా షేర్ల విలువ 2021తర్వాత 50శాతం మేర తగ్గింది. షాంఘైలోని ఫ్యాక్టరీ ఆశించిన స్థాయిలో ఎగుమతులు చేయలేకపోవడంతో సోమవారం మరోసారి కంపెనీ షేర్లు నష్టాలను చవిచూశాయి. గత నెలలో టెస్లా బోర్డు డైరెక్టర్లు నిర్ణయించిన 55 బిలియన్ డాలర్ల భారీ వేతన ప్యాకేజీ అందుకునేందుకు మస్క్ అనర్హుడని డెలావేర్ కోర్టు ఆదేశాలిచ్చింది. ఇది ఆయన సంపద విలువ తగ్గ డానికి మరో కారణ మని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అమెజాన్‌లో 9శాతం వాటా బెజోస్ సొంతం. గత నెలలో ఆయన 8.5 బిలియన్ డాలర్ల విలువ కలిగిన 50 మిలియన్ షేర్లను అమ్మేశారు. కరోనా సమయం నుంచి ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. దీంతో అప్పటి నుంచి అమెజాన్ క్రమంగా వృద్ధిని సాధిస్తోంది. ఈ జాబితాలో భారతీయ బిలియనీర్ ముఖేష్ అంబానీ 115 బిలియన్ డాలర్ల సంపదతో 11వ స్థానంలో, 104 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ 12వ స్థానంలో ఉన్నారు.



# ప్లాటినం ఇండస్ట్రీస్ లిస్టింగ్ భేష్

**ముంబై, మార్చి 5:** బిఎస్ఇలో కంపెనీ షేర్లు బలమైన ఆరంభాన్ని నమోదు చేశాయి. ఈ క్రమంలో ఒక్కో షేర్ 33శాతం కంటే ఎక్కువ ప్రీమియంరేటు రూ.228 వద్ద జాబితా అయ్యి మొదటి రోజే పెట్టుబడిదారులకు సూపర్ లాభాలను అందించింది. అలాగే ఎన్ఎస్ఇలో 31 శాతం కంటే ఎక్కువ ప్రీమియంతో రూ.225 వద్ద జాబితా చేయపడ్డాయి. ఇష్యూ సమయంలో కంపెనీ దరఖాస్తుదారులకు షేర్లను గరిష్ట ప్రైస్ బ్యాండ్ ధర రూ.171 వద్ద విక్రయించింది. మార్కెట్‌లో అద్భుతమైన లిస్టింగ్ తర్వాత ప్లాటినం ఇండస్ట్రీస్ షేర్లలో మరింత పెరుగుదల కనిపించింది. లిస్టింగ్ తర్వాత బిఎస్ఇలో షేర్లు 3శాతం కంటే ఎక్కువ పెరిగి రూ.237కి చేరుకున్నాయి. ఎన్ఎస్ఇలో కూడా 3శాతం కంటే ఎక్కువ పెరుగుదలతో రూ.233 వద్ద కొనసాగుతున్నాయి. ఇన్వెస్టర్ల కోసం లాట్ పరిమాణాన్ని కంపెనీ 87షేర్లుగా నిర్ణయించింది. ఈ క్రమంలో ఒక లాట్ కొనుగోలుకు వాస్తవానికి రిటైల్ పెట్టుబడిదారులు ఏకంగా రూ.14,877 పెట్టుబడిగా పెట్టారు. ప్లాటినం ఇండస్ట్రీస్ ఐపిఒ మొత్తం 98.99 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 50.92 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ కేటగిరీ 141.79 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్‌కోటా 151 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ప్లాటినం ఇండస్ట్రీస్ పబ్లిక్ ఇష్యూ మొత్తం పరిమాణం 235.32 కోట్ల రూపాయలు విజయవంతంగా మంగళవారం పూర్తైంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.